



నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 16, నవంబర్ 2024 | 16 పేజీలు


# సేవా భాగ్యం ఎవరికో..?

2లో..



నేతల ప్రసన్నం కోసం ఆశావాహుల చక్కర్లు

యాదాద్రి ధర్మకర్తల నియామకంలో కొనసాగుతున్న కసరత్తులు

భువనగిరి, ప్రభాతవార్త: టీటీడీ తరహాలో యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహా స్వామి పుణ్యక్షేత్రానికి ధర్మకర్తల మండలి ప్రక్రియ త్వరలో ప్రారంభమవుతుందని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటనతో ఆశావాహుల్లో ఆశలు చిగురించాయి. గత 15 యేండ్ల క్రితం యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రానికి నిలిచిపోయిన ధర్మకర్తల మండలి (పాలకమండలి) ఎట్టకేలకు సీఎం ప్రకటనతో అందుకు సంబంధించిన దస్త్రాన్ని సిద్ధం చేసే కార్యక్రమానికి అధికార యంత్రాంగం శ్రీకారం చుట్టింది.

# ఆలయాల్లో పోటెత్తిన భక్తులు



ప్రభాతవార్త, సూర్యాపేట: కార్తీక పౌర్ణమి వేడుకలు ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్తీక పౌర్ణమి కి ప్రాధాన్యత సంతరించుకోవడంతో భక్తులు వేకువ జామున తలంటు స్థానాలను ఆచరించి శివాలయాలు, వైష్ణ ఆలయాలను సందర్శించారు.

శివనామ స్మరణతో మారుమోగిన ఆలయాలు

ఉపవాస దీక్షలను ఆచరించిన భక్తులు

ఆలయాల్లో జ్వాలా తోరణం నిర్వహణ

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

2లో..

# సర్పంచ్ పదవికి యమ క్రేజ్

2లో..

## పదవిపై యువత ఉత్సాహం



నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త : స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వెలువడక ముందే పోటీల్లో ఉండాలని అటు యువత ఇటు పలు పార్టీల రాజకీయ నాయకులు నల్లగొండ జిల్లాలో ఇప్పటినుంచి ప్రయత్నాలు మొదలు పెట్టారు. గతంలో పోలిస్తే ఎన్నడూ లేని విధంగా ఈసారి యువత రాజకీయాల్లోకి రావడానికి అదేవిధంగా సర్పంచ్ పదవిపై పోటీ చేసేందుకు ఎక్కువ మక్కువ చెపుతుంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో అటు రూలింగ్ లో ఇది ప్రతిపక్షంలో ఎక్కువగా కనిపిస్తున్నది.



16లో...

## ధాన్యాన్ని పూర్తి నాణ్యత ప్రమాణాలతో కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలి


### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త : నవంబర్ 15 శుక్రవారం నల్గొండ జిల్లా, నకిరేకల్ మండలం, గోరింకలపల్లి, మంగళపల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి ఆయా కేంద్రాలకు వచ్చిన ధాన్యం, తేమ శాతాలను పరిశీలించారు.

# సేవా భాగ్యం ఎవరికో ..?

మొదటి పేజీ తరువాయి...





శుక్రవారం యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రానికి సంబంధించిన పెండింగ్ అభివృద్ధి పనులతో పాలకవర్గం నియామకంపై రాష్ట్ర స్థాయిలో జరిగిన ఉన్నతాధికారుల సమక్షంలో ప్రధానంగా చర్చించినట్లు సమాచారం. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకుని అనంతరం నిర్వహించిన ప్రత్యేక సమీక్షా సమావేశంలో దేవాలయాల పాలకమండలి సభ్యుల నియామకంపై తక్షణమే కసరత్తు ప్రారంభించాలని స్పష్టమైన ఆదేశాలను జారీ చేయడంతో ఇదే జిల్లాలోని వలిగొండ మండలంలోని మత్స్యగిరిలక్ష్మీనరసింహస్వామి వారి పాలకవర్గం సోమవారం ప్రకటించడంతో యాదాద్రి పుణ్యక్షేత్రం పాలకమండలిలో చోటు దక్కించుకోవడానికి ఆశావాహులు స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యతో పాటు ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, జిల్లా మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమకుమార్‌రెడ్డి ఆశీస్సులు పొందేందుకు నేతలు క్యూ కడుతున్నారు. ఇదిలా ఉండగా ... ఈ పుణ్యక్షేత్రానికి ధర్మకర్తల మండలి 9 మంది ఉండగా .. బీఆర్ఎస్ ప్రభుత్వం ఆ సంఖ్యను 2009వ సంవత్సరంలో 15కు చేర్చింది. గత 15 యేండ్లుగా ధర్మకర్తల మండలి లేకపోవడంతో అధికారుల గుప్పిట్లోనే యాదాద్రి పుణ్యక్షేత్రం పాలన కొనసాగుతుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ నాటి నుంచి కూడా తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి పుణ్యక్షేత్రం తరహాలో యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి పుణ్యక్షేత్రం విరాజిల్లుతున్నప్పటికి పాలకమండలి లేకపోవడంతో భక్తులకు ఆశించిన స్థాయిలో మెరుగైన సేవలను కల్పించడంలో విఫలమవుతున్నారన్న ఆరోపణలు సైతం లేకపోలేదు. నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పాలకవర్గానికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వకపోవడంతో ఈ పుణ్యక్షేత్రం పాలకమండలిపై ఆశలు పెంచుకున్న ఆశావాహుల్లో నిరాశ నిస్పృహలకు లోనవుతున్న తరుణంలో ఇటీవల యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రాన్ని దర్శించుకున్న సీఎం ధర్మకర్తల మండలి నియామకంపై గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఎమ్మెల్యే స్థాయిలో టిక్కెట్లు ఆశించి భంగపడ్డ నేతలు పాలకమండలిలో చోటు దక్కించుకునేలా విశ్వప్రయత్నాలను చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికి యాదగిరిగుట్టపుణ్యక్షేత్రంలో ఏర్పడబోయే పాలకమండలిలో ఉమ్మడి జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల నుంచి కీలక నేతలు చోటు దక్కించుకునేందుకు రాష్ట్ర క్యాబినెట్‌తో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశీసులు పొందేలా ఎవరి ప్రయత్నాలు వారు ముమ్మరం చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికి ఈ నెల చివరిలోపు పాలకమండలి నియామకం ప్రక్రియ పూర్తయ్యే అవకాశాలు ఉండడంతో పదేండ్ల తరువాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నేతలు ధర్మకర్తల మండలిలో చోటు దక్కించుకోవడానికి అటు యాదగిరిలక్ష్మీనరసింహస్వామి ఆశీసులతో పాటు అపర రాజకీయ చాణుక్యాన్ని ప్రదర్శిస్తున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది.

# ఆలయాల్లో పోటెత్తిన భక్తులు





మొదటి పేజీ తరువాయి...

దీపాలను వెలిగించారు. కార్తీక మాసంలో దీపానికి ప్రాధాన్యత ఉండడంతో పెద్ద ఎత్తున భక్తులు ఆలయాలకు తరలివచ్చి దీపాలు , ఒత్తులు వెలిగించారు. పలు దేవాలయాల్లో జ్వాలాతోరణం నిర్వహించారు. భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని కన్నుల విందుగా తిలకించారు. కార్తీక పౌర్ణమి హరిహరులకు అత్యంత ప్రీతికరమైన మాసం. ఈ మాసానికి ప్రాధాన్యత ఉన్నట్లు వేదాలు, పురాణాలు చెబుతున్నాయి. శివుడు, విష్ణువుకు ఎంతో ఇష్టమైన మాసం. వీరిద్దరిని కొలిస్తే శుభ అనుగ్రహము కలుగుతుందని భక్తుల నమ్మకం. కార్తీక మాసంలో నెలరోజులు చేసే కృత్యాలు ఫలితం ఒక ఎత్తు కాక పౌర్ణమి రోజు నిర్వహించే కృత్యాల ఫలితం మరొక ఎత్తుగా చెప్పవచ్చు. దైవారాధనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తారు. శివాలయాల్లో రుద్రాభిషేకాలు నిర్వహించారు. సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాలోని శివాలయాల్లో రుద్రాభిషేకాలు అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో చేపట్టారు. ఈ అభిషేకాలతో సకల సంపదలు దరిచేరుతాయని భక్తుల నమ్మకం. మహన్యాసక పూర్వక రుద్రాభిషేకం, ఏకాదశి రుద్రాభిషేకాలు చేయించారు. ఈ రుద్రాభిషేకాలతో కోటి జన్మల పుణ్యం కలుగుతుందని భక్తుల విశ్వాసం. పలువురు కేదారేశ్వర వ్రతాలను చేశారు. మహిళలు తమ సౌభాగ్యం కోసం పసుపు, కుంకుమ, పుష్పము, తాంబూలాలతోపాటు కార్తీక పురాణం పుస్తకాలను దానంగా అందజేశారు. శివాలయాల్లో సహస్ర లింగార్చన, మహా లింగార్చన చేశారు. విష్ణు ఆలయాల్లో గోపురం మీద ధ్వజస్తంభం ఎదుట తులసి కోట దగ్గర దేవుడు సన్నిధిలోను ప్రమిదల్లో ఉసిరికాయల మీద బియ్యం పిండితో చేసిన ప్రమిదలలో దీపాలు వెలిగించారు. అరటి ఆకులలో దీపాలు వెలిగించి చెరువుల్లో, కాలువల్లో విడిచిపెట్టారు. దీపాలు వెలిగిస్తే వాటి నుంచి వచ్చే వాయువు లతో వాతావరణంలో కాలుష్యాన్ని తగ్గించి వాతావరణ శుద్ధి అవుతుంది తద్వారా ఆరోగ్యం చేకూరుతుందని భక్తుల నమ్మకం. మేళ్లచెరువు మండల కేంద్రంలోని శ్రీ స్వయంభు, శంభు లింగేశ్వర స్వామి ఆలయం భక్తులతో పోటెత్తింది. అభిషేకాల్లో పాల్గొని పరమేశ్వరుడు కృపకు పాత్రులయ్యారు. వాడపల్లి శివాలయం కూడా భక్తులతో పోటెత్తింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 12 నియోజకవర్గాలలో ఉన్న శివాలయాలు శివనామస్మరణతో మార్మోగాయి. పెద్ద ఎత్తున అభిషేకాలు నిర్వహించగా భక్తులు తరలివచ్చి పాల్గొన్నారు. ఆకాశ దీపోత్సవ కార్యక్రమాలను సైతం నిర్వహించారు. సూర్యాపేట సమీపంలో పిల్లలమర్రి శివాలయంలో పెద్ద ఎత్తున అభిషేకాలు చేపట్టారు. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి.





# సర్పంచ్ పదవికి యమ క్రేజ్

మొదటి పేజీ తరువాయి...

దీనికి తోడు గ్రామాలలోని రచ్చబండ అదేవిధంగా చౌరస్తాలలోని ప్రధాన కూడలిలో ఉన్న పెద్ద మనుషులతో ఎం పెద్దయ్య, ఏం పెద్దమ్మ బాగున్నారా ఈసారి సర్పంచ్ కి నిలబడదామని అనుకుంటున్నాను, ఒకసారి కలిసి వెళ్లిపోదామని వచ్చాను, అని మాట ముచ్చట కలుపుతున్నారు. రాజకీయ నాయకులు ప్రతిపక్ష పార్టీ అయిన బీఆర్ఎస్ అలాగే కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేయడానికి ఎక్కువ సన్నాహాలు చేస్తున్నారు. అటు కాంగ్రెస్ రాజకీయ నాయకులు అధికారంలో ఉన్న అభివృద్ధి చేస్తున్నాం కాబట్టి స్థానిక సంస్థల ఎన్నికల్లో మేమే గెలుస్తాం అనే ధీమాతో ఉన్నారు. కాదు కాదు ఆరు గ్యారెంటీ ల వల్ల ప్రజలు పూర్తిగా మోసపోయారని ఈసారి బీఆర్ఎస్ పార్టీకె పట్టం కడతారని రాబోయేది మళ్లీ కేసీఆర్ ప్రభుత్వం అని బీఆర్ఎస్ నాయకులు అంటున్నారు.ఏది ఏమైనా గ్రామాల్లోని కుల సంఘాల నాయకులతో గతంలో రాజకీయ అనుభవాలున్న పెద్ద మనుషులతో మంతనాలు చేస్తున్నారు. రాజకీయ నాయకులు అదేవిధంగా ఈసారి కచ్చితంగా బరిలో ఉంటాను అని బల్ల గుద్ది మరీ చెబుతున్నారు. కొందరు నాయకులు గ్రామాలలోని స్థానిక వాట్సప్ గ్రూపులలో ఈసారి మా ఫలానా వ్యక్తి సర్పంచికి గెలుపు పక్క లే లేదు మా ఫలానా వ్యక్తి పక్క అనే విధంగా వాట్సాప్ గ్రూప్ చర్చ వేదికగా మారింది. ఏది ఏమైనా అసెంబ్లీ, పార్లమెంట్ ఎలక్షన్ల కన్నా స్థానిక సంస్థల ఎలక్షన్లు కోసం ప్రజలు ఎదురుచూపులు అంతా ఇంతా కాదు. ఇది ఇలా ఉంటే కేంద్రంలో ఉన్నటువంటి బీజేపీ పార్టీ గ్రామ స్థాయిలలో పెద్దగా కనిపించడం లేదు. అప్పుడప్పుడు కనిపిస్తున్నా కూడా ప్రజల్ని సరిగా పట్టించుకోవడం లేదని ఊహాగానాలు ఉన్నాయి. ఎక్కడ సభలు పెడతారు ఎక్కడ సమావేశాలు చెబుతారు వారికి తెలియదని కొందరు బీజేపీ శ్రేణులు అంటున్నారు. మీరు ఇలా ఉంటే మిగతా కొన్ని పార్టీలు వారు వారి సిద్ధాంతాల కోసం బాగానే పనిచేస్తున్నాయని కొందరు అభిప్రాయం రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏ పార్టీకి ప్రజలు పట్టం కడతారు వేచి చూడాల్సి ఉంది.

# పకడ్బందీగా క్లబ్‌ల నిర్వహణ

**జిల్లాలో 393 క్లబ్‌ల ఏర్పాటు**

**మత్తు పదార్థాల బారిన పడకుండా చర్యలు**

**విధానాల పటిష్టఅమలుకు ఆదేశాలు క్లబ్ ల నిర్వహణపై అధికారుల ఫోకస్**

**ప్రభాతవార్త సూర్యాపేట:** మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టింది. రోజురోజుకు మత్తు పదార్థాల సరఫరా, అమ్మకాలు పెరుగుతున్నాయి. ఒకవైపు ప్రభుత్వం, మరోవైపు పోలీస్ శాఖ అధికారులు డ్రగ్స్ సరఫరాపై ఉక్కు పాదం మోపుతున్నారు. కఠిన చట్టాలను అమలు చేస్తున్నారు. డ్రగ్స్ సరఫరా చేసే, కొనుగోలు చేసే వారిపై గట్టి నిఘా ఉంచారు. అయినప్పటికీ చాటుమాటుగా డ్రగ్స్ వ్యాపారం కొనసాగుతుంది. దేశానికి ఉపయోగపడే, అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యే యువత డ్రగ్స్ కు అలవాటు పడి బంగారు భవిష్యత్తును దెబ్బ తీసుకుంటున్నారు. ఉజ్వల భవిష్యత్తు కలిగిన యువత చిన్న వయసులోనే డ్రగ్స్ తీసుకుంటూ ఎందుకు పనికి రాకుండా పోతున్నారు. ఉన్నత ఆశయాలు, లక్ష్యాలు ఉన్నప్పటికీ యువత మాత్రం డ్రగ్స్ కు బానిసలై పెడమార్గాలను అనుసరిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వము మరో అడుగు ముందుకు వేసి డ్రగ్స్ నివారణ చర్యలు మరింత వేగవంతం చేశారు. విద్యా సంస్థల్లో సైతం ప్రహరీ క్లబ్బు ల ఏర్పాటుకు నిర్ణయించింది. గత విద్యా సంవత్సరం ఈ క్లబ్బులను ఏర్పాటు చేయాలని ప్రభుత్వము ఉత్తర్వులు జారీ చేసింది. నియమ నిబంధనలు సదరు ఉత్తర్వుల్లో పేర్కొంది. క్లబ్బుల ఏర్పాటుకు సంబంధించి విద్యాశాఖ ఉన్నత అధికారులు నియమ నిబంధనలు జారీ చేశారు. దీంతో గత విద్యా సంవత్సరం సూర్యాపేట జిల్లాలో 393 క్లబ్బులు ఏర్పాటు చేశారు. ఈ క్లబ్ లో ఏర్పాటుకే పరిమితమయ్యాయి. సక్రమంగా పనిచేయడం లేదు. నామమాత్రంగా ఉన్నాయి. పాఠశాల స్థాయిలోనే విద్యార్థులు మత్తు పదార్థాలకు అలవాటు కాకుండా ఉండేందుకు వారిలో చైతన్యం, అవగాహన కల్పించేందుకు ప్రహరీ క్లబ్బులు ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ నేపథ్యంలో గత విద్యా సంవత్సరం విద్యాశాఖ అధికారులు యుద్ధ ప్రాతిపదికపై క్లబ్బులు ఏర్పాటు చేశారు. సూర్యాపేట జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో 244 క్లబ్బులు ఏర్పాటు చేశారు. ప్రైవేటు పాఠశాలలు 149 ఉండగా వాటిల్లో కూడా క్లబ్స్ ఎంపిక చేశారు. ఈ పాఠశాలల్లో 40 వేలకు పైచిలుకువిద్యార్థులు చదువుకుంటున్నారు. విద్యాశాఖ ఉన్నత అధికారుల ఆదేశం మేరకు ఈ విద్యా సంవత్సరం ఈ క్లబ్స్ ను పకడ్బందీగా అమలు చేసేందుకు అధికారులు దృష్టి సారించారు. ఈ విద్యా సంవత్సరం 10వ తరగతి చదువుకుంటున్న విద్యార్థులకు క్లబ్స్ లో అవకాశం కల్పించాలి. ఈ క్రమంలోనే ఆయా పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు కొత్త విద్యార్థులకు క్లబ్స్ లో అవకాశం కల్పిస్తున్నారు. ఒక్కొక్క తరగతి నుండి ఇరువురు బాలికలు, ఇరువురు బాలురు క్లబ్స్ లో సభ్యులుగా ఉంటారు. వీరిలో ఉత్సాహంగా ఉండే వారిని లీడర్లుగా నియమిస్తారు. మిగిలిన వారు సభ్యులుగా ఉంటారు. తరగతిస్థాయిలో 20 మంది, పాఠశాల క్లబ్స్ లో ఐదుగురు సభ్యులుగా ఉంటారు. పలు శాఖల అధికారుల సహకారంతో మండల స్థాయిలో ఈ క్లబ్స్ పనిచేయాల్సి ఉంటుంది. ఇది ఇలా ఉండగా ఒక్కొక్క పాఠశాలలో డ్రగ్ రహిత సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి. మత్తు పదార్థాలపై అవగాహన కల్పించాలి. డ్రగ్స్ తీసుకుంటే జరిగే నష్టాలను తెలియజేయాలి. సూచనల పెట్టె ఏర్పాటు చేసి వాటిపై తరచూ సమీక్షలు నిర్వహించాలి. పాఠశాల ఆవరణలో విద్యార్థులందరికీ కనిపించేలా టోల్ ఫ్రీ నెంబర్లు 1800,599,6969,110031 రాయించాలి. క్లబ్బు సభ్యులు ప్రతినెల సమావేశాలు ఏర్పాటు చేసుకొని పురోగతిపై చర్చించాలి. పాఠశాలల నుండి 100 మీటర్ల దూరంలో మద్యం పొగాకు, నార్కోటిక్ పదార్థాలు జంక్ ఫుడ్ అమ్మకుండా చూడాలి. పౌష్టిక ఆహారం గురించి అవగాహన కల్పించాలి. అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు జిల్లా విద్యాశాఖ అధికారులు ఆదేశాలు జారీ చేసి ప్రహరీ క్లబ్స్ పకడ్బందీగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ విద్యా సంవత్సరం పూర్తి స్థాయిలో తమ విధులను నిర్వర్తించేలా దృష్టి పెట్టారు. ముఖ్యంగా విద్యార్థులపై డ్రగ్స్ ప్రభావం పడకుండా చర్యలు తీసుకుంటున్నారు.

## ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

*నిడమానూర్ నవంబర్ 16|ప్రభాత వార్త*



నిడమానూరు మండలం తుమ్మడం గ్రామం లో ని శివాలయం లో కార్తీక పౌర్ణమి సందర్భంగా శుక్రవారం నూతనంగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దంపతులు రుక్మిణి సత్యం, కాంగ్రెస్ యువ నాయకులు ఎ డ వల్లి వల్లబ్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అలాగే మండలం లో ని ప్రజలు ప్రొద్దనే లేచి స్నానాలు ఆచరించారు. నిడమానూరు నాగలిగేశ్వరాలయం, వెంగన్న గూడెం, ముప్పారం శివాలయాలలో భక్తులు అత్యధిక సంఖ్యలో వచ్చారు సాయంత్రం సమయం లో దీపాలతో శివాలయాలు కాంతుల తో మేరి సాయి శివపూజలు మండలం లో ఘనంగా జరిపారు.

## ఘనంగా కార్తీక పౌర్ణ వేడుకలు

*హాలియా, ప్రభాత వార్త నవంబర్15:*



అనుముల మండల వ్యాప్తంగా శుక్రవారం కార్తీక పౌర్ణ వేడుకలను భక్తులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా భక్తులు సాగర్ కృష్ణ నదిలో పుణ్య స్నానాలను ఆచరించి కార్తిక దీపాలను వెలిగించారు. శివాలయంలో స్వామి ఆలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి పూజలు, శివార్చనలు గావించారు. అనుముల మండలంలోని పేరూరు గ్రామంలోని శ్రీ సోంబు సోమేశ్వర స్వామి ఆలయం, హాలియా పట్టణంలోని శివాలయం స్వయంభు వెంకటేశ్వర స్వామి ఆలయం లలో భక్తులు ప్రత్యేక పూజలు, వ్రతాలు నిర్వహించారు

## కారు ఓనర్స్ డ్రైవర్ల యూనియన్ అధ్యక్షులుగా గుడిసె రాజు

*ప్రభాతవార్త నాగార్జునసాగర్ నవంబర్ 15*



నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ పరిధిలో కారు ఓనర్స్ డ్రైవర్ల యూనియన్ అధ్యక్షులుగా గుడిసె రాజు, ఉపాధ్యక్షులుగా డి రాజు ఎన్నికయ్యారు, శుక్రవారం పైలాన్ కాలనీలో కారు ఓనర్స్ డ్రైవర్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కమిటీలో నందికొండ కారు ఓనర్ డ్రైవర్ యూనియన్ అధ్యక్షులుగా గుడిసె రాజు ఎన్నికయ్యారు, ఉపాధ్యక్షులు గా డి రాజు, కార్యదర్శి గా జెమిల్, ఉప కార్యదర్శిగా హర్షవర్ధన్‌రెడ్డి, క్యాషియర్ గా సూర్య భరత్, అర్గనేజర్ గా ఓర్సు రామారావు, సలహాదారులుగా సిహెచ్ శివ, నియామక మయ్యారు, ఈ సందర్భంగా కారు యూనియన్ అధ్యక్షులు మాట్లాడుతూ యూనియన్ లోని డ్రైవర్లు ఓనర్ల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు, ఈ కార్యక్రమంలో కారు డ్రైవర్ల యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ సభను జయప్రదం చేయాలి

*చిలుకూరు, నవంబర్ 15 ప్రభాతవార్త :*

అమరజీవి కామ్రేడ్ కీసర గాంధీ 37వ వర్ధంతి సందర్భంగా నారాయణ పూరం గ్రామంలో గాంధీ స్మారక హాల్ ప్రారంభ బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ



భారత కమ్యూనిష్టు పార్టీ ముద్దు బిడ్డ నారాయణపూరం గ్రామ బడుగు వర్గాల ఆశాజ్యోతి గాంధీ అన్నారు. ఈ బహరంగ సభకు కోదాడ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతిరెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి, సిపిఐ రాష్ట్రకార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్, దొడ్డా నారాయణరావు హజరవుతున్నట్లు తెలిపారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం

..పగడాల సైదులు

**తిరుమలగిరి(సాగర్,)15నవంబర్,ప్రభాతవార్త:** మండల కేంద్రానికి చెందిన పగడాల సైదులు మరోమారు మాన్‌వత్వం చాటుకున్నారు. కుల మతాలకు అతీతంగా ఆపద సమయంలో వారిని భుజంతట్టి మనోధైర్యం నింపడంలో ఆయనకు సాటి ఎవరూలేరు. అందుకు నిదర్శనమే మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన మాదరి వెంకటయ్య మరణవార్త తెలుసుకున్న ఆయన వారి కుటుంబ సభ్యులను శుక్రవారం పరామర్శించి, మృతుడి అంతిమ దహన సంస్కారాల నిమిత్తం 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి ఓదార్చారు. అనంతరం అనారోగ్యంతో మంచానపడ్డ నాగంటి సోమమ్మను పరామర్శించి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో సత్రశాల వెంకటయ్య, కొచ్చర్ల చిన్న కోటేష్, జంగాల రవీందర్, మాదరి కొండలు పెరమల కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

*చిలుకూరు, నవంబర్ 15 ప్రభాతవార్త :*



మండలకేంద్రంతో పాటు చుట్టుపక్కల గ్రామాలలో కార్తీక పౌర్ణమి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం వేకువ జామున నుండే భక్తులు హర హర మహదేవ శంబో శంఖర,, అంటూ శివాలయాలలో పూజలు నిర్వహించారు. మహిళలు తలస్నానాలు ఆచరించి దేవాలయాలలో దీపాలు వెలింగించి ఉపవాస దీక్షలు చేశారు. బెతవోలు శీవాలయంలో చిలుకూరు శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయాలలో అభిషేకాలు చెశారు. కోరిన కొర్కెలు తీర్చాలని భక్తులు దేవాలయాలలో ప్రదర్శణలు చేసి మొక్కుకున్నారు,

## నేరాలు-దారుణాలు

## శభాష్ ఎస్ఐ నాగుల ఉపేందర్ యాదవ్

*రాజాపేట, నవంబర్ 15 ప్రభాతవార్త*

రాజపేట ఎస్సై నాగుల ఉపేందర్ యాదవ్ శుక్రవారం బావిలో నుంచి తీసిన శవాన్ని స్వయంగా మోసి ఆసుపత్రికి తరలించడంతో శభాష్ ఎస్సై నాగుల ఉపేందర్ యాదవ్ సార్ అంటూ ఆయన ధైర్యాన్ని, ఉన్న డెడికేషన్ ను ప్రతి ఒక్కరూ అభినందించారు. మూడు రోజుల క్రితం వ్యవసాయ బావిలో పడి మృతి చెందిన రాజాపేట మేకల వెంకటేష్ శవాన్ని శుక్రవారం స్థానికుల సహాయంతో బయటకు తీసే ప్రయత్నంలో అక్కడికి వచ్చినవారు వెనుకడు వేయడంతో స్వయంగా ఎస్సై నాగుల ఉపేందర్ యాదవ్ వ్యవసాయ బావిలోకి దిగి శవాన్ని బయటికి తీస్తానని చెప్పడంతో కొందరు వ్యక్తులు ముందుకొచ్చి బావిలో నుంచి శవాన్ని బయటకు తీశారు. శవం ఉబ్బిపోవడం, కొన్నిచోట్ల పురుగులు కొరకడంతో దుర్వాసన రావడంతో గ్రామస్తులు శవం దగ్గరికి వచ్చేందుకు జంకు తిన్నారు. దీంతో స్వయంగా రంగంలోకి దిగిన ఎస్సై నాగల ఉపేందర్ యాదవ్ శవాన్ని మోసి పోస్టుమార్టం నిమిత్తం వాహనంలోకి తరలించారు. ఆ సమయంలో అక్కడున్న ప్రజలందరూ, ఫోటోలు సోషల్ మీడియాలో చూసినవారు ఎస్సై నాగల ఉపేందర్ యాదవ్ ధైర్య సాహసాలు, వృత్తి పట్ల నిబద్ధత, సేవా కార్యక్రమం, మానవత్వం చూపడం పట్ల సంతోషం వ్యక్తం చేసి అభినందిస్తూ " శభాష్ ఎస్ఐ ఉపేందర్ యాదవ్ గారు" అంటూ ప్రశంసించారు. మీ సేవలు ఆదర్శంగా ఉన్నాయంటూ పలువురు పొగిడారు. జర్నలిస్టులు సైతం ఎస్సై ఉపేందర్ యాదవ్ ను ప్రశంసించారు

## విద్యుత్ షాక్ తో గేదె మృతి

*మద్దిరాల / నవంబర్ 15 : ప్రభాత వార్త:*

విద్యుత్ షాక్ తో పాడి గేదె మృతి చెందిన సంఘటన మండలం లోని కుంటపల్లి గ్రామ గ్రామశివరలో శుక్రవారం జరిగింది. మద్దిరాల మండల కేంద్రం చెందిన బాధిత రైతు అంకటి శ్రీను తెలిపిన వివరాలప్రకారం రోజులాగే గేదెను మేతకు తోలుకొని వెళ్లగా బొగ్గు బట్టీల దగ్గర కరెంటు తీగలు కింద పడి ఉండడంతో గేదె మేత మేస్తున్న క్రమంలో కరెంటు తీగ తగిలి అక్కడికక్కడే మృతి చెందిందని తెలిపారు. సుమారు గేదె విలువ 60 వేలు వరకు ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు.

## జీవితం పై విరక్తితో బావిలో పడి వ్యక్తి ఆత్మహత్య

*రాజాపేట, నవంబర్ 15 ప్రభాతవార్త*

కుటుంబంలో జరిగిన గొడవలతో జీవితం పై విరక్తి చెందిన రాజాపేట కొత్త కాలనీకి చెందిన మేకల వెంకటేష్ (30)బావిలో పడి ఆత్మహత్య చేసుకున్నాడు. శుక్రవారం కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గత మంగళవారం రాత్రి నుండి మేకల వెంకటేష్ కనిపించడం లేదని శుక్రవారం ఉదయం దాచేపల్లి రాజు వ్యవసాయ బాయిలో శవమై కనిపించినట్లు చెప్పారు. కుటుంబంలో నెలకొన్న గొడవల కారణంగా జీవితం పై విరక్తి చెంది బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వెంకటేష్ కు భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేసి కేసు నమోదు చేసినట్లు, శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై నాగుల ఉపేందర్ యాదవ్ తెలిపారు.

## జనగాంలో అంబేద్కర్ కమ్యూనిటి హాల్ నిర్మాణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి

**సంస్థాన్‌నారాయణపురం, నవంబర్ 15 ప్రభాతవార్త**

గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలన్న లక్ష్యంతో నిరంతరం పాటుపడుతున్నట్లు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని జనగాం గ్రామంలో అంబేద్కర్ ఎస్సీ కమ్యూనిటి హాల్ నిర్మాణ పనులకు ఆయన శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిటి హాల్‌ను అన్ని హంగుళాలతో ప్రత్యేకంగా నిర్మించాలని, అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మంచాల రాజేశ్వరీ దశరథ, మంచాల గాలయ్య, మంచాల నరిసంహా, జంగయ్య, ఏసు, కాంగ్రెస్ నాయుకలు గడ్డం రవి, సిపిఐ గ్రామశాఖ కార్యదర్శి కప్పల నర్సింహా, కాంగ్రెస్ నాయకులు లోడె రవి, బెల్లంకొండ శంకరయ్య, గడ్డం శంకరయ్య, మహ్మద్ కాలేక్, శనిగల సైదులు, ఎర్ర లక్ష్మయ్య, బక్కతట్ల వెంకటేశం, లక్ష్మణ్ తదితరులున్నారు.



**ప్రకటన**

నేను చిలువేరు చంద్రయ్య తండ్రి నారాయణ(లేటు) నల్లగొండ వాస్తవ్యులు సకలజనులకు తెలియ జేయునది ఏమనగా ది॥ 29,09,1998 నాడు జిన్నా లింగారెడ్డి ము॥ వారి నుండి **GPA** ద్వారా పానగల్లు రెవెన్యు గ్రామములోని సర్వేనెం. 1449 లోపలగల ప్లాట్లు 76, 77,78,79, మరియు 80/1, మొత్తం వీస్తీర్ణం 1474.71 చ॥గజములను **Document No**: 4224/1980 ద్వారా కోనుగోలు చేసియుంటిని అట్టి **Document** లో పొరపాటున **Plot No** . 77 బదులు 72గా చూపబడినది. ఇట్టే విషయం ఈ మధ్యనే తెలుసుకొని **Retificton Document** ద్వారా **No:** 11163/2024 ద్వారా సరి చేసుకున్నాను. ఇట్టి ప్లాట్‌కు ఏవరైనా ఎమైనా అభ్యంతరము ఉన్నచో ఈ ప్రకటన చూసిన వారం రోజులలో తమ అభ్యంతరము ఉన్నచో క్రింద చూపబడిన **Cell NO.** ద్వారా తెలుపగలరు.

**చిలువేరు చంద్రయ్య**
**Cell: 9848911391**

# గీత కార్మికులకు కవచంలా కాటమయ్య కిట్టు

**కోదాడ నవంబర్ 15 ప్రభాతవార్త :** గీత కార్మికులకు రక్షణ కవచంలా కాటమయ్య కిట్టు ఉపకరిస్తుందని ఎమ్మెల్యే నలమాద పద్మావతి రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక క్యాంప్ కార్యాలయంలో కాటమయ్య కిట్టు పంపిణీ నిర్వహించి అనంతరం మాట్లాడుతూ గీత కార్మికుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యం లో కాటమయ్య కిట్లు ను గీత కార్మికులకు సేఫ్టీ మోకులను అందిస్తుందని అన్నారు. బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి జి.అనసూర్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో టిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్, కౌండిన్య సంఘం జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు కే ఎల్ ఎం ప్రసాద్, రాష్ట్ర కో ఆర్డినేటర్ బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గీత కార్మికులకు జిల్లా వ్యాప్తంగా శిక్షణ ఇవ్వడం జరిగిందని, వృత్తిలో ప్రమాదం జరగకుండా కాపాడడం కొరకే కాటమయ్య రక్షణ కిట్టులను ప్రభుత్వం అందిస్తుంది అన్నారు ఇది మన గీత కార్మికులకెంతో ఉపయోగమని అన్నారు. కోదాడ నియోజకవర్గంలోని 80 మంది గీత కార్మికులకు శిక్షణ ఇవ్వడం జరిగిందని మిగతా గీత కార్మికులందరికీ శిక్షణ ఇచ్చి సేఫ్టీ మోకులు అందించేందుకు



చర్యలు చేపడతానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ లక్ష్మణ్ నాయక్ ,బీసీ వెల్ఫేర్ అసిస్టెంట్ అధికారి గామయ్య ,బీసీ వెల్ఫేర్ సూపరింటెండెంట్ అక్బర్ బాషా ఎక్సైజ్ సిఐలు ఎం.శంకర్, ఎస్.మల్లయ్య, ఎస్ఐలు యాదగిరి, రామకృష్ణ, గోవర్ధన్ సిబ్బంది ,బిసి వెల్ఫేర్ హాస్టల్ వార్డెన్స్ జ్యోతి,సైదులు, లతీమున్న,నసీమా, త్రివేణి,రాంబాబు, భుజంగం, మద్ది అంజిబాబుగౌడ్, బట్టిపల్లినాగమల్లయ్య ,బెల్లకొండ వెంకటేశ్వర్లు, సోమగాని మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

*మునగాల నవంబర్ 15 ప్రభాతవార్త*



మండల పరిధిలోని తాడువాయి గ్రామానికి చెందిన చిర్రా సైదులు ఇటీవల విద్యుత్ షాక్ తో మృతి చెందాడు కాగా మృతుని కుటుంబాన్ని కోదాడ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి పరామర్శించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సైదులు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశారన్నారు. మృతుని కుటుంబాన్ని పార్టీ ఆదుకుంటుందని ఆమె అన్నారు. అనంతరం కుటుంబ సభ్యులను ఆమె ఓదార్చారు .ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జైపాల్ రెడ్డి ,మాజీ వైస్ ఎంపీపీ కే బుచ్చి పాపయ్య, పార్టీ నాయకులు, వేనేపల్లి వీరబాబు, జిల్లేపల్లి వెంకటేశ్వర్లు ,ఎలక నరేందర్ రెడ్డి,కీత రమేష్,కాలే సామీలు,లోదంగి సాయి తదితరులు పాల్గొన్నారు

## ఆకట్టుకున్న ముక్కోడు స్కిట్

**నడిగూడెం, నవంబర్ 15, ప్రభాతవార్త.** నేటి సమాజంలో జరుగు తున్న పరిస్థితులకు అనుగుణంగా రూపొందించిన ముక్కోడు స్కిట్ ఎంత గానో ఆకట్టుకుంది. నేడు సమాజంలో రోజురోజుకు స్వార్థం పెరిగిపోతుంది.



అవసరాలకు మనుషులను ఉపయోగించుకోవడం సదరు మనిషికి కష్టం వచ్చినప్పుడు పట్టనట్టుగా వ్యవ హరించడం ఆదుకోకపోవడం సర్వ సాధారణ మైనది. ఇలాంటి పరిస్థితు లను గమనిస్తూ ముక్కోడు స్కిట్ లో పలు దృశ్యాలను ప్రదర్శించడం జరిగింది. నడిగూడెం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో పదవ జోనల్ స్పోర్ట్స్ మీట్ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ముక్కోడు స్కిట్ అందరిని అలరించింది. చూసేవారి హృదయాలను చలింప చేసింది. నడిగూడెం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ చింతలపాటి వాణి కుమార్తె కస్తూరి కావ్య ఈ స్కిట్ కథను రూపొందించి విద్యార్థులతో ప్రాక్టీస్ చేయించి జోనల్ స్పోర్ట్స్ మీట్ సందర్భంగా ప్రదర్శించారు. స్కిట్టుకు కథ, దర్శకత్వం అంత కస్తూరి కావ్య నిర్వ హించింది. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రాక్టీస్ చేయించి వేదికపై ప్రదర్శించగా ప్రతి ఒక్కరూ అభినందించారు. ఈ కథలో ముక్కోడుఅందరికీ అడిగిన వెంటనే సహాయం చేస్తుంటారు. కవులు, కళాకారులు, మేధావులు, విద్యావంతులు ప్రతి ఒక్కరూ సదరు ముక్కోడుసహాయాన్ని తీసుకుంటారు. సహాయం పొందిన వారికి ప్రయోజనం కలుగుతుంది. లబ్ధి పొందుతారు. కానీ సదరు ముక్కోడికిఆపద వచ్చినప్పుడు, ఇబ్బందుల్లో ఉన్నప్పుడు లబ్ధి పొందిన వారంతా పట్టనట్లుగా వ్యవహరిస్తారు. ప్రయోజనం పొందాము కదా సహాయం చేద్దామని ఆలోచన చేయకపోవడం గమనర్హం. సమాజంలో జరుగుతున్న సంఘటనలు కళ్ళకు కట్టినట్లుగా ఈ స్కిట్ లో వివరిస్తూ ప్రదర్శించారు. సహజంగా ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాల్సిన కనీస బాధ్యత సమాజంలో నివసిస్తున్న ప్రజలకు ఉండాలని సూచించారు. విద్యార్థులు ప్రదర్శించిన స్కిట్ ఆకట్టుకోవడంతో ప్రిన్సిపాల్ వాణి, ఉపాధ్యాయులు అభినందించారు. కథ, దర్శకత్వం వహించిన కావ్య ను కూడా అభినందించారు.

## డ్రగ్స్,సైబర్ నేరాలపై అవగాహన

*నడిగూడెం, నవంబర్ 15, ప్రభాతవార్త.*



మండల కేంద్రమైన నడిగూడెంలో గ్రామ పంచాయితీ లో సైబర్ నేరాలపైన, గంజాయి, డ్రగ్స్ మత్తుమందులపై, పోలీసు కళాబృందంతో ప్రజలకు శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శ్రీ అజయ్ కుమార్ మాట్లాడుతూ జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై, గంజాయి డ్రగ్స్ మత్తు మందులు, గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నా మని తెలిపారు. ప్రతి గ్రామంలో, స్కూల్లో, కళాశాలలో చదువుకునే విద్యార్థులు, యువతి యువకులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా, తిగిలీ కార్డ్ వివరాలు, పీగిశ వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే రోడ్డు నియమ నిబంధనలు తెలుసుకోవాలని అతివేగం ప్రయాణించవద్దు అని వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలని తెలిప నారు. వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను దిశి లుగా పెట్టుకోవద్దని చెప్పారు.మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు.గంజాయి మత్తుమందులకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని తెలియజేశారు. యువత లోన్ యాప్ లకు దూరంగా ఉండాలన్నారు. ..సామాజిక మాధ్యమాలకు రక్షణగా బలమైన పాస్వర్డు పెట్టుకోవాలని అన్నారు అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో విద్యార్థినిలకు అవగాహన కల్పించారు..ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది,గ్రామ పెద్దలు, కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపయ్య, నాగార్జున,గురులింగం క్రిష్ణ,చారి పాల్గొన్నారు.

## పేదల డబ్బా కొట్లకు నోటీసులు ఇవ్వడం అన్యాయం

*కోదాడ, నవంబర్ 15, ప్రభాతవార్త:*

రోడ్డు పక్కన చిన్న చిన్న డబ్బా కొట్లు పెట్టుకొని జీవనోపాధి పొందు తున్న చిరు వ్యాపారులను ఖాళీ చేయాలంటూ మున్సిపల్ అధికారులు నోటీసులు ఇవ్వడం సరైనది కాదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ బషీర్ అన్నారు. శుక్రవారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాల వద్ద చిరు వ్యాపారులతో పండ్ల వ్యాపారస్తుల సంఘం అధ్యక్షులు,మాజీ కౌన్సిలర్ షేక్ షమీతో కలిసి సమావేశం నిర్వహించి మాట్లాడారు.బడా బాబులు ఆక్రమించుకుంటే పట్టించుకోని వారు జీవనోపాధి కొరకు చిన్న చిన్న డబ్బి కొట్లు వేసుకున్న వారిని వేధించడం సరైనది కాదన్నారు.సమస్యను మంత్రి ఉత్తమ్,ఎమ్మెల్యే పద్మావతి దృష్టికి తీసుకువెళ్లి చిరు వ్యాపారులకు నష్టం జరగకుండా చూస్తామన్నారు.ఏ ఒక్కరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.ఈ సమావేశంలో మాజీ కౌన్సిలర్ షేక్ షమీ, ముజాహార్,జానీ మియా, వెన్నెల శ్రీను, రామకృష్ణ,ఖలీల్, షేక్ జానీ, గంధం రామకృష్ణ, మహమూద్, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

కోదాడ



వార్త

## రాష్ట్రస్థాయిలో విజయం సాధించాలి

### ముగిసిన జోనల్ స్పోర్ట్స్ మీట్



**నడిగూడెం, నవంబర్ 15, ప్రభాతవార్త.** స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహించిన పదవ జోనల్ స్పోర్ట్స్ మీట్ ముగిసింది. నాలుగు రోజులపాటు తొమ్మిది పాఠశాలల విద్యార్థులు వివిధ క్రీడల్లో పాల్గొని గెలుపొందారు. ఓవరాల్ ఛాంపియన్ నడిగూడెం విద్యార్థులు గెలుచు కున్నారు. అంతేకాకుండా పలు క్రీడలలో గెలుపొందగా విజేతలను ప్రిన్సిపాల్ సిహెచ్. వాణి, వైస్ ప్రిన్సిపాల్ ఏ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు అభి నందించారు. రాష్ట్రస్థాయిలో కూడా విజయం సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. గెలుపొందిన విద్యార్థులందరినీ అభి నందించారు. రాష్ట్రస్థాయిలో నిర్వహించే పోటీల్లో గెలుపొందేందుకు ఇప్పటినుంచి ప్రాక్టీస్ చేసుకోవాలని సూచించారు. జోనల్ స్పోర్ట్స్ మీట్ విజయవంతానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

*నడిగూడెం, నవంబర్ 15, ప్రభాతవార్త.*



మండల కేంద్రమైన నడిగూడెం, చుట్టుపక్కల గ్రామాల్లో కార్తీక పౌర్ణమి వేడుకలు ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేకువ జామున తలంటు స్థానాలను ఆచరించి ఆలయాలను సందర్శించి దీపాలను వెలిగించారు. ఇళ్లలో కూడా తులసి కోటల ముందు దీపాలు, ఒత్తులు వెలిగించారు. ఉపవాస దీక్షలను ఆచరించారు. కార్తీక పౌర్ణమి ఎంతో ప్రాధాన్యతను సంతరించుకోవడంతో ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నడిగూడెం శ్రీ కోదండరామ స్వామి, షిరిడి సాయిబాబా, ఆంజనేయస్వామి దేవాలయాల్లో అభిషేకాలు చేపట్టారు. ఆలయ అర్చకులు వరదాచార్యులు, రాజశేఖర్ శర్మ ఎంతో నిష్టతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సిరిపురం, వల్లపురం, తెల్లబెల్లి, రత్నవరం, శ్రీరంగాపురం, వేణుగోపాలపురం తదితర గ్రామాల్లో కార్తీక పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయాలు భక్తులతో పోటెత్తాయి. నాగార్జునసాగర్ ఎడమ కాలువలో స్థానాలను ఆచరించారు. ప్రత్యేక పూజలు చేపట్టారు. తీర్థ ప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిసాయి.

## వర్గీకరణ అమలుకై ఐక్యంగా పోరాడుదాం

**కోదాడ ,నవంబర్ 15 ప్రభాతవార్త:**



వర్గీకరణ అమలుకై మాదిగ ఉద్యోగు లందరు ఐక్యంగా ఉండి పోరాడు దామని మాదిగ ఉద్యోగుల సమైక్య జాతీయ ప్రధాన కార్యదర్శి కత్తి వెంక టేశ్వర్లు మాదిగ అన్నారు. శుక్రవారం పట్టణం లో జిల్లా ఉపాధ్యక్షులు చేకూరి రమేష్ అధ్యక్షతన జరిగిన కార్య క్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపుమేరకు ఏ బి సి డి వర్గీకరణ అమలకై పోరాడేందుకు మాదిగ ఉద్యోగులు అందరూ సిద్ధంగా ఉండాలన్నారు. డిసెంబర్ 1న హైదరాబాదులో జరిగే మాదిగ ఉద్యోగుల రాష్ట్ర మహాసభలు విజయవంతం కావడానికి ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బొల్లికొండ కోటయ్య, మాది గురవయ్య,ఏపూరి పర్వతాలు, పాతకోట్ల ప్రకాష్,నెమ్మది ఉపేందర్, పిడమర్తి సైదులు, నందిగామ ఆనంద్,దున్న వెంకటేశ్వర్లు, వెంకటరత్నం,సుధాకర్, సునీల్, తదితరులు పాల్గొన్నారు.

# కార్తీకం.. సకల శుభం

### భక్తిశ్రద్ధలతో కార్తీక పౌర్ణమి వేడుకలు



**చిట్యాల రూరల్, నవంబర్ 15, ప్రభాతవార్త :** చిట్యాల మండల వ్యాప్తంగా శివాలయాల్లో పరమశివునికి ప్రీతికరమైన కార్తీక పౌర్ణమిని వేడుకలను భక్తులు శుక్రవారం అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా జరుపుకున్నారు. తెల్లవారు జామునే భక్తులు శివాలయాలకు వెళ్లి స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. శివలింగాలకు అభిషేకాలు నిర్వహించారు. ఆలయాల్లో ఉసిరి చెట్టు వద్ద దీపాలు వెలిగించి భక్తి భావం చాటుకున్నారు. రాత్రి ఏడు గంటల ప్రాంతంలో మహిళలు, యువతులు 365 ఒత్తులతో ఆలయ ఆవరణలో వివిధ ఆకృతుల్లో దీపాలు వెలిగించి తమ జీవితాలలో చీకట్లను పారద్రోలి వెలుగులు నింపాలని శివుడిని వేడుకున్నారు. ఆలయాలకు అధిక సంఖ్యలో భక్తులు రావటంతో సందడి నెలకొంది. దీంతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభతో వెలుగొందాయి.

## గ్రూప్4 ఫలితాల్లో వెలిమినేడు యువత ప్రతిభ

*చిట్యాల రూరల్, నవంబర్ 15, ప్రభాతవార్త :*



చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన ముగ్గురు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్4 ఉద్యోగాలకు ఎంపికయ్యారు. గురువారం విడుదలైన పరీక్ష ఫలితాలలో ఆగ్రామానికి చెందిన సుర్కంటి జైపాల్ రెడ్డి, గోలి సాయితేజ, వట్టిపల్లి అలేఖ్యలు జూనియర్ అసిస్టెంట్లుగా ప్రభుత్వ ఉద్యోగాలను సాధించారు. గ్రామానికి చెందిన ముగ్గురు ఒకేసారి ప్రభుత్వ ఉద్యోగాలను సాధించడం పట్ల ఆ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## మాదిగల సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

..కొడుదుటి లక్ష్మణ్



**చింతపల్లి,15నవంబర్,ప్రభాతవార్త:** ఈ నెల నల్లగొండలో జరగబోయే మాదిగల సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని చింతపల్లి ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షులు కొడుదుటి లక్ష్మణ్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అలాగే రాష్ట్ర కమిటీ సూచనల మేరకు చింతపల్లి మండలంలోని ఎమ్మార్పిఎస్ గ్రామ కమిటీలు లేనటువంటి గ్రామాల్లో సోమవారం నుండి ఆయా గ్రామాలలో గ్రామ కమిటీలు వేఇస అధ్యక్ష కార్యదర్శులను ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు.మాదిగ జాతి అభ్యున్నతి కోసం జాతి భవిష్యత్తు కోసం ఎమ్మార్పిఎస్ అనుబంధ సంఘ నాయకులు, ఎంఎస్ఎఫ్ విద్యార్థి సంఘ నాయకులు ,విద్యార్థులు, నిరుద్యోగులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని మాదిగ, మాదిగ ఉప కులాల ఏబిసిడి వర్గీకరణ ఫలాలు అందేవరకు పోరాడుదీమని ,మాదిగ జాతికోసం, ఎమ్మార్పిఎస్ సంఘం తరుపున ఎంతటి పోరాటానికైనా సిద్ధమవ్వాలని ఆయన పేర్కొన్నారు.

## ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు



**కట్టంగూర్, నవంబర్ 15, ప్రభాతవార్త** మండల కేంద్రమైన కట్టంగూర్ తో పాటు మండల వ్యాప్తంగా శుక్రవారం కార్తీక పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెల్లవారు జాము నుంచే భక్తులు ఆలయాల వద్ద కార్తీక దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాలన్నీ ఓం నమశ్శివాయ అంటూ శివనామ స్మరణలతో హోరెత్తింది. ఆయా కార్యక్రమాల్లో ఆలయ పూజారులు శ్రీరాముడు శ్రీనివాస శర్మ, కొటారు సత్యనారాయణ శర్మ, పెండ్యాల శివప్రసాద్ శర్మ, నర్సింగోజు బాబు స్వామిలతోపాటు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామివారి సేవలో పాత్రులయ్యారు.

# ఘనంగా కార్తీక పౌర్ణమి ప్రత్యేక పూజా కార్యక్రమాలు

### భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు
### ప్రత్యేక దీపారాధనలు, సత్యనారాయణ స్వామి వ్రతములు



**నార్కట్‌పల్లి, నవంబర్ 15 ప్రభాతవార్త** హరిహరులకు ప్రీతికరమైన కార్తీక మాసం అందునా ఎంతో ప్రాముఖ్యత కలిగిన కార్తీక పౌర్ణమి శుభ సందర్భాన్ని పురస్కరించుకుని మండలంలోని అన్ని ఆలయాలు కూడా కార్తీక శోభను సంతరించుకున్నాయి. ఉదయం సాయంత్రం భక్తులు కార్తీక దీపాలను వెలిగించడానికి బారులు తీరారు. సంవత్సరం మొత్తం పెట్టే దీపాల ఫలితం కార్తీక మాసంలో వెలిగెంచే ఒక్క దీపంలో లభిస్తుందని ఆలయ అర్చకులు భక్తులకు ఈ మాసం యొక్క ప్రాముఖ్య తను తెలుపెతున్నారు. అన్ని ఆలయాల్లో కూడా ప్రత్యేక పూజార్చనలు, దీపదానాలు, దీపారాధనలు, నిర్వహిస్తూ భక్తులు తమ భక్తిని చాటు కున్నారు.తెలంగాణ శైవక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక దపారాధనలు నిర్వహించి తమ మొక్కులను తీర్చుకున్నారు.మండలంలోని నార్కట్‌పల్లి శివాలయాలు, చెర్వుగట్టు ఆలయంలో పౌర్ణమి సందర్భంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతములను భక్తి శ్రద్ధలతో ఆచరించారు.వేద పండితులకు దీపదానాలు, ఉసిరి చెట్టు క్రింత, రావి చెట్టు క్రింద దీపాలను వెలిగించారు.



**ప్రముఖుల పూజలు:** చెర్వుగట్టులో జిల్లా యంత్రాంగానికి చెందిన పలువురు ప్రముఖులు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో స్వామి అమ్మవార్లను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.నల్లగొండ జిల్లా జాయింట్ కలెక్టర్ దంపతులు శ్రీనివాస్ ఇందిరా, జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శిరిష, మొబైస్ స్పెషల్ మెజిస్ట్రేట్ సౌందర్యల తో పాటు ఎంతో మంది ప్రముఖులు స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఒత్తులను వెలిగించి మొక్కులను తీర్చుకున్నారు.దేవాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ఆలయంలో ప్రతి రోజు కార్తీక దీపోత్సవాన్ని ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నారు.గట్టుపైనా, అమ్మవారి సన్నిధిలో కూడా ప్రత్యే అలంకారాలతో కార్తీక దీపోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రతిరోజు దీపారాధనలో పాల్గొంటున్నారు. కార్యక్రమాలలో ఆయా ఆలయాల అర్చకులు, అధికారులు, అభివృద్ధి కమిటి సభ్యులు, గ్రామస్థులు, భక్తులు పాల్గొన్నారు.

# 17న వద్దిపట్లలో మెగా రక్తదాన శిబిరం

### హెల్త్ క్యాంప్ ను విజయవంతం చేయండి
### రక్తదానం మరో వ్యక్తికి ప్రాణదానంతో సమానం
### సూర్య హాస్పిటల్ డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి



**పెద్ద అడిశర్లపల్లి 15నవంబర్ ప్రభాతవార్త:** ఈనెల 17న వద్దిపట్ల గ్రామంలో నల్లగొండ రివర్ నిమ్స్, సూర్య హాస్పిటల్ ఆధ్వర్యంలో పీఏ పల్లి మండలం వద్దిపట్ల గ్రామంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరం హెల్త్ క్యాంప్ ను మండలం లో ని ప్రజలు, యువకులు విజయవంతం చేయాలని పీఏ పల్లి వాసి నల్లగొండ సూర్య హాస్పిటల్ డాక్టర్ పాల్వాయి వెంకటరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 17న వద్దిపట్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రక్తదాన శిబిరం, మెగా సూపర్ స్పెషాలిటీ హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగింది, ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల సమయం వరకు క్యాంపు నిర్వహించబడును, పదిమంది రివర్ నిమ్స్ స్పెషలిస్ట్ డాక్టర్ నిపుణులతో ఈ క్యాంపు నిర్వహించబడును, పీఏ పల్లి మండలం, వద్దిపట్ల పరిసర ప్రాంతం యువకులు, ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు, ఈ క్యాంప్ లో పేరు నమోదు చేసుకున్న వారికి అన్ని రకాల శస్త్ర చికిత్సలు, జనరల్ సర్జరీలు, మరియు బిపి, ఈసీజీ, జి ఆర్ పి ఎస్ వంటి రక్త పరీక్షలు కూడా ఉచితముగా చేయబడును, రక్తదాతలందరూ రక్తదానం చేసి ఈ శిబిరాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు, మీరు చేసే రక్తదానం మరో ముగ్గురు ప్రాణాలను కాపాడుతుందని ఆయన అన్నారు, ఆసక్తి గల యువకులు క్యాంప్ ఫోన్ నెంబర్లు 9121212541, 9949956189 గల నెంబర్లకు ఫోన్ చేసి తమ పేర్లను నమోదు చేసుకోగలరని కోరారు.

## కన్నుల పండువగా పట్టాభిరాముని కళ్యాణోత్సవం

*నార్కట్‌పల్లి, నవంబర్ 15 ప్రభాతవార్త*



మండలంలోని చిన్నతుమ్మలగూడెం గ్రామ శివారులోని స్వర్ణగిరిలో కాలువుదీరిన శ్రీశ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయంలో శుక్రవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవాన్ని ఆలయ వ్యవస్థాపకులు ఉంద్ర లింగారెడ్డి భాగ్యమ్మ దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఆలయ ప్రధానార్చకులు ఉత్తరపల్లి మణికంఠాచార్యులు, పురోహితులు ఉత్తరపల్లి నర్సింహ్మాచార్యుల మరియు అర్చక బృందం యొక్క అర్చకత్వంలో స్వామి వారి కళ్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. విశ్వక్సేనా ఆరాధన, పుణ్యాహవాచన, స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు.కళ్యాణ ఘట్టాలను భక్తులకు వివరిస్తూ కన్నుల విందుగా కార్యక్రమాన్ని న్వహించారు.ఆలయం అభివృద్ధి దశలో ఉన్నందున భక్తులు ఆర్థిక హార్థిక సహాయ సహకారాలను అందించాలని ఆలయ వ్యవస్థాప అధ్యక్షుడు ఉంద్ర లింగారెడ్డి కోరారు.కార్యక్రమంలో అర్చకులు ముసోజు నవీన్ శర్మ, కొత్తపేట నరసింహ్మాచార్యులు, రఘునందన్ చార్యులు, భక్తులు యానాల లింగారెడ్డి లోఖ్మి, నల్ల పెద్ద నర్సిరెడ్డి యశోద, ఆవుల జానయ్య జయమ్మ, ఆవుల అశోక్ అలివేలు, కంబాలప్లి మల్లేష్ రాణి, మదూరి కిషన్ రావు, దబ్బేటి కనకారావు, యాట వెంకన్న రాణమ్మ, ప్రజ్ఞాపురం సత్తయ్య సైదమ్మ, గురుజ వీరయ్య, బండ శంకర్ రెడ్డి, కొన్‌రెడ్డి సావిత్రమ్మ, యాళ్ళ రాంరెడ్డి విజయలక్ష్మి, యాళ్ళ పద్మ, లక్ష్మమ్మ, వంట రమేష్ సునిత, బోడ మహేష్ జ్యోతి, చిలుముల శంకర్ పరిణిత, బొంగు మల్లయ్య తదితర భక్తులు గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తుల అన్నప్రసాద వినియోగాన్ని ఏర్పాటు చేశారు.

## బండారి యాదమ్మ మృతికి మాజీ జడ్పిటిసి బలరామ్ ఆర్థిక సహాయం

*కట్టంగూర్ నవంబర్ 15 ప్రభాతవార్త*



మండలంలోని దుగినవెల్లి గ్రామానికి చెందిన బండారి యాదమ్మ అనే మహిళ మృతి చెందడంతో శుక్రవారం మాజీ జెడ్పిటిసి తరాల బలరామ్ తన ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యాదమ్మ మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం యాదమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి వెంట మాజీ సర్పంచ్ వనం సైదమ్మ దుర్గయ్య, బిఆర్ఎస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మునుగోడు నియోజకవర్గంలో కరెంటు సమస్య ఉండకూడదు

...నాణ్యమైన భద్రతో కూడిన కరెంటు రావాలి

..గృహాలపై లైన్స్,రోడ్డు మధ్యలో ఉన్న పోల్స్ తొలగించండి

...విద్యుత్ సమస్యలపై నివేదికలు పంపండి

....విద్యుత్ అధికారులతో ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి సమీక్ష



**మునుగోడు,15నవంబర్,ప్రభాతవార్త:** మునుగోడులోని తన వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో మునుగోడు నియోజకవర్గానికి సంబంధించి యాదాద్రి భువనగిరి జిల్లా విద్యుత్ అధికారులతో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.మునుగోడు నియోజకవర్గ విద్యుత్ సమస్యల పరిష్కారానికి 57కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించిన అనంతరం ఆ నిధుల పనుల తీరుపై చౌటుప్పల్, నల్లగొండ ,దేవరకొండ డివిజన్ అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సమీక్షలో మంజూరైన నిధుల వ్యయం ,పనుల పురోగతిపై క్షణ్ణంగా ఆరా తీశారు. సబ్‌స్టేషన్‌లలో ,గ్రామాలలో ట్రాన్స్ ఫార్మర్ల కెపాసిటీ పెంపు, గృహాలపై ఉన్న విద్యుత్ లైన్‌ల తొలగింపు,రోడ్ల మధ్యలో ఉన్న పోల్స్ తొలగింపు, ఓవర్‌లోడ్ సమస్యలు ,వాటిని ఎలా అధిగమించాలి అనే విషయాలను చర్చించారు.గృహాలలో సౌకర్యాలు పెరిగినందున దరిమిలా గ్రామాలలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ల కెపాసిటీ పెంచాల్సిన అవసరం ,అందుకు అవసరమయ్యే నిధులపై ఆరా తీశారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి ఎటువంటి కరెంటు సమస్యలు ఉన్నాయో పరిశీలించి నివేదికలు సమర్పించాలన్నారు. ఇప్పుడు వచ్చిన నిధులతోపాటు అవసరమైతే మరిన్ని నిధులు తీసుకువచ్చి నియోజకవర్గంలో విద్యుత్ సమస్యలేకుండా చేస్తామని ,వాటికి సంబంధించి అన్ని రకాల నివేదికలను సమర్పించాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల ముఖ్య నాయకులు విద్యుత్ అధికారులతో కలిసి సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.ఈ సమావేశంల ఆయా మండలాలు ,గ్రామాలలో ఉన్న సమస్యలను నాయకులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.వారు చెప్పి సమస్యలను నోట్ చేసుకుని త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను కోరారు.




## బిజెపిని సంస్థాగతంగా పటిష్టం చేయాలి

....కాసాల జనార్ధన్ రెడ్డి



**చండూరు,15నవంబర్,ప్రభాతవార్త:**భారతీయ జనతాపార్టీని సంస్థాగతంగా పటిష్టపరచాలని అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ కాసాల జనార్ధన్‌రెడ్డి అన్నారు.బిజెపి పార్టీ కార్యాలయంలో శుక్రవారం మండల పార్టీ అధ్యక్షులు ముదిగొండ ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన సంస్థాగత ఎన్నికల కార్యశాల కార్యక్రమంలో జనార్ధన్‌రెడ్డి ముఖ్య అతిథి పాల్గొని మాట్లాడుతూ భారతీయ జనతాపార్టీ సాధారణ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేసి క్రియాశీల సభ్యత్వాలు తీసుకోవాలని, పార్టీకి నిబద్ధులైన కార్యకర్తలతో బూత్ కమిటీలు వేయాలని తెలిపారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామాల్లో పార్టీని విజయ తీరాలకు చేర్చాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు పందుల సత్యం గౌడ్,మండల ఉపాధ్యక్షులు జెట్టి యాదయ్య,నలపరాజు యాదగిరి,ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు మాదగోని వెంకన్న,బూత్ అధ్యక్షులు ఆవుల అశోక్ యాదవ్,కటుకూరి రామలింగం,నాయకులు సరికొండ సైదులు,తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికులు తమ వృత్తిని జాగ్రత్తగా సాగించాలి

...బెల్టు షాపుల నిర్మూలనవల్ల గీత కార్మికులకు ఉపాధి

....కాటమయ్య రక్ష కిట్ల పంపిణి కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి



**మునుగోడు,15నవంబర్,ప్రభాతవార్త:** మునుగోడు మండల కేంద్రంలోని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తన వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ వ్యాప్తంగా గౌడ సోదరులకు ప్రొహిబిషన్,ఎక్సైజ్‌శాఖ ,బిసి సంక్షేమశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం గీత కార్మికులకు కాటమయ్య రక్ష కిట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదవశాత్తు తాడిచెట్టునుండి కిందపడిపోకుడా గౌడన్నల రక్షణ కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ కిట్లను పంపిణి చేస్తుందన్నారు. మొదట విడతగా 200కిట్లను వంపిని చేయడం జరిగిందని తెలిపారు.ఇప్పటికే ఈ కిట్లను ఎలా ఉపయోగించాలనే దానికి సంబంధించి శాఖ అధికారులు గీత కార్మికులకు శిక్షణ కల్పించారని అన్నారు.కిట్లలో ఉన్న 6 వస్తువులను తమ రక్షణ కోసం ఎలా ఉపయోగించుకోవాలో మరోసారి డెమో ఇచ్చారు. ప్రకృతినుండి వచ్చే కల్లు ఆరోగ్యానికి చాలా మంచిదని సర్వరోగ నివారిణి అన్నారు. తన సొంత గ్రామంలో తన చిన్ననాటి స్నేహితుడు అంజయ్యగౌడ్ చెట్టుమీదినుండి కిందపడి ప్రమాదానికి గురైన విషయాన్ని గీత కార్మికులతో కలిసి పంచుకున్నారు.బెల్టు షాపుల నిర్మూలన తరువాత కల్లు గీత కార్మికులకు ఉపాధి పెరిగిందని , గీత కార్మికులు చెట్టు ఎక్కే సమయంలో దయచేసి తాగవద్దని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు, పాలకూరి యాదయ్య,జాల వెంకన్న,చెరుకు వెంకన్న, పోలగోని ప్రకాశ్, పట్టణ అధ్యక్షులు ఆరేళ్ల సైదులు,బిసి సంక్షేమశాఖ అధికారులు,ఎక్సైజ్ అధికారులతో పాటు నియోజకవర్గంలోని అన్ని మండలాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మృతురాలి కటుంబానికి ఆర్థిక సహాయం

*చండూరు రూరల్,15నవంబర్,ప్రభాతవార్త:*



మండల పరిధిలోని చామలపల్లి గ్రామంలో మంగళపల్లి మల్లమ్మ శుక్రవారం మరణించగా, విషయం తెలుసుకున్న గ్రామ మాజి సర్పంచ్ ముడిగ ఎర్రన్న వారి కుటుంబాన్ని పరామర్శించి పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం నింపి కుటుంబానికి అన్ని వేళలా అండగా ఉంటానిని చెప్పి 30వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు.వారితోపాటు చామలపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కలకొండ వెంకటయ్య, ఉపాధ్యక్షులు పగిళ్ల అంజయ్య, నేర్లకంటి పాండురయ్య,మంగళపల్లి పెద్ద వెంకటయ్య, మంగళపల్లి దుర్గయ్య, ఆకులపల్లి యాదగిరి, నేర్లకంటి వెంకన్న, సాగర సంగం మాజి ఉపాధ్యక్షుడు మంగళపల్లి యాదగిరి, కాటం రాంబాబు, నేర్లకంటి వెంకటేష్, తదితరులు ఉన్నారు.

# షరుతులు లేకుండా వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

...తూకంలో మోసాలు చేస్తున్న మిల్లర్లపై చర్యలు చేపట్టాలి

....సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బండ శ్రీశైలం



**మునుగోడు,15నవంబర్,ప్రభాతవార్త:** రైతులు ఆరుగాలం పండించిన పంటను అమ్ముకునేందుకు అష్టకష్టాలు పడాల్సిన పరిస్థితి ఏర్పడిందని , రైతు పండించిన ప్రతి గింజను ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బండ శ్రీశైలం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం మండలంలోని సింగారం గ్రామంలో ఎఫ్‌పిఓ ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సిపిఎం మండల కమిటీ సభ్యులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం అమ్ముకునేందుకు వచ్చిన రైతులను తేమ శాతం పేరుతో రోజుల తరబడి కొనుగోలు చేయకుండా ఇబ్బందులకు గురి చేయడం సరికాదని మండిపడ్డారు.రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర రాకపోవడంతో సాగు కోసం చేసిన అప్పులు తీర్చలేక ఆత్మహత్యలు చేసుకునే స్థితికి వస్తుందని అన్నారు.ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో అకాలవర్షానికి ధాన్యం తడుస్తుందేమోనని ఆందోళన చెందుతున్నారన్నారు.కేంద్రాలకు తీసుకవచ్చిన ధాన్యం వర్షాలకు తడిసినా,మొలకెత్తినా మద్దతుధర ఇచ్చి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.అదేవిధంగా తూకంలో మోసాలు చేస్తున్న రైస్ మిల్లులపై చర్యలు తీసుకోవాలని అన్నారు.ఏఎంసి సర్టిఫైడ్ చేసిన కాంటాలతో తూకంవేసిన ధాన్యాన్ని తూకం తక్కువ వచ్చిందని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను,రైతులను రైస్ మిల్లర్లపై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.ఇటీవల సంస్థ ఆధ్వర్యంలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని గత ఏడాది ఓ రైస్ మిల్లుకు దిగుమతి చేయాగా ఒక్క లోడ్‌లోనే 3నుండి 5క్వింటాళ్ల తేడా వచ్చిందని జిల్లా కలెక్టరుకు ,సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా మిల్లుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఇలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు.మిల్లర్ల మోసాలకు రైతులు,నిర్వాహకులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సాగర్ల మల్లేష్,మండల కమిటీ సభ్యులు మిర్యాల భరత్,యాస రాణిశ్రీను,వేముల లింగస్వామి,యాట యాదయ్య,తదితరులు పాల్గొన్నారు.

## టిటిడి బోర్డు డైరెక్టరు నర్సిరెడ్డిని కలిసిన నాయకులు

*రామన్నపేట, నవంబరు15 (ప్రభాతవార్త*

మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు డైరెక్టర్ నన్నూరి నర్సిరెడ్డి శుక్రవారం నకిరెకల్‌లో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న నర్సిరెడ్డిని స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, అభిమానులు అయనను కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ తెలంగాణ రాష్ట్ర నాయకులు రాపోలు నరసింహ, తెలుగు యువత మండల అధ్యక్షులు మీర్జా ఫజల్‌బేగ్, నాయకులు ఆకవరపు సాయి నన్నూరి నర్సిరెడ్డిని పూలగుచ్ఛాన్ని అందించి శాలువాలతో ఘనంగా సన్మానించారు. రానున్న రోజుల్లో నర్సిరెడ్డి ఇంకా ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు.

## కులగణనలో విశ్వబ్రాహ్మణ కులం మాయం

వెంకటేశ్వరాచారి

*రామన్నపేట, నవంబరు15 (ప్రభాతవార్త*

కులగణన ఫార్మెట్‌లో విశ్వబ్రాహ్మణ కులాన్ని బి.సి కమీషనర్ మాయం చేసారని విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కన్నెగంటి వెంకటేశ్వరాచారి ఆరోపించారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కులగణన సర్వే పేరిట విశ్వబ్రాహ్మణ సామాజిక వర్గాన్ని అవమానపరుస్తున్నారని, కుల ప్రస్తావన లేకుండా సర్వే ఫామ్‌లో కేవలం వృత్తులకు కోడులు కేటాయించి వర్గీకరణ చేపట్టడంతో ఈ విషయం స్పష్టంగా తెలుస్తుందన్నారు. కుల ప్రాతిపదికన బి.సి కమీషనర్ బిసి(బి) సీరియల్ నెంబరు 21లో విశ్వబ్రాహ్మణులు చేర్చినటువంటి ప్రభుత్వం కులగణన సర్వేలో మాత్రం విశ్వబ్రాహ్మణ పదం తొలగించడం శోచనీయమని, ప్రభుత్వం వెంటనే సర్వే ఫారంలో వృత్తి నామాలను తొలగించి విశ్వబ్రాహ్మణ లనే పదాన్ని చేర్చి దానికి ఒక కోడును కేటాయించాలని డిమాండ్ చేశారు.

# కేటీఆర్ ని వ్యవహార శైలి మార్చుకో

*నకిరేకల్ ప్రభాతవార్త నవంబర్ 15*

నకిరేకల్ పట్టణంలోని పన్నాలగూడెం ఎమ్మెల్యే క్యాంప్ వద్ద నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం విలేకరుల సమావేశం నిర్వహించారు..ఈ కార్యక్రమంలో బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య, టిపిసిసి మెనీఫెస్టో కమిటీ మెంబర్ చామల శ్రీనివాస్, స్థానిక కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల మాట్లాడుతూ గత రెండు మూడు రోజులుగా కెటిఆర్ మాట్లాడుతున్న తీరు తన వ్యవహారశైలి...తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి కుటుంబ సభ్యులను బద్నాం చేసేవిధంగా...ఉంది పది సంవత్సరాలు మంత్రి గా ఉన్న వ్యక్తి కనీస విలువలను మర్చిపోయారు రీగిళి ని అరెస్టు చేస్తారనీ తానకు తానే రాపించ్చుకుండు...ఇంతకంటే దౌర్భాగ్యం ఏముంటుంది...!! కొడంగల్, పరిగి, వికారాబాద్ నియోజకవర్గాలు గత ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదు ఆ ప్రాంతాల్లో ఉన్న నిరుద్యోగ యువత ఉపాధి అవకాశాలు కల్పించాలని, అక్కడ భూముల రెట్లు పెంచి ఆ జిల్లాను అభివృద్ధి చేసుకోవాలని ముఖ్యమంత్రి గారి ఉద్దేశం కెటిఆర్ సురేశ్ అనే వ్యక్తిని, మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి కి సూచనలు ఇచ్చి కలెక్టర్ మీద దాడి చేపించిందే కాకుండా తిరిగి దొంగే దొంగ అన్నట్టు ప్రచారం చేసుకుంటుడు కేటిఆర్ మీ హయంలో భూనిర్వాసితుల గోసలు కోకొల్లలు కొందరు గజ్వేల్ లో కిరోసిన్ పోసుకొని అడ్డుకున్న వదల్లేదు.



మల్లన్న సాగర్ కొండపోచమ్మ నిర్వాసితులకు భూసేకరణ లో నష్ట పరిహారం ఇవ్వలేదు మీ పాలనలో జరిగిన అరాచకం ప్రజలకు తెలియదా. ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పాటుపడుతుంటే నువ్వు కుట్ర పురితమైన ఆలోచన చేస్తున్నావు కేటీఆర్ ఇది తగదు?దాడి చేసిన మీ కార్యకర్తలను బహిష్కరించండి, అధికారులను క్షమించమని ఆడగండి ఆధారాలను పరిశిలించి దాడి చేసిన వారి పైన కరిన మైన చర్యలు ప్రభుత్వం తీసుకుంటుంది కెటిఆర్ చెప్పే అబద్ధాలు ఎవరు నమ్మకండి. ఆయనవి అన్ని లల్లాయి ముచ్చట్లే,, తెలంగాణ సమాజం చైత్యనం ఐన సమాజం.. ప్రభుత్వం వచ్చి 11 నెలలు ఐనా ఎక్కడ కూడ కక్ష సాధింపు చర్యలు లేవు..




## సతీసమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన నకిరేకల్ ఎమ్మెల్యే వీరేశం

*నకిరేకల్ ప్రభాతవార్త నవంబర్ 15*



కార్తీక పౌర్ణమి సందర్భంగా నకిరేకల్ పట్టణంలోని శివాలయంలో స్వామి వారిని సతీసమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

## తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

మరియు తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్ శ్రీ నన్నూరి నర్సిరెడ్డి గారి కి సన్మానం



**నకిరేకల్ ప్రభాతవార్త నవంబర్ 15** ఈరోజు నకిరేకల్ మేయిన్ సెంటర్ యందు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఏర్పాటు చేయనైనది ఈరోజు జరిగిన ఈకార్యక్రమానికి మకఖ్యఅతథిదులు తిరుపతి తిరుమల దేవస్థానం బోర్డు మెంబర్ మరియు తెలుగుదేశం పార్టీ జాతీయ అదికార ప్రతిని శ్రీ నన్నూరి నర్సిరెడ్డి గారు పాల్గొని వారుమాట్లాడుతూ గ్రామ గ్రామాన సబ్యత్వాలుచేయాలనివారన్నారు, అదేవిధంగా నేను పార్టీ కిచేసిన సేవకు ఆబగవంతుని దయవలని నాకు చంద్రబాబు నాయుడు గారు నాకీపదవిరావటం నాజన్మదన్యమైనదని వారన్నారు, అదేవిధంగా రాష్ట్ర సీనియర్ నాయకులు భువనగిరి పార్లమెంటు కమిటీ కన్వీనర్ శ్రీ కుందారపు క్రృష్ణా చారి గారు మాట్లాడుతు 100/రూపాయల సభ్యత్వం కు 500000) అయిదు లక్షల ప్రమాద భీమా ఉన్నందున అందరు తీసుకోవాలన్నారు, అదేవిధంగా ఈకార్యక్రమంలో నల్లగొండ పార్లమెంటు హడ్ హక్ కమిటీ కన్వీనర్ శ్రీ కసిరెడ్డి శేఖర్ రెడ్డి గారు ,సభాధ్యక్షులు నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జి మాజి ఇన్చార్జి శ్రీ యాతాకుల అంజయ్యగారు, రాష్ట్ర మాజీ కార్యదర్శి శ్రీ రాపోలు నర్సింహ్మా గారు, భువనగిరి పార్లమెంటు కమిటీ మాజి ప్రధాన కార్యదర్శి హడ్ హక్ కమిటీ సభ్యులు శ్రీ నూకల శ్రీధర్ రెడ్డి గారి, భువనగిరి పార్లమెంటు కమిటీ మాజి అధికార ప్రతినిధి హడ్ హక్ కమిటీ సభ్యులు శ్రీ నక్కారాంభనేష్ ముదిరాజ్ గారు, భువనగిరి పార్లమెంటు కమిటీ మాజి కార్యదర్శి శ్రీ లింగాల యాదయ్య గారు, రాష్ట్ర యస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి శ్రీ గద్దపాటి వెంకటేశ్వర్లుగారు, రాష్ట్ర బీసీ సెల్ మాజి కార్యదర్శి శ్రీ దోమ్మాటి సైదులు గారు, నకిరేకల్ మండల మాజి అద్యక్షులు మంగలి పెల్లి గ్రామ మాజీ సర్పంచ్ శ్రీ అంతటి రాములు గౌడ్ గారు, నకిరేకల్ పట్టణ మాజి అద్యక్షులు శ్రీ పసుపు లేటి క్రృష్ణా రెడ్డి గారు నకిరేకల్ మండల మాజి ప్రధాన కార్యదర్శి శ్రీ నకిరేకంటి సతీష్ కుమార్ గారు,రామన్నపేట యువనాయకులు యం,ఏ పజల్ గారు, చిట్యాల మండల పార్టీ మాజీ అధ్యక్షులు శ్రీ కొంపెల్లి అశోక్ గారు, కట్టంగూరు మండల పార్టీ మాజీ అధ్యక్షుడు శ్రీ బూరుగు తిరుమలేష్ గారు,కేతెపల్లిమండలపార్ట మాజి అద్యక్షులు శ్రీ దోనాల వెంకటరెడ్డి గారు, కట్టంగూరు మండల మాజి ప్రధాన కార్యదర్శి శ్రీ పాద నంద కుమార్ గారు,శ్రీ చింత లక్ష్మణ్ గారు,గాదగోని ఏడుకొండలు మాజి నకిరేకల్ ఉపాధ్యక్షుడు, తదితరులు పాల్గొన్నారు

## అన్ని పోలింగ్ బూతులలో సంస్థాగత ఎన్నికలు

*నార్కట్‌పల్లి, నవంబర్ 15 ప్రభాతవార్త*



మండలంలోని అన్ని పోలింగ్ బూతులలో సంస్థాగత ఎన్నికలను నిర్వహించాలని భారతీయ జనతాపార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ నకిరేకంటి మొగిలయ్య, జిల్లా కార్యదర్శి మండల సభ్యత్వ ఇంచార్జ్ తాటిపాముల శివకృష్ణలు సూచించారు. శుక్రవారం మండల పార్టీ అధ్యక్షుడుకొరివి శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల సమావేశానికి వారు ముఖ్య అతిధులుగా పాల్గొని మాట్లాడారు. ఇప్పటివరకు మండలంలో 10000 సభ్యత్వాలు పూర్తి కాగా మొత్తం 15000 సభ్యత్వాలు లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయ్యాలని, అదే విధంగా అర్హత సాధించిన అన్ని బూతులలో బూత్ కమిటి ఎన్నికలు నిర్వహించాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలోని ప్రతి గ్రామ పంచాయి తీలో బిజెపి జెండా ఎగరవేయాలని అందుకు ముందుగా బూత్ కమిటి ఎన్నికలు నిర్వహించాలని అన్నారు. కార్యక్రమంలో మండల సభ్యత్వ ప్రముఖ్ మేడబోయిన శ్రీనివాస్, మండల సహప్రముఖ్ ఓబిసి జిల్లా ఉపాధ్యక్షుడు మునుకుంట్ల గణేష్, కిసాన్ మోర్చా కార్యదర్శి మల్లెబోయిన రమేష్, కార్యవర్గ సభ్యులు బండ మధుకర్ రెడ్డి, జిల్లా నాయకులు నడింపల్లి శ్రవణ్ కుమార్, అక్కెనపల్లి సత్తయ్య, మండల నాయకులు బెక్కంటి గణేష్, రూపాని సత్తయ్య, పాలకూరి రమేష్, పానుగుల్ల శివ, యాట చంద్రశేఖర్, రావుల తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

## గౌడ జాతి మూలపురుషుడు కౌండిన్య మహర్షి

గౌడసంఘం అధ్యక్షుడు బొడిగె అంజయ్య గౌడ్

**చిట్యాల రూరల్, నవంబర్ 15, ప్రభాతవార్త :** కార్తీక పౌర్ణమి రోజున జన్మించిన కౌండిన్య మహర్షి గౌడ జాతికి మూలపురుషుడు అని కల్లుగీత కార్మిక పారిశ్రామిక సహకార సంఘం గౌడ సంఘం గుండ్రాంపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు బొడిగె అంజయ్య గౌడ్ పేర్కొన్నారు. చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ కౌండిన్య మహర్షి జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కౌండిన్య మహర్షి చిత్రపటానికి ఆయన తమ సంఘం నాయకులతో కలిసి పూలమాలవేసి అంజలి ఘటించారు. తొలుత శ్రీకంఠమహేశ్వర స్వామిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలు, భయంకరమైన వినాశకరమైన విపత్తులు వచ్చినప్పుడు మానవ, దేవ, వృక్ష వినాశనం నుంచి ప్రజల్ని కాపాడేందుకు అవతరించిన పరమేశ్వర వరప్రసాది కౌండిన్య మహర్షి అని కొనియాడారు. గౌడ జాతి ఆవిర్భవానికి మూల పురుషుడు, గౌడ గోత్రధారి నేటికీ ఏకకుల గోత్రనామదేయంతో ప్రపంచవ్యాప్తంగా గౌడ జాతి పిలువబడుతుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆసంఘం ఉపాధ్యక్షుడు మారగోని యాదయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి బొడిగె రవీందర్ గౌడ్, డైరెక్టర్లు చెరుకు రామలింగం, నమ్ముల కిష్టయ్య, బత్తుల కన్నయ్య, గోపగోని అచ్చయ్య, బొడిగె వెంకటేశం, అంతటి శివలింగం, మాజీ అధ్యక్షుడు



బొడిగె బక్కశెట్టి సభ్యులు కొయగూర నరసింహ, నమ్ముల విజయ్ కుమార్, బొడిగె బాలరాజు, బొడిగె ప్రభాకర్, బత్తుల నర్సింహా, కొయగూర బుగ్గయ్య, యాదయ్య, గోపగోని నర్సింహా, మిద్దెల రామచంద్రం, పంతంగి వెంకటేశం, గోపగోని రామదాసు, చెరుకు ప్రవీణ్, గోపగోని అంజయ్య, నార్సింగ్ వెంకటేశం, అనంతుల నరసింహ, బత్తుల సైదులు, నమ్ముల కిరణ్, నార్సింగ్ శ్రీనివాస్, బొడిగె లింగస్వామి, సతీష్, బొడిగె శివ, మిద్దెల మధు, కొయగూర రఘు, చెరుకు వెంకటేష్, బొడిగె సాయికుమార్, కొయగూర నరేష్, పంతంగి పవన్, మారుపాక దినేష్, చెరుకు సాయి తదితరులు పాల్గొన్నారు.



## వేద పండితులకు దీపదానం

**నార్కట్‌పల్లి, నవంబర్ 15 ప్రభాతవార్త** పవిత్ర కార్తీక మాసం సందర్భంగా వేద పండితులకు దీపదానం కార్యక్రమాలను మండలంలోని అన్ని దేవా లయాలలో కూడా భక్తులు ఆచరిస్తున్నారు. కార్య క్రమంలో భాగంగా పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు ఇడుకుళ్ళ భిక్షపతి దంపతులు శుక్రవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా వేద పండితులు గుండెపూడి జానకిరామశర్మ కు కార్తీక దీపదానం చేశారు. ఈ సందర్భంగా వేద పండితులు మాట్లాడుతూ కార్తీక మాసంలో దీపానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని, ప్రతి ఒక్కరూ కనీసం కార్తీక మాసంలో అయినా దీపాన్ని వెలిగించి సంవత్సరకాలం మొత్తం దీపం వెలిగించిన ఫలితాన్ని పొందవచ్చని, వేద పండితులకు దీపదానం చేయడం వల్ల అన్ని రకముల దోషాలను నివారించుకోవచ్చని అన్నారు.



# నేడే విశ్రాంత ఐఏఎస్ అధికారి భూసాని వెంకటేశ్వరరావు నల్గొండ జిల్లా రాక

*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త నవంబర్ 15*

రాష్ట్రంలో స్థానిక సంస్థల వారిగా కల్పించాల్సిన అవసరమైన రిజర్వేషన్ల దామాషాను పేర్కొనే విషయమై ఉమ్మడి నల్గొండ జిల్లాలోని బీసీ కుల సంఘాలు, ఇతర కుల సంఘాలు, ప్రజలు,సంస్థలు తదితరుల నుండి వ్యక్తిగత అభ్యర్థనలు, సమర్పణలు ,సలహాలు, ఆక్షేపణల స్వీకరణ, ప్రజాభిప్రాయ సేకరణ కు శనివారం డెడికేషన్ కమీషన్ నల్గొండ జిల్లాకు రానున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు. డెడికేషన్ కమిషన్ చైర్మన్, విశ్రాంత ఐఎఎస్ అధికారి భూసాని వెంకటేశ్వరరావు , సెక్రటరీ బి .సైదులు,ఐఎఫ్ఎస్ లు 16 న ఉదయం 11:30 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నల్గొండ, యాదాద్రి భువనగిరి, సూర్యాపేట జిల్లాలకు చెందిన బీసీ కుల సంఘాలు, ఇతర కుల సంఘాలు, ప్రజలు,సంస్థలు తదితరుల నుండి స్థానిక సంస్థల వారిగా కల్పించాల్సిన అవసరమైన రిజర్వేషన్ల దామాషాను పేర్కొనే విషయమై వ్యక్తిగత అభ్యర్థనలు, సమర్పణలు ,సలహాలు, ఆక్షేపణలను స్వీకరించడం ద్వారా ప్రజాభిప్రాయాన్ని సేకరిస్తారని తెలిపారు.అందువల్ల ఆయా కుల స్థితి గతులపై డెడికేషన్ కమిషన్ కు ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన ఆసక్తి ఉన్న వ్యక్తులు, నమోదిత మరియు నమోదు కానీ ఆర్గనైజేషన్లు, కుల సంఘాలు వారి వాదనలకు మద్దతుగా వారి వద్ద ఉన్న సమాచారం, మెటీరియల్ మరియు ఇతర సాక్ష్యాలతో సహా స్థానిక సంస్థల వారిగా కల్పించాల్సిన అవసరమైన రిజర్వేషన్లను పేర్కొనే విషయమై సలహాలు ,సూచనలు ఆక్షేపణలు, అభ్యర్థనలు, డెడికేషన్ కమిషన్ ముందు హాజరై వారి అభిప్రాయాలను సమర్పించవచ్చని ఆమె తెలిపారు. ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన బీసీ కుల సంఘాలు, ఇతర కుల సంఘాలు, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు

# ఛాయా సోమేశ్వర ఆలయంలో ఘనంగా జ్వాల తోరణం

### ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ గంట్ల అనంతరెడ్డి.

**నల్గొండ నవంబర్ 15 ప్రభాత వార్త**





నల్గొండ పట్టణంలోని పానగల్ లో గల ఛాయా సోమేశ్వర ఆలయంలో కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని శుక్రవారం సాయంత్రం జ్వాలా తోరణం ఘనంగా నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కమిటీ మరియు రుద్రసేన ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని శాఖల సమన్వయం తో కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు. ఉదయం నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి నిరంతరాయంగా అభిషేకాలు నిర్వహించారు. జ్వాలతోరణాన్ని గౌరవ కలెక్టర్ శ్రీమతి ఇలా త్రిపాఠి గారు, నల్గొండ జిల్లా మెజిస్ట్రేట్ నాగరాజు గారు, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి గారు జ్వాలా తోరణాన్ని వెలిగించి ప్రారంభించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ గంట్ల అనంత రెడ్డి మాట్లాడుతూ కార్తీక పౌర్ణమి రోజున జ్వాలా తోరణాన్ని నిర్వహిస్తారని జ్వాల తోరణం దర్శించుకోవడం వలన మానవులకు పునర్జన్మ ఉండదని మరియు సకల పాపాలు నశిస్తాయని మనకు పురాణాలు తెలియజేస్తున్నాయని తెలిపారు. భక్తులు కోనేటి దగ్గర దీపాలు వెలిగించారు. ఈ కార్యక్రమంలో గౌరవ కలెక్టర్ శ్రీమతి ఇలా త్రిపాటి గారు, జిల్లా జడ్జ్ నాగరాజు గారు, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి గారు ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ గంట్ల అనంతరెడ్డి, ఆలయ ఈవో రాపోలు బాలకృష్ణ, ఇన్స్పెక్టర్ బి. సుమతి, శ్రీనివాస్ శర్మ, గుండగోని శ్రీదేవి సోమశేఖర్, హరిబాబు, కాసర్ల శేఖర్ రెడ్డి, ధారా వెంకట్, చింతల వెంకటరెడ్డి, గంట్ల భరత్ రెడ్డి, ఆలయ అర్చకులు జంగం ఉదయ్ కుమార్, జంగం అజయ్ కుమార్ మరియు పురాతన దేవాలయాల సేవ ట్రస్టు సభ్యులు,రుద్రసేన సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా నాథూరామ్ గాడ్సే వర్థంతి వేడుకలు

*చింతపల్లి,15నవంబర్,ప్రభాతవార్త:*



స్వాతంత్రం వచ్చిన తరువాత తొలిసారి ఉరికొయ్యలను ముద్దాడిన గొప్ప దేశభక్తుడు నాథూరామ్ గాడ్సే వర్థంతి వేడుకలను చింతపల్లి మండల కేంద్రంలోని నాథూరామ్ గాడ్సే అభిమాన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన అభిమానులు మాట్లాడుతూ గాడ్సే గొప్ప స్వాతంత్ర్య ఉద్యమకారుడు ,గొప్ప దేశభక్తుడు అని, మహాత్మాగాంధీ అడుగుజాడల్లో నడిచి అభిమానించిన వ్యక్తి కానీ అహింసామార్గం ఒక బూటకం అని గ్రహించిన గాడ్సే మహాత్మాగాంధీని హత్య చేయడం జరిగిందని అన్నారు.గాడ్సే మహాత్మా గాంధీ ఎంచుకున్న అహింస పద్ధతి కారణంగానే దేశంలో ఎక్కువమంది చనిపోవడం జరిగిందని ,1919 ఏప్రిల్ 13న జలియన్‌వాలాబాగ్ ఉదంత సంఘటన కొన్ని వేల మంది మరణించడం జరిగిందని ,దేశ ప్రజలు హింసకు గురి అవుతున్నా గాంధీనుండి ఎలాంటి స్పందన రాలేదని, హత్మాగాంధీ భారత దేశంలో బ్రతికి ఉండే అర్హతలేదని అతనితో దేశానికి ,దేశంలోని హిందువులకు పెనుప్రమాదం ఉందని భావించి హత్య చేయడం జరిగిందని నాథూరామ్ గాడ్సే మరణవాగ్మూలంలో ఇట్టి విషయాలను పొందుపరచ బడ్డాయన్నారు.ఈ కార్యక్రమంలో ఉప్పల యాదయ్య,శివర్ల రమేష్ యాదవ్,వెన్నం శేఖర్,శ్రీనివాస్‌రెడ్డి,రమణ,బొడ్డు మహేష్,గజ్జ అభినవ్,కుందేళ్ళ శ్రీశైలం,ప్రదీప్‌కుమార్,రాపర్తి సతీష్,పాలకుర్ల రాజు,వినోద్ ,ఏళ్లంకి శ్రీనివాస్,మేకల నరసింహ,యాచారపు అంజిఙ, శ్రవణ్, చింటూ, రాధాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాముల అన్నదానానికి 10 క్వింటాళ్ల బియ్యం వితరణ

### మాజీ పిఎసిఎస్ చైర్మన్ నూక సైదులుకు సన్మానం

*కట్టంగూర్, నవంబర్ 15, ప్రభాతవార్త*



కట్టంగూరు మండల కేంద్రంలోని శ్రీ సాయి మణికంఠ దేవాలయంలో మండల మహా కలశ స్థాపన పూజా కార్యక్రమం కార్తీక పౌర్ణమి పర్వదినమైన శుక్రవారం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా గణపతి హోమం నిర్వ హించి అనంతరం మహా కలశానికి పూజలు నిర్వహించి అయ్యప్ప గర్భాలయంలో ప్రతిష్టించారు. నేటి నుండి ఆలయంలో అయ్యప్ప దీక్షా స్వాములకు 41 రోజులపాటు ప్రతిరోజు మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరుగనుంది. ఈ అన్నదాన కార్యక్రమానికి గత కొన్నేళ్లుగా ప్రతి ఏటా 10 క్వింటాళ్ల బియ్యాన్ని వితరణ చేస్తున్న కట్టంగూర్ తాజా మాజీ సింగిల్ విండో చైర్మన్ నూక సైదులుఈ ఏడాది కూడా అదేవిధంగా బియ్యాన్ని అందిస్తాన పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రకటించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ జెల్లా ముత్తిలింగయ్య తో పాటు ఆలయ కమిటీ అధ్యక్షుడు పోగుల నరసింహ, ఆలయ పూజారి కొట్టూరు సత్యనారాయణ శర్మ, గురు స్వామి పూల స్వామి తదితరులు సైదులుతోపాటు పలువురు దాతలను ఘనంగా సత్కరించారు.

### కొండమల్లేపల్లి లో ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

**కొండమల్లేపల్లి నవంబర్ 15**

**ప్రభాతవార్త:**కొండమల్లేపల్లి మండల కేంద్రంలోనిశ్రీ సీతారామచంద్ర మోళీశ్వర దేవాలయంలో శుక్ర వారం కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.ఆలయానికి వేకువజాము నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి పుణ్యస్నానాలు చేసి పూజలు నిర్వహించారు. ఆలయం లోని శివుడి విగ్రహం వద్ద భక్తులు పూజలు నిర్వహించారు. శివ నామస్మరణతో ఆలయం మార్మోగింది.

నల్లగొండ




### గ్రూప్ 3 పరీక్షల స్ట్రాంగ్ రూమ్ వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలి


జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి .



**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త నవంబర్ 15** ఈ మేరకు శుక్రవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎన్ .జి. కళాశాలలో ఏర్పాటుచేసిన గ్రూప్ 3 పరీక్షల స్ట్రాంగ్ రూమును పరిశీలించారు. పరీక్షలకు సంబంధించిన మెటీరియల్ ,కాన్ఫిడెన్షియల్ మెటీరియల్ భద్రతపై ఆర్ సి ఓ లు, చీఫ్ సూపరింటెండెంట్ లకు సూచనలు చేశారు. చీఫ్ సూపరింటెండెంట్లు పరీక్షల నిర్వహణ విషయమై ఇన్విజిలేటర్లకు శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు .ఆదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్, ఆర్ డి ఓ అశోక్ రెడ్డి, నల్గొండ డి.ఎస్.పి శివరామిరెడ్డి, తహసిల్దార్ శ్రీనివాస్, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

### వేణుగోపాలుని సన్నిధిలో విదేశీయుల ప్రత్యేక పూజలు

*నార్కట్‌పల్లి, నవంబర్ 15 ప్రభాతవార్త*



రష్యాకు చెందిన ప్రముఖ స్టీల్ అండ్ మైనింగ్ ఇండస్ట్రీ సెవెర్‌స్టల్ కంపెనీ ఎగ్జిక్యూటివ్‌లు శుక్రవారం మండలంలోని గోపాలయపల్లి గ్రామంలో కొలువుదీరిన శ్రీశ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవాలయాన్ని సందర్శించి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు, సామూహిక సత్యనారాయణస్వామి వ్రతములను కూడా చూసి ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఆలయ సందర్శన తమకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని వారు పేర్కొన్నట్లు ఆలయ వ్యవస్థాపకులు కోమటిరెడ్డి మోహన్ రెడ్డి తెలిపారు.వారికి వేద పండితులు వేదాశీస్సులను అందించారు.

### ప్రజలకు నాణ్యమైన సేవలను అందించాలి

**నార్కట్‌పల్లి, నవంబర్ 15**



**ప్రభాతవార్త** ప్రజలకు నాణ్యమైన సేవలను అందించి వారి రుగ్మతలకు కారణమైన వివరాలను అందించి సరైన వైద్యానికి సహకరించాలని అక్కెనపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు శిరబోయిన రాజు యాదవ్ అన్నారు.శుక్రవారం గ్రామానికి చెందిన కురుమేటి నవీన్ ఏర్పాటు చేసిన అమ్మనాన్న క్లినికల్ ల్యాబోరేటరీని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధితో ముందుకు సాగాలని అన్నారు.ల్యాబ్ నిర్వాహకుడిని అభినందించారు.కార్యక్రమంలో కురుమేటి నవీన్, దొంగల గట్టు ధనుంజయ గౌడ్, సత్యనారాయణ, శివ కుమార్, నాగరాజు, గణేష్, శ్రీమన్నారాయణ, సైదులు, సత్యం, సాయి, శివ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పోరాటాలను బలపరచండి:సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు

**బీబీనగర్ నవంబర్ 15 ప్రభాతవార్త:**

ఎర్ర జెండాను ఆదరించి, ప్రజా పోరాటాలను బలపరిచి సిపిఎం నిర్వహిస్తున్న ఉద్యమాలకు విరివిగా విరాళాలు ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా పిలుపునిచ్చారు. శుక్రవారం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం జిల్లా మూడవ మహాసభల సందర్భంగా జిల్లా కమిటీ పిలుపులో భాగంగా ఈనెల 15 నుండి డిసెంబర్ 5 వరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఇంటింటికి సిపిఎం కార్యక్రమంలో భాగంగా బీబీనగర్ పట్టణంలో ఇల్లులకు తిరిగి సమస్యలను అధ్యయనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం పోరాడుతున్న సిపిఎం డిసెంబర్ 15, 16, 17 తేదీలలో చౌటుప్పల్ పట్టణంలో జిల్లా 3వ మహాసభలు నిర్వహిస్తున్నామని ఈ మహాసభల జయప్రదం కోసం, ప్రజా పోరాటాల నిర్వహణ కోసం ప్రజలందరూ ఆదరించాలని అన్నారు. జిల్లా ఏర్పడి 8 ఏళ్లు గడిచిన ప్రజా సమస్యలు పరిష్కారం నోచుకోలేదని అన్నారు. వ్యవసాయమే జీవనాధారమైన చిన్న, సన్న కారు, మధ్యతరగతి రైతాంగంకు సరైన సాగునీటి వసతి లేక సతమతమవుతు వందలాది ఎకరాల భూములు బిల్లుగా మారిపోయాయని ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికైనా పాలకులు పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసి జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. మూసి జల కాలుష్యాన్ని నివారించడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారని మాటలు తప్ప చేతలు లేవని ఇప్పటికైనా ఈ ప్రభుత్వం మూసి జల కాలుష్యాన్ని నివారించి ప్రత్యమ్నయంగా గోదావరి జలాలు అందించాలని కోరారు. జిల్లాలో నెలకొల్పిన ఎయిమ్స్ వైద్య సంస్థ పూర్తిస్థాయి వైద్యాన్ని అందించలేకపోతుందని ఇప్పటికైనా ప్రభుత్వం బీబీనగర్ లో ఉన్న ఎయిమ్స్ కు తగిన నిధులు కేటాయించి అన్ని రకాల వైద్యం అందించాలని సూచించారు. రానున్న కాలంలో సిపిఎం ఆధ్వర్యంలో జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం మరిన్ని పోరాటాలు నిర్వహించడానికి ఉద్యమాలు రూపొందిస్తున్నామని ఈ ఉద్యమాలలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కొమటిరెడ్డి చంద్రారెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి వవల్దాసు సతీష్ కుమార్, మండల కమిటీ సభ్యులు మంద కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# షిరిడి సాయిబాబా ఆలయంలో సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు

**గుండాల నవంబర్ 15 ప్రభాతవార్త.**

మండల కేంద్రంలోని షిరిడి సాయిబాబా ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా శుక్రవారం సాయిబాబా భక్తులు ఆలయ కమిటీ ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా వేద పండితులు శ్రీనివాస్ శర్మ చే శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సత్యనారాయణ స్వామి వ్రతాల్లో కూర్చొని ప్రత్యేక పూజలునిర్వహించి తమ భక్తి భావాలు చాటుకున్నారు. ఇందులో భాగంగా ఆలయంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు .కార్తీక పౌర్ణమి సందర్భంగా రామారం, మాసాన్ పల్లి ,నూనె గూడెం, గుండాల మోత్కూర్ ,గంగాపురం తదితరులు గ్రామాల నుండి వచ్చిన భక్తులు సాయిబాబా ఆలయంలో జరిగిన కార్యక్రమానికి హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు .ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ జై. కృష్ణయ్య ,నాన్ ద్రే సిద్ధారెడ్డి , ఆవుల సురేందర్ ,సూద గాని రామచంద్రు ,పొడిచేటి వెంకన్న, నరసింహారెడ్డి ,శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు



# కార్తీక పౌర్ణమి పర్వదినాన తాజ్ పూర్ లో ప్రత్యేక పూజలు

## .. పూజలో పాల్గొన్న పలువురు నాయకులు

**భువనగిరి రూరల్ నవంబర్ 15 ప్రభాతవార్త :**

కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా శుక్రవారం భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో గల శ్రీ శ్రీ శ్రీ త్రిలింగేశ్వర స్వామి దేవాలయంలో, శివాలయంలో మాజీ సర్పంచ్ బొమ్మరపు సురేష్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.పూజా కార్యక్రమానికి ముఖ్యఅతిలుగా ఆలేరు మాజీ శాసనసభ్యులు గోంగిడి సునీతా మహేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, ఆలేరుమాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ , పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ క్యామ మల్లేష్ , దూడిమెట్ల బాల్రాజ్ యాదవ్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నలు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. తాజ్ పూర్ లో తూర్పు నుండి పడమటి కి ప్రవహిస్తున్న నది ఉండడం ప్రత్యేకత సంతరించుకోగా ఈ నది జలాలతో స్నానాలు చేసి ప్రతి సంవత్సరం కార్తీక పౌర్ణమి రోజున పరమశివునికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లయితే శివయ్య ఆశీస్సులతో వర్షాలు కురిసి పాడి పంటలు బాగా పండి రైతులు, ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉంటారనే నమ్మకంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సుబ్బూరు బీరు మల్లయ్య, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, నీల ఓంప్రకాష్ గౌడ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి, మాజీ ఎంపీపీ అతికం లక్ష్మీనారాయణ, అనంతరం మాజీ సర్పంచ్ చిందం మల్లికార్జున్, మాజీ ఎంపీటీసీ కంచి మల్లయ్య, ఓరుగంటి రమేష్ గౌడ్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు కూతాడి సురేష్,దండబోయిన బాలరాజుయాదవ్ జనగాం మహేష్, జి.శ్రీశైలం, నాగారం నరేష్, కట్కూరి నరేష్ గౌడ్, ప్రేమ్,గ్రామ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు..



# శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి వేడుకలు.

**మోత్కూర్ నవంబర్ 15 ప్రభాతవార్త**

మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలో శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి పౌర్ణమి శుక్రవారం రోజు ఆలయ ప్రాంగణంలో ఉదయం నాలుగు గంటల నుండి మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ ప్రాంగణంలో పౌర్ణమి పర్వదినం రోజున కార్తీక ప్రమిదలు వెలిగిస్తూ ఆలయ ప్రాంగణమంతా మహిళలతో సందడిగా నెలకొంది తెల్లవారుజామున నుండి మొదలైన ప్రమిదల వెలుతురు అర్ధరాత్రి వరకు ప్రమిదలు వెలిగిస్తూనే ఆలయంలో అభిషేకాలు అర్చనలు నిర్విరామంగా కొనసాగాయి దేవస్థాన కమిటీ అధ్యక్షులు గుండగోని రామచంద్ర గౌడ్ బయ్యని రాజు ఉయ్యాల అంజయ్య బుర్ర యాదయ్య కోమటి మచ్చ గిరి ప్రాంగణంలో భక్తులకు సౌకర్యాలు కల్పిస్తూ ఏర్పాట్లను పర్యవేక్షించారు ఆలయ ప్రాంగణంలో ఓంకారం త్రిశూలం పూలతో కండ్లకు అద్దే విధంగా అలంకరించారు పూలతో అలంకరించిన ఈ ఆకారాలను భక్తులకు విపరీతంగా ఆకట్టుకున్నాయి యాదాద్రి భువనగిరి జిల్లాలోని జీడి కంటిలో పున్నమి సందర్భంగా శ్రీ రాముల వారి కళ్యాణం నిర్వహిస్తారు శ్రీ రాములవారు మోత్కూరు రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం నుండే జామ చెట్ల బావి రామునిబండ నుండి బయలుదేరి జీడి కంటిలో వెలిశాడని భక్తుల నమ్మకం ఈ ప్రాంతం నుండి భక్తులు శ్రీ రామలింగేశ్వర స్వామిని దర్శించుకుని రాత్రికి జీడిగంటి పున్నాన్ని దర్శించుకుంటారు ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యులు ఘనగాని నరసింహ పూజారులు రామలింగం భక్తులు కోమటి జనార్ధన్ తొట్ల యాదయ్య దబ్బటి రమేష్ సుధా గాని కిష్టయ్య బీసీ యాదగిరి తదితరులు పాల్గొన్నారు






# అంజయ్య కుటుంబానికి న్యాయం చేయాలని రాస్తారోకో

**అడ్డగూడూరు,నవంబర్ 15 ప్రభాతవార్త:**

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కమ్మంపాటి అంజయ్య కుటుంబానికి న్యాయం చేయాలని ఆయన మృతదేహంతో శుక్రవారం చిర్రగూడూరు స్టేజి వద్ద బంధువులు,గ్రామస్తులు మృతదేహంతో రాస్తారోకో నిర్వహించారు. గురువారం రాత్రి అంజయ్య బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి వస్తుండగా చిర్రగూడూరు సమీపంలో తొర్రూర్ వలిగొండ జాతీయ రహదారి పనుల్లో భాగంగా రోడ్డుకు అడ్డంగా రోడ్ రోలర్ ను ఏర్పాటు చేసి నిల్చున్న డ్రైవర్ ను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో తలకు బలమైన గాయాలయి అంజయ్య అక్కడికక్కడే మరణించారు. శవపరీక్ష నిర్వహించి మృతదేహాన్ని చిర్రగూడూరుకు తీసుకువచ్చారు. ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయకుండా గుత్తేదారుడు నిర్లక్ష్యం వ్యవహరించారని మృతుని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు న్యాయం చేయాలని సుమారు రెండు గంటల పాటు రాస్తారోకో నిర్వహించడంతో వాహనాల రాకపోకలు స్తంభించాయి. మృతి చెందిన కుటుంబానికి న్యాయం చేయాల్సిన పోలీసులు కాంట్రాక్టర్ కు అండగా నిలుస్తున్నారని ఆరోపించారు. దీంతో పోలీసులు గుత్తేదారుడుతో చరవాణిలో చర్చలు సాగించారు. రూ.20 లక్షలు చెల్లించాలని మృతుడి తరపు బంధువులు డిమాండ్ చేశారు. చివరికి రూ.1లక్షలకు ఒప్పందం కుదరడంతో ఆందోళనను విరమించారు.



# ఘనంగా జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు భువనగిరి రూరల్

**నవంబర్ 15 ప్రభాతవార్త :**

భువనగిరి జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో శుక్రవారం 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించారు. గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎన్ సుదీర్ అధ్యక్షతన పుస్తక ప్రదర్శన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా టీజేఏసీ జిల్లా అధ్యక్షులు మందడి ఉపేందర్ రెడ్డి, గ్రంథాలయ మాజీ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్ పాల్గొని సరస్వతి చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు.అనంతరం సమావేశానికి విచ్చేసిన ముఖ్య అతిథులకు శాలువాలతో సన్మానించి మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలోపట్టణ అధ్యక్షుడు ఏవీ కిరణ్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఏ ఆంజనేయులు, పెన్షనర్స్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కోమటిరెడ్డి మోహన్ రెడ్డి, ఆర్ ఆనందం, రిటైర్డ్ ఉపాధ్యాయులు బి జ్ఞానేశ్వర్, చంద్రయ్య, మాటూరి బాలేశ్వర్, గ్రంథాలయ ఉద్యోగులు, పాఠకులు పాల్గొన్నారు.





## ధాన్యం కొనుగోళ్లపై కెటిఆర్‌తో చింతరెడ్డి భేటి

*మిర్యాలగూడ, నవంబర్ 15 ప్రభాతవార్త*

నాగార్జునసాగర్ ఆయకట్టు ఆయకట్టేతర ప్రాంతాల్లో ప్రస్తుత వానాకాలం సీజన్‌లో సాగు చేస్తున్న సన్న రకం ధాన్యానికి ప్రభుత్వ మద్దతుధరతో పాటు ప్రతి క్వింటాకు రూ.500ల బోనస్ అందించేలా చర్యలు చేపట్టాలని బిఆరెస కార్యనిర్వాహక అధ్యక్షులు కెటిఆర్‌ను జిల్లా రైతుబంధుసమితి మాజీ అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి కోరారు. శుక్రవారం హైద్రాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కెటిఆర్‌ను కలిసిన చింతరెడ్డి ముఖ్యమంత్రిరేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు అన్ని రకాల వరి ధాన్యానికి ప్రతి క్వింటాకు రూ.500 బోనస్‌అందిస్తానని చెప్పి ఇప్పుడు కేవలం సన్నరకం ధాన్యానికే బోనస్ వర్తింప చేస్తానని రైతులను మోసం చేస్తున్నారన్నారు. నిర్ణీత తేమ శాతం లోపే ధాన్యాన్నివిక్రయించాల్సి ఉన్నప్పటికీ అధి సాధ్యం కాక కొనుగోలు కేంద్రాలకు రైతులు ధాన్యాన్ని తరలించకుండా 90శాతం మంది రైతులు రైస్‌మిల్లులు, ప్రైవేట్ సంస్థలకు విక్రయిస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రకాల వరి పంటకు పూర్తిస్థాయి బోనస్ అందివ్వాలంటే ఎకరాకు సుమారు 15వేల వరకు ఇవ్వాల్సి వస్తుందని, దానిని విస్మరించి కేవలం ప్రభుత్వంఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించే వారికి మాత్రమే బోనస్ వర్తింప చేస్తాననడం సరైంది కాదన్నారు. గత ఏడాది సన్న రకం ధాన్యానికి రూ.2800 వరకు విక్రయించిన రైతులు ప్రస్తుతం ప్రభుత్వ యంత్రాంగం నియంత్రణ లేక రూ.2200 నుండి 2300లకేవిక్రయించాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. దీనిపై పార్టీ పరంగా రైతులను చైతన్యం చేసి రైతులకు అన్ని రకాల వరి పంటలకు మద్దతు ధరతో పాటుబోనస్ అందించేలా ప్రభుత్వంపై వత్తిడి తీసుకరావాలన్నారు.





## సాయుధ పోరాట యోధులు కామ్రేడ్ లచ్చయ్య మృతి పార్టీకి తీరనిలోటు

*మిర్యాలగూడ, నవంబర్ 15 ప్రభాతవార్త*



తెలంగాణ రైతాంగ సాయుధపోరాట యోధులు కామ్రేడ్ పెద్దారపు లచ్చయ్య(99) మృతి సిపిఎం పార్టీకి తీరనిలోటని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామానికి చెందినకామ్రేడ్ లచ్చయ్య శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందగా ఆయన మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగారంగారెడ్డి మాట్లాడుతూ నాటి రైతాంగ పోరాటంలోనే రాకుండా మిర్యాలగూడ నియోజకవర్గంలో సిపిఎం పార్టీ నిర్మాణం కోసం పేద ప్రజలు,కార్మిక కర్షకుల కోసం ఎంతో కృషి చేశారన్నారు. ఆయన ఆశయ సాధన కోసం పార్టీ సభ్యులందరూ కృషి చేయాలన్నారు. సంతాపం వ్యక్తం చేసినవారిలో సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, రాష్ట్రకమిటి సభ్యులు డబ్బీకార్ మల్లేష్, నాయకులు జగదీష్‌చంద్ర, వీరేపల్లి వెంకటేశ్వర్లు,సిపిఎం మండల కార్యదర్శి రవినాయక్, కృష్ణయ్య, రెమడాల పరుశురాములు, బొంగరాల వెంకయ్య, సైదులు, గోపి, బాలాజీలున్నారు.

# సుప్రీం కోర్టు తీర్పును వెంటనే అమలు చేయాలి

### -టిపిసిసి ప్రధానకార్యదర్శి కొండేటి మల్లయ్య

*మిర్యాలగూడ, నవంబర్ 15 ప్రభాతవార్త*



ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వెంటనే అమలు చేయాలని టిపిసిసి ప్రధానకార్యదర్శి కొండేటి మల్లయ్య అన్నారు.పట్టణంలోని ఎన్ఎస్‌పి అతిధిగృహంలో మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులుమాదిగ అధ్వర్యంలోశుక్రవారం ఏర్పాటు చేసిన మాదిగల ఆత్మీయ సమ్మేళనంలో మల్లయ్య పాల్గొని మాట్లాడారు. మాదిగలంత ఐక్యంగాపోరాడి వర్గీకరణ అమలు అయ్యేంత వరకు పోరాటం చేయాలని కోరారు. ఈనెల 23న నల్లగొండలో జరిగే మాదిగల ఆత్మీయ సమ్మేళన సదస్సు నువిజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ పొలిటిబ్యూరో సభ్యులు దైద సత్యం, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు అంజన్న,మాచర్ల సైదులు, చినశ్రీరాములు, లింగా వెంకన్న, బిజెపి జిల్లా ప్రధానకార్యదర్శి ఎడ్ల రమేష్, దైద సోమసుందర్,మచ్చ ఏడుకొండలు, రాము, కోట విజయ్‌కుమార్,మామిడి సైదులు, రాజు, పుట్టల కృపయ్య, ఇజ్రాయిల్,సురేష్, దైద శ్రీనివాస్, కొత్తపల్లి సైదులు, వింజమూరిలలిత, హరీష్, గోవర్ధన్, దైద సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొయ్యకాళ్లు కాల్చడం పర్యావరణానికి హానికరం

### -వ్యవసాయ సహాయ సంచాలకులు దేవ్‌సింగ్

*మిర్యాలగూడ, నవంబర్ 15 ప్రభాతవార్త*



వరి కోతల అనంతరం అవశేషాలు(కొయ్యకాళ్లు) కాల్చడం వల్ల పర్యావరణానికి హానికరమని మిరాల్యగూడ వ్యవసాయ సహాయ సంచాలకులు దేవ్‌సింగ్ అన్నారు. శుక్రవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ అవశేషాలు కాల్చడం పోషక ాలు అవిరై భవిష్యత్‌లో పంటలకు నష్టం వాటిల్ల నుతుందన్నారు.అదే విధంగా వాయి కాలుష్యం వెదజల్లి మనుషులకు ఊదరకోశ వ్యాధులు వ్యాపించడంతో పాటు మట్టిలోని సూక్ష్మజీవాలు దెబ్బతిని భూమి సమయం కోల్పోయి జీవవైవిద్యం తగ్గుతుందన్నారు. నేల(మట్టి)లోని నీటి నిలువ సామర్ధ్యం తగ్గి భవిష్యత్‌లో పంటలకు నీటి కొరత ఏర్పడుతుందన్నారు.రైతు సోదరులు ఈ విషయాలను గమనించి అవశేషాలను కాల్చడం మానుకోవాలన్నారు.

# 12శాతం రిజర్వేషన్లు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది

### -23న నల్లగొండలో జరిగే మాదిగల సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

### -ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి

*మిర్యాలగూడ, నవంబర్ 15 ప్రభాతవార్త*



వర్గీకరణ, రిజర్వేషన్‌ల అమలు జరగాలంటే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో పనిచేయాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి కోరారు. పట్టణంలోని విజయగార్డెన్‌లో శుక్రవారం జరిగిన మాదిగల నియోజకవర్గ ఆత్మీయ సదస్సులో పాల్గొని మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి మాదిగల కోసం ఎంతో కృషి చేస్తున్నారన్నారు. మాదిగల వర్గీకరణ జిల్లా యూనిట్‌లుగాచేయాలని కోరారు. 12శాతం రిజర్వేషన్‌లు అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. సమగ్ర కుల గణన ప్రకారం మాదిగల ఎబిసిడిలవర్గీకరణ గుర్తించాలని కోరారు. ఈనెల 23న నల్లగొండలో ఏర్పాటు చేసిన మాదిగల సమ్మేళనానికి భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు కొండకింద గోవిందరావు, కొమ్ము శ్రీనివాస్, ఉబ్బపల్లి కాశయ్య,వట్టె జానయ్య, దైద రవి, పూర రామకృష్ణ,శ్రవణ్, రాజశేఖర్, మట్టయ్య, సతీష్, పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## పౌర్ణమి ప్రత్యేక పూజలు.

*త్రిపురారం. ప్రభాతవార్త:*



పవిత్ర కార్తీక మాసంలో హిందువులు సంప్రదాయబద్ధంగా ప్రతి సోమవారం శివారాధన చేయడంతో పాటు ఉపవాస దీక్షలు చేస్తారు. అందులో భాగంగానే శుక్రవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా మండలంలోని పలు గ్రామాలతో పాటు మండల కేంద్రంలోని శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో పూజారి లోకేష్ శర్మ ఆధ్వర్యంలో మహిళలు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వరి పిండి, గోధుమ పిండితో ప్రత్యేకంగా చేసిన ప్రమిదలలో ఆవు నెయ్యితో స్వామివారికి ప్రీతిపాత్రమైన సాల్గ్రామం, ఉసిరికాయలను దానం చేయడంతో కార్తీక ఉపాసన దీక్ష యోగ్యతను వివరించారు. శివకేశవులకు ప్రియ మైన కార్తీక పౌర్ణమి ( త్రిపుర పౌర్ణమి) గా పేర్కొంటూ వ్యాస మహర్షి చెప్పినట్లుగా కార్తీక మాస విశిష్టతను తెలియజేశారు. భక్తులు వేకువజామున తలంటు స్నానమాచరించి శివాలయాలకు వెళ్లి శివపార్వతులను దర్శించుకోవడంతోపాటు, నంది, శివలింగం చుట్టూ ప్రదక్షిణలు చేసి తమ మొక్కులు తీర్చుకున్నారు. శివనామస్మరణతో క్షేత్రాలు మార్మోగాయి. కార్తీక మాసం సందర్భంగా అన్ని శివాలయాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా కార్తీక పౌర్ణమి వేడుకలకు ముస్తాబు చేశారు.

## దళితుల మధ్య చీలికలను తెచ్చే వర్గీకరణ వద్దు

*త్రిపురారం.ప్రభాతవార్త:*



వర్గీకరణను వ్యతిరేకిస్తూ మాల, మాల ఉద్యోగుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈ నెల 23న మిర్యాలగూడలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనాన్ని విజయ వంతం చేయాలని మండల మాల మహానాడు అధ్యక్షులు రామకృష్ణ అన్నారు. శుక్రవారంమాల, మాల ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళన గోడ పత్రికను సంఘ నాయకులు బైరం కృష్ణ, డా ల్ నరసింహ ల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణతో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగ ఫ లాలైన రిజర్వేషన్లు ఉనికి ప్రవ వాదంలో పడే పరిస్థితి ఉం దన్నారు. దీనిపై దళిత మేద ావులు, విద్యావంతులు, సంఘాల నాయకులు దళితులను చైతన్య పరచాలన్నారు. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు బైరం శీను, పున్నయ్య, మిద్దె శీను, కృష్ణయ్య తదితరులున్నారు.

## కొనుగోలు కేంద్రాల్లో మౌళిక వసతులు నిల్ అక్కడ రైతులే కూలీలు.

*త్రిపురారం. ప్రభాతవార్త:*



ప్రస్తుత వానాకాలం సీజన్ లో పండించిన సన్న ధాన్యం కొనుగోలు కొరకు ప్రభుత్వ ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో కనీస మౌళి క వసతులు లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండల కేంద్రంలో స్థానిక పా క్స్ ఆధ్వర్యంలో ఇటీవల నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుం దూరు జయ వీర్ రెడ్డి ప్రారంభించిన ధాన్యం కొనుగోలు కేంద్రం లో రైతులు ధాన్యం ఆరబోసేందుకు కనీస వసతులు లేక, పూర్తిగా పిచ్చి మొక్కలతో ఉండడంతో ఆ స్థలాన్ని గత్యంతరం లేని పరిస్థితిలో రైతులే స్వయంగా వాటిని తొలగించుకొని ధాన్యాన్ని ఆరబెట్టుకుంటున్నారు. కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసిన స్థలంలో నిర్వాహకులు సరైన వసతులు కల్పించకపోవడంతో ధాన్యం రాసు లు కుప్పలుగా ఒకరి ధాన్యంపై మరొకరు పోసుకుంటున్నట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సన్న రకం ధాన్యాన్ని పొలం కోసిన వెంటనే కొనుగోలు కేంద్రానికి తరలించి సరైన తేమశాతం వచ్చేలా ధాన్యాన్ని ఆరబెట్టాల్సి ఉన్నప్పటికీ అందుకు పరిస్థితులు అనుకూలంగా లేవనే విమర్శలు విన వస్తున్నాయి. ప్రతి క్వింటా ధాన్యం కొనుగోలుకు నిర్వాహకులకు రూ 32/ కమిషన్ పౌరసరవరాల శాఖ చెల్లిస్తున్నప్పటికీ కనీస వసతుల కల్పనలో నిర్వాహకుల నిర్లక్ష్యంలో ఆంతర్యం ఏమిటని పలువురు పేర్కొంటున్నారు. కొనుగోలు కేంద్రంలో అవసరమైన టార్పాలిన్లు, నీడ, మంచినీటి వసతి తదితర ఏర్పాట్లు చేయడంలో నిర్వాహకులు విఫలమైనట్లు పలువురు ఆరోపిస్తున్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం లోనే సమస్యలు ఇలా రాజ్యమేలుతుంటే అదే పా క్స్ పరిధిలోని గ్రామాల్లో నిర్వహించవలసిన మిగిలిన 5 కొనుగోలు కేంద్రాల పరిస్థితి ఏమిటని విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

# బీసీ సమగ్ర కులగన సర్వేను విజయవంతం చేయాలి

*తుంగతుర్తి. నవంబర్ 15. ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న బీసీ సమగ్ర కుల గణన సర్వేను విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తన్నీరు రాం ప్రభువు అన్నారు శుక్రవారం మండల కేంద్రంలో బీసీ కులాల సమగ్ర కుల గణన చైతన్య వాల్ పోస్టర్ను ఆవిష్కరించి స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సభలో ప్రకటించడం జరిగిందని అన్నారు. దానికి అనుగుణంగానే తెలంగాణ రాష్ట్రంలో ఉన్నబీసీ కులాలు.బీసీ సంఘాలు ఐక్యంగా నిలబడి కాంగ్రెస్ పార్టీని తెలంగాణ రాష్ట్రంలో అధికా రం లోకి తీసుకువచ్చిందని అన్నారు. . రాష్ట్రంలోని సంపద వర్గాలు సమగ్ర కులగల సర్వేను విజయవంతం చేసి మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ



సంఘం నాయకులు. కొండరాజు. పెద బోయినఅజయ్ కుమార్. పులుసు వెంకటనారాయణ గౌడ్. అంబటి రాములు. పెండెం మసూ దన్. కటకం వెంకటేశ్వర్లు. వెంకన్న గౌడ్. సంజీవ. ఎండి రఫీక్. కొండ రవి. గోపగాని రమేష్. కోకోల నరేష్. అక్కనపల్లి రాములు పాల్గొన్నారు

# మోడల్ స్కూల్ నైట్ వాచ్ మెన్ జిమ్మిక్కులు

**తల్లి నీ విధులు పంపుతూ అధికారులకు మస్కానన్ను అడిగేవారు ఎవరు అంటూ ధిక్కరిస్తున్న వైనం. విద్యుత్ శాఖ లో మరో ఉపాధి.ఇటీవల నూతన ప్రిన్సిపల్ రావడంతో ఘటన వెలుగులోకి**

*నాగారం నవంబర్ 15*

నాగారం మండల పరిధిలోని పసునూరు మోడల్ స్కూల్ నైట్ వాచ్ మెన్ జిమ్మిక్కులు చేస్తూ ప్రభుత్వ అధికారులకు మస్కా కొడుతూ అంతా నా ఇష్టం అన్నట్టుగా సాగుతుంది. కాంట్రాక్టు పద్ధతిలో నైట్ వాచ్మెన్ ఉద్యోగం పొందిన అతను ఉద్యోగానికి తనకు బదులుగా తన తల్లిని విధుల్లోకి పంపిస్తున్నాడని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇట్టి విషయంపై స్థానికులు ఆరా తీయగా అతడు తుంగతుర్తి మండల కేంద్రంలో విద్యుత్ శాఖలో లైన్మెన్ కింద పోల్ మెన్ గా విధులు నిర్వహిస్తున్నాడని తెలిసినట్టుగా మండల ప్రజలు వాపోతున్నారు.రాత్రి సమయంలో ఏదైనా అనుకోని సంఘటన జరిగితే దానికి నైతిక బాధ్యత ఎవరు వహించాలని



స్థానికులు ప్రశ్నిస్తున్నారు.తనకు అర్హత లేకున్నా ఆధార్ కార్డు లో పుట్టిన తేదీ మార్పు చేసి ప్రభుత్వాన్ని మోసం చేసి ప్రభుత్వం నుండి జీతం పొందుతున్న నైట్ వాచ్ మెన్ పై చట్టపరమైన చర్యలు తీసుకొని ప్రభుత్వ ధనాన్ని రికవరీ చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు. దీని ద్వారా మండలంలో ఒక నిరుద్యోగి కి ఉపాధి లభిస్తుందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. విధులకు హాజరు కాకుండా వేతనాలు పొందుతున్నప్పటికీ ఉన్నత అధికారులు గుర్తించకపోవడం అధికార యంత్రాంగ వైఫల్యానికి నిదర్శనం అని అన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించకపోతే ఆదర్శ పాఠశాల ముందు ధర్నా నిర్వహిస్తామని మండల ప్రజలు హెచ్చరించారు.

# సిపిఎం పార్టీ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

*తుంగతుర్తి. నవంబర్ 15. ప్రభాతవార్త*

సిపిఎం పార్టీ సూర్యాపేట జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు అన్నారు శుక్రవారం తుంగతుర్తి మండల కేంద్రంలోని విఎన్ భవనంలో ఆ పార్టీ మండల కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఈనెల 29.30.డిసెంబర్. ఒకటి తేదీలలో జరిగే సిపిఎం పార్టీ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరారు ఈ మహాసభల సందర్భంగా 29వ తేదీన సూర్యాపేటలో జరిగే భారీ బహిరంగ సభకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.ఈ మహాసభల గురించి ఎంతో ప్రాముఖ్యత ఉంటుందని అన్నారు పాలకులు ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు చేసి అమలు చేసే విషయంలో విఫలమవుతున్న



కారణంగా సిపిఎం పార్టీ పెద్ద ఎత్తున ప్రభుత్వా నికి వ్యతిరేకంగా పోరాడుతుందని అనునిత్యం ప్రజా సమస్యల గురించి పోరాడుతుందని అన్నారుఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ మండల కమిటీ సభ్యులు పల్లా సుదర్శన్ ఎల్లయ్య ముత్తయ్య దేవరాజు బోనాల వెంకన్న యాదగిరి జానయ్య ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

# గిరిజన గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేయడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యం

*సూర్యాపేట నవంబర్ 15 ప్రభాతవార్త:*

గిరిజన గ్రామపంచాయతీలను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే కేంద్ర ప్రభుత్వం లక్ష్యమని డిప్యూటీ జనరల్ మేనేజర్ ట్రైకార్ బి.రవికుమార్ అన్నారు.శుక్రవారం సూర్యాపేట పట్టణంలోని గిరినగర్ ప్రభుత్వ గిరిజన బాలికల వసతిగృహం భగవాన్ బిర్సా ముండా జయంతి ఉత్స వాలలో భాగంగా బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. భగవాన్ బిర్సా ముండా 150 వ జయంతి సందర్భంగా భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ధర్తీ అభ జన జాతీయ గ్రామ ఉత్కర్ష అభియాన్ కార్యక్రమంను ప్రారంభించి మాట్లాడారు తెలంగాణ రాష్ట్రంలో 954 గిరిజన గ్రామ పంచాయతీలను ఎంపిక చేసిన గ్రామపంచాయతీలకు అన్ని వసతులు కల్పించి అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. సూర్యాపేట జిల్లాలోని 17 గిరిజన గ్రామ పంచాయతిలను ఎంపిక చేయడం జరిగిందని, ఇట్టి గ్రామాలలో 15 నవంబర్ 2024 నుండి 26 నవంబర్ 2024 వరకు గ్రామ సభలు నిర్వహించి ఆ గ్రామ పంచాయతీలల్లో కల్పించవలసిన మౌలిక వసతుల



గురించి చర్చించడం జరుగుతుందన్నారు. రానున్న ఐదు సంవత్స రాలలో గ్రామపంచాయతీలను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కె.శంకర్, రిటైర్డు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ఎల్.పాండు నాయక్, కార్యాలయ పరిపాలన అధికారి పి.శాంతి కుమార్, వార్డెన్లు గిరిధర్ రెడ్డి, కవిత, ఝాన్సీ, రాణి, జూనియర్ అసిస్టెంట్లు ఎస్. శ్రీనివాసులు, వి.ప్రియాంక, కార్యాలయ సిబ్బంది శివరాజు, నాగరాజు, సైదా నాయక్, సైదులు, లింగా నాయక్, దేవ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాముల ఆధ్వర్యంలో అన్నదానం

*మోతె.. నవంబర్15, ప్రభాతవార్త*

..మండలం పరిధిలోని రాఘవపురం గ్రామంలో శుక్రవారం అయ్యప్ప స్వాములు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అడ్వకేట్ పొదిళ్ల ప్రదీప్ కుమార్ స్వామి ,గుండాల వీరయ్య , మాజీ సర్పంచ్ గుండాల గంగులు ,పాలకూరి సైదులు, బూడిద లింగయ్య ,మట్టిపల్లి రాములు,బట్టిపల్లి చంద్రయ్య పెద్దింటి నరేష్, కేశ బోయిన గోపి, గుండాల సైదులు ,బత్తిని రాములు కోరిపల్లి రవి ,తదితరులు పాల్గొన్నారు






## శివనామ స్మరణంతో మారుమోగిన శివాలయాలు

*. తిరుమలగిరి నవంబర్ 15 ప్రభాతవార్త.*

కార్తీక పౌర్ణమి సందర్భంగా తుంగతుర్తి నియోజకవర్గంలోని వివిధ మండలాలలో గ్రామాలలో కార్తీక మాసం సందర్భంగా శివాలయాల్లో శివనామస్మరణంతో మారుబోగాయి. భక్తులు వేకువ జ్వాము నుండే ఆలయాలకు బారులు తీరారు కార్తీక మాసం కార్తిక పౌర్ణమి శుక్రవారం కలిసి రావడంతో భక్తులు ఉసిరి స్థానం ఆచరించి ఉదయమునే గుడిలోకి వెళ్లి 365 ఒత్తుల దీపారాధన చేశారు గత సంవత్స రం కంటే ఈ సంవత్స రం అన్ని మంచి జరగాలని కోరుకుంటూ ఆలయ ప్రాంగణంలో ఓం నమశ్శివాయ ఓం నమశివాయ అంటూ శివనామత్స వనంతో మారుమయ్యాయి గుడికి వెళ్లిన భక్తుల సందడి కనపడి గుడిలన్నీ కిటకిటలాడి శివనామస్మరణంతో మారుమోగాయి

## ధాన్యం కొనుగోలును ప్రారంభించాలి

*మోతె .. నవంబర్15, ప్రభాతవార్త..*

మండల పరిధిలోని బిక్యా తండాలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు ధాన్యం రాశులుగా పోసి 20 రోజులు కావస్తున్న కొనుగోలు ప్రక్రియ మొదలు కాలేదని వెంటనే చర్యలు తీసుకోవాలని గురువారం కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ రాంబాబుకు వినతి పత్రం అందజేశారు. బస్తాలు, ట్రక్కు షీట్ తో పాటు, కొనుగోలు కేంద్రానికి సంబంధించిన సామాగ్రి మొత్తం ఇవ్వడ జరిగిందని, సామాగ్రి మొత్తం ఇచ్చి ధాన్యం కొనుగోలు ప్రారంభించకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ,వర్షాలకు దాన్యం రాశులు తడిస్తే రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని, ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే ధాన్యం కొనుగోళ్లు ను ప్రారంభించాలని బాణోత్ బాబు ,మరి కొంత రైతులు కోరుతున్నారు.

## శ్రీ గంగా సమేత సంగమేశ్వర స్వామి దీవెనలతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

*మోతె.. నవంబర్15, ప్రభాతవార్త*



..శ్రీ గంగా సమేత సంగమేశ్వర స్వామి దీవెనలతో కోదాడ నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోదాడ మాజీ శాసన సభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా మండల పరిధిలోని కూడలి గ్రామంలోని శ్రీ సంగమేశ్వర స్వామి ఆలయంలో అభిషేక, ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని, ఆలయ ప్రాంగణంలో దీపారాధన చేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులు యాదవ్, సర్పంచ్ ల ఫోరం మండల మాజీ అధ్యక్షులు పొనుగోటి నరసింహారావు, సర్వారం సొసైటీ వైస్ చైర్మన్ పల్స్ మల్సు ర్, మాజీ సర్పంచులు కోటేష్, సంగెం లింగయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు వీరు నాయక్, ఆయా గ్రామాల పార్టీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్టంలో కాంగ్రెస్ పార్టీ అరాచకాలకు హద్దేలేదు..

*సూర్యాపేట నవంబర్ 15 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్టంలో కాంగ్రెస్ పార్టీ అరాచకాలకు హద్దేలేకుండా పోయిందని.. ఇందిరమ్మ ఎమర్జెన్సీ ని తలపించేలా రేవంత్ రెడ్డి పాలన కొనసాగిస్తున్నారని మాజీ ఎంపీ, పార్టీ జిల్లా అధ్యక్షుడు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. రాష్ట్రంలో నాయకులు ప్రజల పక్షాన పోరాటం చేస్తుంటే కక్ష కట్టి అరెస్ట్ లపై ప్రచారం చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తీళిళీ పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. మంత్రులు బాంబులు పేలతాయని బెదిరింపులకు గురి చేస్తున్నారని.. పార్టీ ఉద్యమ పార్టీ అని.. తీ నాయకులు ఎవ్వరికీ భయపడరని స్పష్టం చేశారు. అధినేత కేసీఆర్ చరిత్రను ఎవరు చేరపలేరన్నారు. సీఎం భాష హిట్లర్ నియంతను తలపిస్తుందని.. ఈ కార్యక్రమంలో తీళిళీ రాష్ట్ర కార్యదర్శి వై. వెంకటేశ్వర్లు, మున్సి పల్ చైర్ పర్స న్ పెరుమాళ్ల అన్నపూర్ణ, జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, నాయకులు ఉప్పల ఆనంద్, నెమ్మది బిక్షం, తూడి నర్సింహా రావు, బందారు రాజా తదితరులు పాల్గొన్నారు

## మార్గదర్శకుడు లీడర్ ప్రిన్సిపాల్ సుధాకర్

*రాజాపేట, నవంబర్ 15 ప్రభాతవార్త*

రాజాపేట గురుకుల పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్ మార్గదర్శకుడు నాయకత్వ లక్షణాలున్న వ్యక్తి అని జిల్లా కలెక్టర్ హనుమంతరావు కొనియాడారు. గురువారం రాజాపేట గురుకుల పాఠశాల కళాశాల ఆవరణలో పదవ జోనల్ స్థాయి క్రీడల ముగింపు సందర్భంగా కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. విద్యార్థి దశ నుండే ప్రిన్సిపల్ సుధాకర్ విద్యార్థి నాయకునిగా చక్కటి పాత్ర పోషించారని, తాను సుధాకర్ ఎమ్మెస్సీ మ్యాథ్స్ చదువుతున్న సమయంలో స్నేహితులుగా ఉన్నట్లు చెప్పారు. ప్రిన్సిపాల్ కోరిక మేరకు బాలల దినోత్సవం రోజు జోనల్ స్థాయి క్రీడల ముగింపు సందర్భంగా గొప్ప కార్యక్రమం కావడంతో హాజరైనట్లు సంతోషంగా ఉందని చెప్పారు. అందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు చెప్పారు. వృత్తి పట్ల అంకిత భావ మున్న సుధాకర్ రాజాపేటలో ప్రిన్సిపాల్ గా కొనసాగడం విద్యార్థులకు ఒక వరమన్నారు. సుధాకర్ ను పొగడ్తలలో ముంచెత్తారు. క్రీడోత్సవాలు విజయవంతంగా నిర్వహించి నందుకు ప్రిన్సిపాల్ సుధాకర్ తో పాటు ఇతర ఉపాధ్యాయ సిబ్బందిని నిర్వాహకులను కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సుధాకర్ చేనేత శాలువాతో సత్కరించారు






## మాధవ రాయ స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

*తుర్కపల్లి, నవంబర్ 15 ప్రభాతవార్త*

తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలోని మాధవరాయ కొండపైన శ్రీ మాధవరాయ స్వామి కళ్యాణ మహోత్సవంలో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు .అనంతరం మాదాపురం గ్రామస్తులు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మిరి శెట్టి నరసింహులు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, నాయకులు యాట పెంటయ్య, గడ్డమీది నిఖిల్ గౌడ్, పనిగట్ల సుదర్శన్, మోహన్ బాబు నాయక్, పట్టు నాయక్ పాల్గొన్నారు



## దీక్ష స్వాములలో దేవుడిని చూడొచ్చు

*తుర్కపల్లి, నవంబర్ 15 ప్రభాతవాం*



దీక్ష స్వాములలో దేవుడిని చూడొచని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండలం దత్తయిపల్లి గ్రామం లో విజయ ఫార్మా అధినేత గొప్ప లింగారెడ్డి అయ్యప్ప స్వాముల కోసం నిర్మించిన వంటశాల ప్రారంభించి, అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప మాల వేసుకుని దీక్ష చేశానని,,దీక్ష గురించి నాకు తెలుసని, ప్రతి ఒక్క స్వామి దీక్ష పూర్తి చేసుకుని అయ్యప్ప స్వామి కృపకు పాత్రులు కావాలని సూచించారు.

## వేల్పుపల్లి వాగులో ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్

*తుర్కపల్లి, నవంబర్ 15 ప్రభాతవార్త*

తుర్కపల్లి మండలం వేల్పుపల్లి గ్రామంలో పెద్ద వాగు అలుగు పారడంతో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ నీరు వేల్పుపల్లి నుండి మల్లాపురం, సైదాపురం, మాసాయిపేట తో పాటు దిగువ ఉన్న గ్రామాలకు చేరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు



## అంగరంగ వైభవంగా శ్రీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం

*తుర్కపల్లి, నవంబర్ 15 ప్రభాతవార్త*



తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామ పరిధిలోని మైసని గుట్టపైన వాసాలమర్రి గ్రామ దేవతల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీ నరసింహస్వామి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ఎదురుకోలు కార్యక్రమాన్ని నిర్వహించి, స్వామివారిని కళ్యాణమంటపానికి తీసుకొని వచ్చి వేద బ్రాహ్మణులు వేద మంత్రం చరణాలతో స్వామివారి కళ్యాణ తంతును కమనీయంగా నిర్వహించారు. అనంతరం అమ్మవారికి భక్తులు ఒడిబియ్యాన్ని సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం శ్రీ సత్యనారాయణ స్వామి వారి సామూహిక వ్రతాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజల్లో పాల్గొన్న బీర్ల అయిలయ్య

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*

పవిత్ర కార్తీక మాసం కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని సైదాపూర్ వీరభద్ర స్వామి ఆలయంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయమే కుటుంబసమేతంగా దేవస్థానానికి చేరుకున్న బీర్ల అయిలయ్య స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అదేవిధంగా అయ్యప్ప స్వామి కొండపైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల అయ్యప్ప స్వామికు ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల దీక్ష చేయనున్న అయ్యప్పస్వాములకు నిత్య అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వేల్పుపల్లి వాగులో ప్రత్యేక పూజలు నిర్వహించారు.బీర్ల



అయిలయ్య వెంట మదర్ డైరీ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సి. డి. ఎఫ్. డి. కేంద్రాన్ని సందర్శించిన విద్యార్థులు

*రాజాపేట, నవంబర్ 15 ప్రభాతవార్త*



రాజాపేట మండల కేంద్రానికి చెందిన సీనియర్ సైంటిస్ట్ ఎలగందుల రమేష్ రాజపేట ప్రభుత్వ పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు హైదరాబాదులోని సి.డి. ఎఫ్. డి. కేంద్రాన్ని చూపించారు. ఈ సందర్భంగా సీనియర్ సైంటిస్ట్ ఎలగందుల రమేష్ మాట్లాడుతూ తాను చదువుకున్న పాఠశాలలో చదివే విద్యార్థులకు తన వంతు బాధ్యతగా ప్రతి సంవత్సరం బాలల దినోత్సవం రోజు వైజ్ఞానిక కేంద్రాలకు తీసుకు వెళ్ళనున్నట్లు చెప్పారు. సి.డి.ఎఫ్. డి. సెంటర్లో ఫోరెన్సిక్ ల్యాబ్, జన్యు లోపం పై రీసెర్చ్, కరోనా సమయంలో సెంటర్ చేసిన ప్రయోగాలు, విజయాలను, రెగ్యులర్ రీసెర్చ్ లను స్వయంగా విద్యార్థులకు వివరించినట్లు వారి అనుమానాలను నివృత్తి చేసినట్లు చెప్పారు. పిల్లలు ఇన్స్పైర్ అయ్యే విధంగా తాను ఈ కార్యక్రమాలను ప్రతి సంవత్సరం నిర్వహించనున్నట్లు రమేష్ చెప్పారు. ఎలగందుల రమేష్ ను మండల విద్యాధికారి చందా రమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సట్టు జయంత, పాల్గొన్న ఉపాధ్యాయులు జానయ్య, సంజీవులు, అనిత, ఆశాబేగం లో కృతజ్ఞతలు చెబుతూ అభినందించారు.

# ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసిన ప్రభుత్వం

## -సీపీఎం మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్

*మాడుగులపల్లి,నవంబర్ 15 ప్రభాతవార్త :*

మండలంలోని పాములపాడు గ్రామంలో శుక్రవారం నాడు సీపీఎం జిల్లా మహాసభల సందర్భంగా ఇంటింటికి ప్రచారం చేసే క్రమంలో (సీపీఐఎం) మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజల సంక్షేమాన్ని పట్టించుకోకుండా కేవలం మహిళలకు బస్సు ఫ్రీ ఆ బస్సులు కూడా కేవలం హైవేల మీద మాత్రం నడిచే బస్సులకు మాత్రమే ఫ్రీ అయింది మీరు మహిళలకు బస్సు ఫ్రీ అన్నారు కదా అలాంటప్పుడు గ్రామ గ్రామాలకు బస్సులు ఎందుకు రవాణా చేయట్లేదన్నారు.గతంలో మిర్యాలగూడ నుండి కుక్కడం మీదుగా పాములపాడు వయా సూర్యాపేట వెళ్ళేది అలాగే మాడుగులపల్లి నుండి పాములపాడు మీదుగా సూర్యాపేటకు బస్ సౌకర్యం ఉన్నటువంటి పరిస్థితి ఇప్పుడు ఈ ప్రభుత్వం ఫ్రీ బస్సు అని పెట్టినప్పటికీ కూడా ఈ గ్రామాలకు బస్సు సౌకర్యం లేనటువంటి పరిస్థితి, కాబట్టి వెంటనే ఈ గ్రామాల్లో కూడా బస్సు సౌకర్యం కల్పించాలని అన్నారు. మిగతా పథకాలు గురించి ఆలోచించకపోవడం విడ్డూరంగా ఉందని,ప్రభుత్వం ఏర్పడి 10 నెలలు అవుతున్నప్పటికీ.. ఇప్పటివరకు నూతన పెన్షన్ ఇచ్చే పరిస్థితి లేదు. నూతన రేషన్ కార్డులు ఇచ్చే పరిస్థితి లేదని . ఎన్నికల హామీలలో ఎక్కువగా ఇస్తానన్న పెన్షన్ ఇచ్చే పరిస్థితి లేదు అలాగే రైతు రుణమాఫీ రెండు లక్షల వరకు అన్నది కూడా పూర్తిస్థాయిలో జరగలేదు దీనికి తోడు ప్రస్తుతం గ్రామాలలో కులగణన పేరుతోటి సర్వే చేస్తూ కుటుంబంలోని వ్యక్తుల వ్యక్తిగత వివరాలు సేకరిస్తున్నటువంటి పరిస్థితి ఇది కులగణన అనుకోవాలా లేక కుటుంబాల వ్యక్తిగత సమాచార సేకరణ అనుకోవాలా, గత ప్రభుత్వం కూడా ఇలాగే చేసింది కానీ నిర్దిష్టమైన పథకాలు అమలు చేయనటువంటి పరిస్థితి ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయకపోతే సీపీఐఎం పార్టీ ఆధ్వర్యంలో భవిష్యత్తులో ప్రజల పక్షాన ఉద్యమాలు చేస్తాం అని చెప్పారు. కార్యక్రమంలో మండల నాయకులు ఊరకొండ శ్రీనివాస్, ఐతగాని విష్ణుమూర్తి మండల నాయకురాలు కొంచెం మమత, సీపీఎం గ్రామ శాఖ కార్యదర్శి సబ్బు రవీందర్‌రెడ్డి నాయకులు పిండి వెంకట్ రెడ్డి చింతచెర్ల లింగయ్య,బంటు రామచంద్రయ్య, అలుగువెల్లి వెంకటరెడ్డి ఉన్నారు.



## ఘనంగా కార్తీకపౌర్ణమి వేడుకలు

*ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :*

మండల వ్యాప్తంగా కార్తీక పౌర్ణమిని ఘనంగా శుక్రవారం నిర్వహించారు మండలం కేంద్రంలోని రామలింగేశ్వర ఆలయం కనకదుర్గమ్మ ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు సాయంత్రం సామూ సామూహిక దీపారాధన చేశారు. మండలంలోని పలు శివాలయాల్లో భక్తులు అభిషేకాలు నిర్వహించి ఉసిరి దీపాలను వెలిగించారు.

## ప్రభుత్వరైతువ్యతిరేకవిధానాలపై ఉద్యమం

*నేరేడుచర్ల నవంబర్ 15(ప్రభాతవార్త)*

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై ఉద్యమిస్తామని హుజూర్ నగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ సమన్వయకర్త వంటెద్దు నరసింహారెడ్డి హెచ్చరించారు, ఆయన శుక్రవారం నేరేడుచర్ల లోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంగా రైతులకు ప్రజలకు ప్రతి వర్గానికి జరుగుతున్న అన్యాయంపై ప్రజాస్వామ్య పరిరక్షణకు అవినీతి కి వ్యతిరేకంగా పోరాటాలు చేస్తామని పేర్కొన్నారు, రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతుల పట్ల దాష్టికంగా రాక్షస పాలన చేస్తుందని ఆరోపించారు, ఎన్నికల ముందు అన్ని రకాల ధాన్యానికి 500 రూపాయల బోనస్ ఇస్తామని ప్రకటించి నేడు షరతులు విధించడం అన్యాయం అన్నారు, ప్రభుత్వం తప్పనిసరిగా 2320 మద్దతు ధరతో పాటు అన్ని రకాల ధాన్యానికి 500 రూపాయల బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు, గతంలోని



కెసిఆర్ ప్రభుత్వం రాష్ట్రంలో 76 ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో 22 వేల కోట్ల రూపాయల ధాన్యం కొనుగోలు చేసిందని పేర్కొన్నారు, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మిల్లర్లతో కుమ్మక్కై ముందుగా కొనుగోలు చేయాల్సిన గన్ని బ్యాగుల కొనుగోలుకు టెండర్లు కూడా వేయలేదని ఆరోపించారు, ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో రెండు లక్షల ఉద్యోగ నియామకాలు జరగలేదని నిరుద్యోగ భృతి ఇవ్వలేదని, 6 గ్యారంటీలో 13 పథకాలు 100 రోజుల్లో అమలు చేస్తామని ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని ఆరోపించారు,

## హర హర శంభో శంకర.

*నేరేడుచర్ల నవంబర్ 15( ప్రభాతవార్త)*

నేరేడుచర్ల పట్టణము మండలంలోని శివాలయాలు కార్తీక పౌర్ణమి సందర్భంగా శుక్రవారం హరహర శంభో శంకర, ఓం నమశ్శివాయ... ఓం నమశ్శివాయ నినాదాలతో మార్మోగి కార్తిక దీపాలతో వెలుగొందాయి. నేరేడుచర్ల లోని అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయం, మండలంలోనిసోమప్ప దేవాలయము, దిర్శించర్లలోని శివాలయాల్లో మహిళలు వేకువజామునే పుణ్యస్నానాలు చేసి ఆలయాలకు చేరుకొని కుటుంబ సభ్యుల ఒక్కొక్కరికి 365 వత్తులను వెలిగించి ఆలయ పూజారులు ఉగ్రదండి శివప్రసాద్ శర్మ, ఇటువంటి శ్రీనివాస శాస్త్రి, అన్నం బొట్ల ఫణి కుమార్ శర్మల ఆధ్వర్యంలో నిర్వహించిన రుద్రాభిషేకము ప్రత్యేక అభిషేకాలు పూజా కార్యక్రమాల్లో పాల్గొని దర్శించుకున్నారు, సోమప్ప దేవాలయంలో కోదాడ ఇన్ చార్జి డి.ఎస్.పి మట్టయ్య, హుజూర్నగర్ సిఐ చరమందరాజు, నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్ లు సోమేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక అభిషేకాలు చేశారు,



ఆలయ కమిటీ చైర్మన్ చిత్తలూరు సత్యనారాయణ వీరికి జ్ఞాపకలతో సన్మానించారు, ఆలయాలని భక్తులతో పోటెత్తాయి, పూజ సామాగ్రి దుకాణాలు, రహదారులు, పూలు పండ్ల దుకాణాలు భక్తులతో సందడిగా కనిపించాయి, ఆలయ పూజారులు రాచకొండ రామకోటేశ్వరరావు, చిత్తలూరు సత్యనారాయణ లు భక్తులకు కావలసిన ఏర్పాట్లను పర్యవేక్షించి తీర్థ ప్రసాదాలు అందజేశారు

## గరిడేపల్లి లో ఘనంగా కార్తిక పౌర్ణమి

*గరిడేపల్లి నవంబర్ 15 ప్రభాతవార్త*

గరిడేపల్లి మండలంలో ని గరిడేపల్లి కీతవారిగూడెం పొనుగోడు గ్రామాల్లో ఉన్న శివాలయాలకు శుక్రవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులు పోటెత్తారు. మండలంలో అన్ని గ్రామాల్లో కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు మహిళా భక్తులు వేకువ జామున్ ని ఆలయాలకు వెళ్లి దీపాలు వెలిగించి పూజలు చేశారు కీత వారి గూడెం లోని శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా వేకువ జాము నుంచే స్వామివారికి విశేషంగా మహన్యాస పూర్వకంగా రుద్రాభిషేకం సహస్రనామార్చనం విశేష పుష్పాలంకరణ నవ వివిధ హారతులు నీరాజనం మంత్రపుష్పం నిర్వహించడం జరిగింది. మహిళా భక్తులు వేకమజామునే ఆలయానికి



చేరుకుని 365 దీపాలను వెలిగించుకుని స్వామివారికి అభిషేకం అర్చన నిర్వహించుకున్నారు సాయంత్రం కీతవారిగూడెం గరిడేపల్లి శివాలయాల్లో కోటి దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గీత వారి గూడెం గరిడేపల్లి దేవాలయాల అధ్యక్షులు పాలెల్లి సూరయ్య, రామారావు కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు ఆలయ పూజారులు రాయప్రోలు శ్రీరామయ్య శర్మ, కొంపెల్లి కృష్ణశాస్త్రి, ఉపేందర్ శర్మ, వెంకటేశ్వర శర్మ, శ్రీనివాస్ శర్మ లు పాల్గొన్నారు.

## పూర్ణాహుతితో ముగిసిన పవిత్రోత్సవాలు

*హుజూర్‌నగర్ రూరల్, నవంబర్15, ప్రభాతవార్త:*

మండలంలోని బూరుగడ్డ గ్రామంలో కొలువై ఉన్న శ్రీ శాల్మలీ కంద గోదా సమేత ఆదివరాహ లక్ష్మీనృసింహ వేణుగోపాలస్వామి వారి దేవస్థానం లో నాలుగు రోజులుగా కొనసాగుతున్న పవిత్రోత్సవాలు శుక్రవారం పూర్ణాహుతి తో ముగిశాయి. ప్రాతః కాల ఆరాధన ,సేవాకాలం, బాలభోగం, యాగశాలలో ఋత్వికులు మహాపూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం సహస్ర నామార్చనలు , నీరాజన మంత్ర పుష్పంలతో మహా నివేదన గావించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా దేవాలయంలో గోపూజ నిర్వహించారు . నరసింహచార్యులు, ముడుంబై అనంత చార్యులు, నాదాచార్యులు, శ్రీనివాసచార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



# మాదిగలకు తెలంగాణలో 12 శాతం రిజర్వేషన్ కల్పించాలి

### - జిల్లాల వారీగా రిజర్వేషన్ ఇవ్వాలి

### - మాజీ ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి

*హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 15 ప్రబాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్, మాదిగ జెఏసి రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్ పట్టణంలోని టౌన్‌హాల్‌లో తెలంగాణ మాదిగజెఏసి నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో జనాభా ప్రాతిపదికన మాదిగలకు రిజర్వేషన్ కలి ్పంచి న్యాయం చేయాలని కోరారు. రిజర్వేషన్లు కల్పించే విషయంలో బిజెపి పార్టీ పార్లమెంట్ ఎన్నికల ముం దు ఏ.బి.సి.డి వర్గీకరణ చేసి మాదిగలకు న్యాయం చేస్తామని పేర్కొని అధికారం చేపట్టిన తర్వాత వర్గీకరణ అంశం పక్కకు పెట్టడం బిజెపి ప్రభుత్వ మోసపూరిత విధానానికి తార్కాణమన్నారు. సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా అన్ని రాష్ట్రాలు ఎస్సీలలో ఉన్న మాదిగలకు వర్గీకరణ చేసి న్యాయం చేయాలని డిమాండ్ చేశా రు. తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమగ్ర కులగణన సర్వే అనంతరం మాదిగలకు జిల్లాల జనాభా ఆధారంగా రిజర్వేషన్ కల్పించేలా ముందడుగు వేయా లని కోరుతున్నామన్నారు. మాదిగ జనాభా జిల్లాల వారీగా చూస్తే కొన్ని జిల్లాల్లో అధిక జనాభా, కొన్ని జిల్లాల్లో తక్కువ జనాభా ఉన్నందున జిల్లాలవారీగా రిజర్వే షన్ కల్పించి న్యాయం చేయాలని కోరుతున్నామన్నారు. రాష్ట్రంలో శాసనసభ నియోజకవర్గాల వారీగా అక్టోబర్ 24 నుండి మాదిగల అసెంబ్లీ నియోజకవర్గాల స మ్మేళనం నిర్వహిస్తూ 12 శాతం రాష్ట్రంలో రిజర్వేషన్ సాధించేందుకు కృషి చేయడానికి ప్రయత్నిస్తున్నామన్నారు. సమావేశంలో నాయకులు మాదిగ జెఏసి స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండమీది గోవిందరావు, కస్తాల శ్రావణ్‌కుమార్, బెజవాడ శ్రావణ్‌కుమార్, నందిపాటి ఇషాక్, ములకలపల్లి రవి, పిడమర్తి ఇంద్రబాబు, వంగూ రి దామోదర్, రామారావు, మీసాల శరత్, మంద వెంకటేశ్వర్లు, పిడమర్తి శ్రీనివాస్, ఎడవెల్లి వీరబాబు, కస్తాల దిల్, కృష్ణ, కందుకూరి రాము తదితరులు పాల్గొ న్నారు.



## హుజూర్ నగర్ వార్త

## నాయకులకు కార్యకర్తలకు అండగా బి ఒంటెద్దు నరసింహారెడ్డి

*గరిడేపల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త :*



నాయకులకు కార్యకర్తలకు బిఆర్ఎస్ అండగా ఉంటుందని ఆ పార్టీ హుజూర్నగర్ నియోజకవర్గ న వ ం న్ వ య ం క ర్ త ఒ ం టె ద ్ద నరసింహారెడ్డి తెలిపారు. గరిడేపల్లి మండలం కల్మలచెరువు గ్రామంలో ఇటీవలగుండెపోటుతో మరణించిన బీ ఆర్ఎస్ నాయ ంకుడు రా మ్ సైదులు కుటుంబాన్ని శుక్రవారం ఆయన పరామర్శించారు. పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించి ఈ ప్రాంతంలో బిఆర్ఎస్ అభివృద్ధి కోసం కృషిచేసిన రామ్ సైదులు మరణం పార్టీకి తీరనిలోటు అన్నారు. పార్టీ కోసం పని చేస్తే నాయకులు కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడు అండగా నిలుస్తుంది అన్నారు. బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం ఆయన అందజేశారు. అదే గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు శీలం అనంత రెడ్డి సత్యనారాయణ రెడ్డి తల్లి శీలం మట్టమ్మ ఇటీవల స్వర్గస్తులు కావడంతో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మట్టమ్మ కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ఉప్పల సైదిరెడ్డి, డాక్టర్ కె ఎల్ ఎన్ రెడ్డి, కడియం వెంకటరెడ్డి, గుగులోతు కృష్ణ నాయక్, గుత్తికొండ ప్రమీల వెంకటరమణారెడ్డి, పేట శివారెడ్డి, వీరమల్ల సుందరయ్య, లంకె పల్లి నాగార్జున, కంబాలపల్లి వెంకటనారాయణ, షేక్ దస్తగిరి, కుక్కునూరు గోవర్ధన్, నట్టే సైదయ్య, ఒట్టే ఎల్లయ్య యాదవ్, షేక్ హుస్సేన్, బచ్చలకూరి నాగ శేఖర్, శ్రీను, ఉమ్మడి కృష్ణారెడ్డి, షేక్ హుస్సేన్, రేగట్టి వెంకటేశ్వర్లు, షేక్ లతీఫ్, బండ్ల వెంకటరెడ్డి, పోతురాజు చంద్రయ్య, పోతురాజు రాములు, మూలగుండ్ల ప్రతాప్ రెడ్డి, షేక్ రఫీ, ఎడవెల్లి కోటిరెడ్డి, పాశం పెద్ద వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల ఆత్మీయ సమ్మేళన సభను జయప్రధం చేయలి

*నేరేడుచర్ల,నవంబర్15(ప్రభాతవార్త)*



ఈనెల 23న నల్లగొండలోని ఎన్ జి కళాశాలలో జరిగే మాదిగల ఆత్మీయ సమ్మేలన సన్నహక సమావేశంను జయ ప్రదం చేయాలని ఎమ్ అర్ పి ఎస్ రాష్ట్ర నాయకులు కొండేటి మల్లయ్య కోరారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్ అద్యక్షతన నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు ఈ. కార్యక్రమంలో నాగారం అంజయ్య, చింతలపాటి చిన్న శ్రీరాములు, మాచర్ల సైదులు, ఇంజమూరి మల్లయ్య, ఇంజమూరి వెంకటయ్య, పల్లెపంగ నాగరాజు, ఎడవల్లి చంద్రయ్య, యడవల్లి అరుణ్, కృష్ణయ్య, మదు, కాంతయ్య, నర్సయ్య, మదు, చంద్రగిరి తదితరులు పాల్గొన్నారు

## శ్రీకోదండ రామాలయంలో ఘనంగా కార్తీక దీపోత్సవం

*మేళ్లచెరువు నవంబర్ 15 ప్రభాతవార్త*



మండలంలోని ప్రియా నగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీకోద ండ రామాలయంలో కార్తీక మాసో త్సవాల కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం కార్తీక పూర్ణిమ సందర్భ ంగా కార్తీక దీపో త్సవములు, ఆకాశ దీపోత్సవములు, అభిషేకములు, హారతులు, అన్నప్రసాద వితరణ, దైవనామ స్మరణ భజనలు, గుడి సేవలు ఘనంగా జరిగా యి. ఈ కార్య క్రమాల్లో జోష్యుల శ్రీరామచంద్రమూర్తి, స్వర్ణ యాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్య, బొర్రా రాజగోపాలంతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా సురమాంబ కంఠ మహేశ్వర స్వామి కల్యాణోత్సవ వేడుకలు

*చౌటుప్పల్, నవంబర్ 15 ప్రభాతవార్త*

చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ సురమాంబ సమేత శ్రీ కంఠ మహేశ్వర స్వామి కల్యాణోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామి వారి కళ్యాణం కడు కమనీయంగా నిర్వహించారు. ఉదయం రామాలయం నుంచి ఉత్సవ మూర్తుల విగ్రహాలను తీసుకుని భారీ ర్యాలీతో ఆలయ ప్రాంగణానికి చేరుకున్నారు. ఆలయం వద్ద ఎదుర్కోళ్లు నిర్వహించి కల్యాణోత్సవాలను కడు కమనీయంగా నిర్వహించారు. వేడుకల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, గౌడ సంఘం గౌరవ అధ్యక్షులు బత్తుల లక్ష్మయ్యగౌడ్, అధ్యక్షులు చింతకింది అంజయ్య, గౌరవ సలహాదారులు తోర్పునూరి మల్లేశం, కౌన్సిలర్లు సందగళ్ల విజయ సతీష్, చెవ్వగోని వెంకటేశం, ఊడుగు శ్రీనివాస్‌గౌడ్, మునుకుంట్ల సత్యనారాయణ, బత్తుల విప్లవ్‌కుమార్, తోర్పునూరి బాబు, ఉష్కాగుల రమేష్‌గౌడ్, ఊడుగు మల్లేశం, ఓరగంటి మహేందర్, రాజపేట అశోక్, బొడిగె బాలక్రిష్ణ, వర్కాల పాండు, తోర్పునూరి శ్రీనివాస్, చెర్కు సత్యనారాయణ, మామిడి రాములు, వర్కాల



రవి, బొంగు రమేష్, బొంగు జంగయ్యగౌడ్, ఊడుగు ఇస్తారి, పాలకుర్ల స్వామి, కాసుల వెంకటేశం, మారుపాకల సైదులు, మునుకుంట్ల ఎల్లయ్య, వర్కాల ఇస్తారి, మొగుదాల రమేష్, కొండ సైదులు, ఊడుగు సతీస్, వెంకటేశం, చింతకింది రాములు, మొగుదాల రాములు, మునకుంట్ల జంగయ్య, ఉష్కాగుల నాగరాజు, సందగళ్ల కిరణ్, మారుపాకల కార్తీక్ తదితరులున్నారు.

# ఈత, తాటి వనాలను కాపాడుకోవాల్సిన బాధ్యత గీతన్నదే

*చౌటుప్పల్, నవంబర్ 15 ప్రభాతవార్త*

తాటి, ఈత వనాలను కాపాడిన కంఠమయ్య స్ఫూర్తితో నేడు తాటి, ఈత వనాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత గీతన్నలపై ఉందని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎంవి.రమణ అన్నారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రోజు రోజుకు రియల్ వ్యాపారం పెరిగిపోతుండటంతో పట్టాదారులు ఈత, తాటి వనాలను తొలగిస్తున్నారన్నారు. ఫలితంగా గీత కార్మికుల ఉపాధి కోల్పోతున్నారన్నారు. సంఘటితంగా ఉంటూ తాటి, ఈత వనాలను కాపాడుకుంటూ గీత వృత్తిని మరింత బలోపేతం చేయడం కోసం పాటుపడాలన్నారు. చౌటుప్పల్ ప్రాంతంలో రసాయన పరిశ్రమల మూలంగా వాతావరణ కాలుష్యం పెరిగి



గీత కార్మికుల ఉపాధిపై పెను ప్రమాదం చూపుతుందని ఆవేధన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు రాగీరు కిష్టయ్య, వి.వెంకటనర్సయ్య, ఎం.కృష్ణ స్వామి, అంతటి అశోక్, మారగోని అశోక్, బత్తుల లక్ష్మయ్య, మారగోని శంకరయ్య, మారగోని వెంకటేశం, శ్రీనివాస్, కె.శ్రీనివాస్, ఈదయ్య, సతీష్ తదితరులున్నారు.

# రామలింగేశ్వర స్వామ ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తా

## ఎమ్మెల్యే కోమటిరెడ్డి

*సంస్థాన్‌నారాయణపురం, నవంబర్ 15 ప్రభాతవార్త*

ఎంతో ప్రాచుర్యం కలిగిన ప్రాచీన చిల్లాపురం రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా శుక్రవారం చిల్లాపురంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి గుట్ట జాతరలో చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జక్కలి అయిలయ్య యాదవ్‌లతో కలిసి ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన ఆలయ చరిత్ర, చేయాల్సిన అభివృద్ధిపై భక్తులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజల నమ్మకం, ఏడాదికి ఒక్క రోజు మాత్రమే దర్శనం ఇచ్చే భక్తుల కోరికలను తీర్చే రామలింగేశ్వర స్వామి గుట్ట ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు. గత 50 ఏళ్ల నుంచి ఆదరణ తగ్గకుండా వేలాది మంది భక్తులు జాతరకు రావడం ఆలయ పవిత్రతకు అద్దం పడుతుందని, తనవంతు అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో



మండల కాంగ్రెస్ అధ్యక్షులు కరంటోతు శ్రీనివాస్ నాయక్, మందుగుల బాలక్రిష్ణ, గుత్తా ప్రేమ్‌చందర్‌రెడ్డి, గుత్తా ఉమాదేవి, కరంటోతు భిక్షపతి నాయక్, నోముల మాధవరెడ్డి, వాంకుడోతు బుజ్జి, ఉప్పల లింగస్వామి, కొర్ర లచ్చీరాం, మెరుగు పెద్ద జంగయ్య, మేకల రవి, రమేష్, పడుసగోని నర్సింహా, జక్కలి విక్రమ్, లింగంపల్లి రాజు, కరంటోతు శ్రీరామ్, కిషన్, రఘు, శేఖర్, రెడ్యా శంకర్, లాలు తదితరులున్నారు.

# కొడుకు ఆచూకీ కోసం తల్లి పోలీసులకు ఫిర్యాదు

*చౌటుప్పల్, నవంబర్ 15 ప్రభాతవార్త*

చౌటుప్పల్ పట్టణానికి చెందిన బండి ఎల్లమ్మ తన కుమారుడు బండి కృష్ణ(19) ఈ నెల 11వ తేదీ నుంచి ఇంట్లో నుంచి వెళ్లిపోయి నేటి వరకు అతడి ఆచూకీ లబించడం లేదని పేర్కొంటూ శు క్రవారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఇంట్లో నుంచి వెళ్లి పోయిన నాటి నుంచి నేటి వరకు తన సమీప బంధువును విచారించానని, ఎలాంటి సమాచారం లభించలేదన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు పోలీస్ ఇన్స్‌పెక్టర్ మన్మదకుమార్ తెలిపారు.

# ఆరెగూడెం రేషన్ డీలర్ దాచెపల్లి గురువయ్య మృతి

*చౌటుప్పల్, నవంబర్ 15 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మండలం ఆరెగూడెం గ్రామానికి చెందిన సీనియర్ రేషన్ డీలర్ దాచెపల్లి గురువయ్య(82) శుక్రవారం మృతి చెందాడు. ఆయన మృతి పట్ల రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం నాయకులు, ఆర్యవైశ్యులు, ఈ ప్రాంతానికి చెందిన వివిధ రంగాలకు చెందిన నాయకులు, ప్రజా ప్రతినిదులు, ప్రజా సంఘాల నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన నాలుగు దశాబ్దాలుగా రేషన్ డీలర్‌గా ఈ ప్రాంత ప్రజలకు అందించిన సేవలను కొనియాడారు. ఆయన మృతి ప్రజా పంపిణీ వ్యవస్థకు, ఈ ప్రాంత ప్రజలకు తీరని లోటన్నారు.

# మతోన్మాద రాజకీయాలను ఎండగట్టాలి

*చౌటుప్పల్, నవంబర్ 15 ప్రభాతవార్త*

బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌లను అనుసరిస్తున్న మతోన్మాద విధానాలను ఎండగట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహాంగీర్ పిలుపునిచ్చారు. శుక్రవారం కందాల రంగారెడ్డి స్మారక భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ఎర్రజెండా చేస్తున్న పోరాటాలను మరింత ఉదృతం చేయాలన్నారు. డిసెంబర్ 15 నుంచి మూడు రోజుల పాటు చౌటుప్పల్‌లో నిర్వహించే జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని, గత పదేళ్ల బిజెపి పాలనలో కోల్పోయిన కార్మిక హక్కులపై ఉద్యమించాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహా, ఎండి.పాషా, బూర్గు కృష్ణారెడ్డి, గంగదేవి సైదులు, గోశిక కరుణాకర్, అవ్వారి గోవర్ధన్, ఆనంగారి భాస్కర్, శివ, ముత్యాలు, రమేష్, సత్తయ్య, రత్నకుమార్, దుర్గేష్, ఉపేందర్, లింగం, నాగభూషణం, పుల్లయ్య, హనుమంతు, నరేష్ తదితరులున్నారు.






# కష్టమైన ఇష్టంతో చదివి ఉద్యోగం సాధించిన జానపాటి మనీషా

*మాడుగులపల్లి, నవంబర్ 15 ప్రభాతవార్త:*



మండలంలోని, చెరువుపల్లి గ్రామానికి చెందిన జానపాటి లింగయ్య, పార్వతీల కుమార్తె జానపాటి మనీషా తల్లి, తండ్రి చనిపోయిన పట్టుదలతో ఎమ్మెస్సీలో స్టాటస్టిక్స్, ఎల్‌ఎల్‌బి చదువుతూ, గురువారం వెలువడిన గ్రూప్ 4 పరీక్ష ఫలితాలలో( సీడీఎంఏ) మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగం సాధించినట్లు తెలిపారు. మనీషా తల్లిదండ్రులు చనిపోయినప్పటికి, తన అమ్మమ్మ తాతయ్యల ఇంటివద్ద ఉంటూ పై చదువులు చదువుతూ తన బంధువుల ప్రోత్సాహంతో, కన్న తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలన్నా పట్టుదలతో ఉద్యోగం సాదించానని ఇంకా ఉన్నత ఉద్యోగం సాధించలన్నదే తన ద్యేయం అని తెలిపారు.

# పట్టుదలతో చదివి ఉద్యోగం సాధించిన గోసుల శ్రావణి

*మాడుగులపల్లి,నవంబర్ 15 ప్రభాతవార్త:*



మండలంలో చెర్వుపల్లి గ్రామానికి చెందిన గోసుల శ్రావణి వివాహనంతరం కూడా పట్టుదలతో తల్లిదండ్రులు, భర్త సహకారంతో మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్‌పి క్యాంపు లైబ్రరీలో చదువుతూ గురువారం నాడు వెలువడిన గ్రూప్ 4 ఫలితాలలో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగానికి ఎంపికైనట్లు తెలిపారు. గ్రూప్ 1 ఉద్యోగం సాధించడమే లక్ష్యంగా ప్రిపేర్ అవుతున్నట్లు శ్రావణి తెలిపారు.

# గ్రూప్-4 ఉద్యోగాలను సాదించిన చౌటుప్పల్ వాసులు

*చౌటుప్పల్, నవంబర్ 15 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మండలానికి చెందిన ఇద్దరు యువకులు ఇటీవల ప్రకటించిన గ్రూప్-4 ఫతితాల్లో ఉద్యోగాలు సాధించారు. జైకేసారంకు చెందిన గంజి జంగయ్య, పుష్పల కుమారుడు గంజి శ్రీనాధ్ ఉత్తమ ఫలితాలను సాధించి భువనగిరి మున్సిపల్ అస్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్‌లో జూనియన్ అకౌంటెంట్ ఉద్యోగం సాధించారు. కొడుకు ఉద్యోగం సాధించడం పట్ల తల్లిదండ్రులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. అదే విధంగా మున్సిపాలిటీలోని లక్కారంకు చెందిన బాసయ్య-సుగుణమ్మల కుమారుడు గణేష్ ఉద్యోగం సాధించాడు. తన లక్ష్యం గ్రూప్స్-1, గ్రూప్స్-2 లక్ష్యమన్నారు.

# ట్రినిటీ స్కూల్‌లో కార్తీక కోటి దీపోత్సవ వేడుకలు

*చౌటుప్పల్, నవంబర్ 15 ప్రభాతవార్త*

చౌటుప్పల్‌లోని ట్రినిటీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా కార్తీక కోటి దీపోత్సవ వేడుకలను కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ఉజ్జిని మంజుల మాట్లాడుతూ కార్తీక మాసంలో పౌర్ణమి సందర్భంగా కోటి దీపోత్సవ వేడుకలను పాఠశాలలో నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రినిటీ స్కూల్ చైర్మన్ కెవిబి.కృష్ణారావు, ఉపాధ్యాయులు తదితరులున్నారు పాల్గొన్నారు.



# గుండాల మండలంలో ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

*గుండాల ,నవంబర్ 15 ప్రభాత వార్త..*

గుండాల మండలంలో ధాన్యం కొనుగోళ్లు,కాంటాలను వేగవంతం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు మద్దెపురం రాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం మండల కేంద్రంలోని ధాన్యపు రాశులను సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని రైతులు సుమారు 70 శాతం ధాన్యాన్ని ఇప్పటికే ప్రైవేటు వ్యాపారులకు అమ్ముకోగా కేవలం 30శాతం ధాన్యం మాత్రమే మిగిలి ఉందని ,ఈ ధాన్యాన్ని సైతం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి వారం రోజులు అవుతున్నా ఇప్పటి వరకు ఒక్క గింజను కూడా కొనుగోలు చేసి కాంటాలు వేయలేదని విమర్శించారు.ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలలో ఏ ఒక్కటి పూర్తి స్థాయిలో అమలు చేయలేక పోయిందని విమర్శించారు.రైతురుణమాఫీ, రైతుబంధు,కౌలు రైతులు, మహిళలు,యువజనులకు నిరుద్యోగ భృతి,గొల్ల కురుమలకు గొర్రెల పంపిణీ వంటి వాగ్దానాలను అమలు చేయలేక పోయిందని విమర్శించారు.అప్పటికే సంవత్సరం కాలం పూర్తిగా వస్తుందని ఇచ్చిన వాగ్దానంలో కనీసం 20 శాతం కూడా అమలు చేయలేక పోయిందని ఆయన అన్నారు. అందుకనే ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ భవిష్యత్తులో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చేపట్టబోయే ఆందోళన పోరాటాల్లో ప్రజలు కలసి రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పోతరబోయిన సత్యనారాయణ,పెద్దపడిశాల మాజీ ఉపసర్పంచ్ పోతరబోయిన అంజయ్య, మండల కమిటీ సభ్యులు బత్తిని బిక్షం, మల్లెబోయిన బాలయ్య,కె. అబ్బయ్య,స్థానిక రైతులు పొడిచేటి కృష్ణ,బండారి ఎల్లయ్య,యాదమ్మ,శ్రీను, మల్లయ్య పాల్గొన్నారు.




# భక్తిశ్రద్ధలతో ముగిసిన మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

*వలిగొండ,నవంబర్ 15 ప్రభాత వార్త:*

మండలంలోని వెంకటాపురం గ్రామంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం కార్తీక శుద్ధ పౌర్ణమి ఉదయం 8 గంటల నుండి మూర్తి కుంభారాధన,చతూర్ధ తీర్థ హోమ్, నిత్య హోమాలు, ద్వారా తోరణా బలి ఉదయం పదిన్నర గంటలకు మహా పూర్ణాహుతి చక్రతీర్థము, నివేదన తీర్థ ప్రసాద గోస్తి సాయంత్రం నాలుగు గంటలకు శ్రీ విష్ణుసహస్రనామ స్తోత్ర పారాయణ, దేవత ద్వాసన,శ్రీ పుష్పయాగం, ద్వాదశ ఆరాధన, ధ్వజావరోహణం ఏకాంత సేవ, రుత్తి సన్మానము మహా దాసి, మహా ఆశీర్వచనం,తీర్చ ప్రసాద గోష్టి, సంస్కృతిక కార్యక్రమాల నిర్వహణతో భక్తిశ్రద్ధలతో మత్స్యగిరి బ్రహ్మోత్సవాలు ముగిసాయి. ఈ కార్యక్రమంలో చైర్మన్ నరేష్ రెడ్డి దంపతులు, ఈవో సల్వాది మోహన్ బాబు, ఆల అభివృద్ధి కమిటీ సభ్యులు, అర్చకులు, సిబ్బంది భక్తులు పాల్గొన్నారు





# శివనామ స్మరణముతో మార్మోగిని శైవ క్షేత్రాలు

*వలిగొండ, నవంబర్ 15 ప్రభాతవార్త :*

కార్తీక మాసంలో పవిత్రమైనది కార్తీక పౌర్ణమి కార్తీక పౌర్ణమి శివునికి ప్రీతికరమైన రోజు కావడంతో శుక్రవారం మండలంలోని శైవ క్షేత్రాలు భక్తుల శివనామ స్మరణముతో మారుమోగాయి. మండలంలోని మూడు నదుల సంగమమైన సంగం గ్రామంలోని భీమలింగేశ్వర స్వామి దర్శించుకునేందుకు భక్తులు బారులు ఎత్తున తరలివచ్చారు. ఇటీవల మూసి ప్రక్షాళన కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భీమ లింగం లింగేశ్వర స్వామి చింతనే శ్రీకారం చుట్టారు. ముఖ్యమంత్రి రాకతో అన్ని ఏర్పాట్లు చేయడంతో కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులకు భీమలింగేశ్వర దర్శనం సులభమైనది. బిమలింగం ప్రాంతం శివనామ స్మరణతో మార్మోగినది. ప్రతి ఏటా కార్తీక్ పౌర్ణమి రోజున ఇక్కడికి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామిని దర్శించుకోవడం ఆనవాయితీ.



# రిటైర్డ్ ఉద్యోగుల ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం.

*మోత్కూర్ నవంబర్ 15 ప్రభాతవార్త*


తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మోత్కూర్ ఆధ్వర్యంలో మే డి విజన్ ఐ హాస్పిటల్ హైదరాబాద్ వారిచే శుక్రవారం ఉచిత కంటి వైద్య పరీక్షల శిబిరం నిర్వహించారు 40 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా ఐదుగురికి ఆపరేషన్ నిమిత్తం హైదరాబాద్ ఆస్పత్రికి పంపించినట్లు రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు తెలిపారు కంటి పరీక్ష శిబిరాన్ని రెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ జి లక్ష్మి నరసింహ రెడ్డి ప్రారంభించారుఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీ బి వెంకటయ్య గారు, అధ్యక్షులు శ్రీ బి యాది రెడ్డి గారు, ప్రధాన కార్యదర్శి శ్రీ ఏ వల్లభాయ్ గారు, కోశాధికారి శ్రీ వారాల యాదగిరి గారు, మాజీ అధ్యక్షులు శ్రీ మర్రి ఆనందం గారు, కార్యవర్గ సభ్యులు యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.



# అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

*భువనగిరి రూరల్ నవంబర్ 15 ప్రభాతవార్త :*

శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో శుక్రవారం కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని, ఆలయ ప్రధాన అర్చకులు నరేంద్ర శర్మ ఆధ్వర్యంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, వ్యవస్థాపక చైర్మన్ అయిత రాములు, అధ్యక్షులు నూనె వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి దిడ్డి సత్యం గురుస్వామి, కోశాధికారి ఘట్టాని, ఆర్గనైజింగ్ సెక్రటరీ చీకటిమల్ల రాములు, ఉపాధ్యక్షులు చామ రవీందర్, చింత రవి మంచుకొండ వినోద్, సభ్యులు పోకల సోమన్న,సుగ్గుల చంద్రశేఖర్, భక్తులు పాల్గొన్నారు.



# చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం

## జిల్లా కలెక్టర్ హనుమంతరావు

*భువనగిరి ,నవంబర్ 15 ప్రభాతవార్త:*

రైతుల పండించిన ధాన్యాన్ని ఏ యొక్క గింజ కూడా వదలకుండా దాన్యం కొనుగోలు సాఫీగా జరగాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు .శుక్రవారం భువనగిరి మండలం లోని నందనం గ్రామంలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలో 372 కొనుగోలు కేంద్రాల ద్వారా ఈరోజు వరకు 9302 మంది రైతుల దగ్గర నుండి 97,812 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందన్నారు.. దింట్లో88 845 టన్నుల ధాన్యాన్ని మిల్లుల్లోకి తరలించడం జరిగిందన్నారు .ఇప్పటివరకు జిల్లాలో మొత్తం 226 కోట్ల విలువైన ధాన్యం సేకరణ జరిగిందని , దానిలో ఇప్పటివరకు 76 కోట్ల రూపాయలను 3046 మంది రైతులకు వారి వారి ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు తెచ్చే ధాన్యాన్ని ఎప్పటికప్పుడు అన్ లైన్ చేసి రైతుల యొక్క వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేయాలని సూచించారు. నమోదు ప్రక్రియ జరుగుతుందా లేదా అని రిజిస్టర్ ను పరిశీలించారు. రైతులు తెచ్చే దాన్యం నిబంధనల ప్రకారం తేమ శాతం స్వయంగా పరిశీలించి, రైతులకు



అన్యాయం జరగకుండా మద్దతు ధర కల్పించాలని, తూకంలో ఎలాంటి జాప్యం జరగకుండా ఉం డాలని, రైతులకు ఏ ఇబ్బంది కలగకుండా దాన్యం కొనుగోలు చేసి, కాంటా వేసిన వెంటనే మిల్లులకు తరలించాలని సంబంధిత అధి కారులనుఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

*గుండాల,నవంబర్ 14 ప్రభాత వార్త.*

మండలంలో ఉన్న రైతులందరు తమ పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించుకోని సీజనల్ వ్యాధుల పట్ల రైతులు



అప్రమత్తంగా ఉండాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పశువుల ఆరోగ్యాన్నీ పరిరక్షించుకోవాలని పశువైద్యాధికారి డాక్టర్ యాకుబ్ అన్నారు.శుక్రవారం గుండాల మండలంలోని సీతారాంపురం గ్రామంలో పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టీకాలు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో భాగంగా సుమారు 265 పశు వులకు టీకాలు వేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో పాలసంఘం చైర్మెన్ జోగు స్వామి, వెటర్నరీ అసిస్టెంట్ ప్రవీణ్ ,గోపాలమిత్రలు గోవిందు,కృష్ణ ,నరేష్,శేఖర్ శ్రీను సోమశేఖర్ రైతులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరం పై దాడి అయిదుగురు అరెస్ట్

*భువనగిరి రూరల్ నవంబర్ 15 ప్రభాతవార్త :*

భువనగిరి మండల పరిధిలోని హన్మాపురం సబ్ స్టేషన్ కి పోయే దారిలో, బహిరంగ ప్రదేశం లో పేకాట స్థావరంపై శుక్రవారం భువనగిరి రూరల్,ఎస్ఓటి పోలీసులు, సంయుక్తంగా పేకాట ఆడుతున్న 5 గురు వ్యక్తులు వాళ్ల ప్రవీణ్, గుడిసె సురేష్, ఉమ్మేటి అశోక్, బొబ్బల చాణక్య రెడ్డి, తాళ్ల మహేష్ లను అదుపులోనికి తీసుకొని వాళ్ళ వద్ద నుండి నగదు 26,400 /, ఐదు మొబైల్ ఫోన్లు,రెండు పేక ముక్కల సెట్స్ ను స్వాదీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.ఎవరైనా పేకాట ఆడితే ప్రజలు వెంటనే పోలీసులకు క్రింది ఫోన్ నెంబర్లకు సమాచారం అందించాలని,వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని పోలీసులు తెలిపారు. ఎస్ చ్ఓ భువనగిరి రూరల్ 8712662472 పిఎస్ రూరల్ : 8712662733.

# దర్తి అభా భగవాన్ బిర్సా ముండా ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

*భువనగిరి,నవంబర్ 15 ప్రభాతవార్త:*

గిరిజన జాతి ఆత్మగౌరవం ఇనుమడింపజేసిన ఆశాజ్యోతి ధర్తీ అభా భగవాన్ బిర్సా ముండా అని వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని శాసనమండలి సభ్యులు తీన్మార్ మల్లన్న అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జయంతి వేడుకలకు భువనగిరి శాసన మండలి సభ్యులు తీన్మార్ మల్లన్న, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారుఈ సందర్భంగా శాసన మండలి సభ్యులు తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అనుభవజ్ఞులైన అధ్యాపకులు ఉన్నారని, విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు.గిరిజనులకు ప్రత్యేక రిజర్వేషన్ ఉన్నందున చదువుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఉన్నత స్థాయికి ఎదగాలని, అందరూ కలిసిమెలిసి ఉంటూ జీవితంలో పైకి ఎదిగే విధంగా తోడ్పడాలని, సమాజంలో మంచి పేరుగా కావాలంటే మంచిగా చదువుకోవాలని, ప్రభుత్వ పరంగా అన్ని సహాయ సహకారాలు అందిస్తుందన్నారు.ప్రభుత్వం గిరిజనులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నందున, వాటిని గిరిజన పిల్లలు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. జిల్లా స్థాయి అధికారులు ప్రభుత్వ హాస్టల్ ను సందర్శించి పిల్లలకు అందిస్తున్న భోజనం , సదుపాయాలు తనిఖీ చేయాలని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలన్నారు. ముఖ్యంగా పేద పిల్లల భవిష్యత్తు మార్చడానికి ఒక మంచి భోజనాన్ని అందించడానికి ప్రభుత్వం డైట్ చార్జెస్ కూడా పెంచడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. పేద పిల్లలు మాత్రమే హాస్టల్ లో చదువుకుంటారు కాబట్టి అట్టి పేద పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని , పిల్లలకు నాణ్యమైన భోజనం సమయానికి అందించకపోతే వారికి జ్ఞాపకశక్తి తగ్గిపోతుందని చదువులో వెనుక పడతారు కాబట్టి నాణ్యమైన భోజనం అందించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు మంచి పోషక విలువలతో కూడిన ఆహారం అందించకపోతే పిల్లలు పోటీ తత్వంలో ముందుకు వెళ్ళలేరని అన్నారు. చదువుతో నే ఉన్నత స్థాయికి చేరుకొని అత్యున్నత స్థానంలోకి చేరుకోగలరని అన్నారు.

గిరిజనులకు రిజర్వేషన్ కల్పించినదున వాటిని సద్వినియోగం చేసుకొని కష్టపడి ,చదువును ప్రేమగా ఆస్వాదిస్తే ఉన్నత స్థాయిలోకి వెళ్లడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు పిల్లలు ఇంట్లో ఉన్నప్పుడు చెడు అలవాట్లకు బానిస కాకుండా వారిని బాధ్యత గల పౌరులుగా తీర్చి దిద్దలాన్నారు. పల్లెల్లో, పట్టణాలలో పిల్లలు చెడు అలవాట్లకు గురవుతున్నారని అట్టి వాటికి దూరంగా ఉండి మంచి మార్గంలో నడవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడా మైదానాలు ఉన్నందున విద్యార్థులు క్రీడలు శారీరక, మానసిక లోపాలు, ఇబ్బందులు కలగకుండా ఉండాలన్నారు. విద్యార్థులకు చదువే జీవితంలో ఒక ఉన్నత స్థాయికి చేర్చేందుకు తోడుగా నిలబడుతుందని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి గిరిజన అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా వైద్య అధికారి మనోహర్,జిల్లా విద్యాధికారి సత్యనారాయణ, ఏ ల్ డి యమ్ రామకృష్ణ,హాస్టల్ వెల్ఫేర్ అధికారులు,సంబంధిత అధికారులు, గిరిజన





# ధాన్యాన్ని పూర్తి నాణ్యత ప్రమాణాలతో కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ

*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త*

నవంబర్ 15 శుక్రవారం నల్గొండ జిల్లా, నకిరేకల్ మండలం, గోరింకలపల్లి, మంగళపల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి ఆయా కేంద్రాలకు వచ్చిన దాన్యం, తేమ శాతాలను పరిశీలించారు. రైతులు సరైన తేమశాతం, అదే



విధంగా తాలు,తరుగు, మట్టి పెల్లల వంటివి లేకుండా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చినట్లయితే తక్షణమే ధాన్యాన్ని అమ్ముకోవచ్చని చెప్పారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు ఏ రోజు ధాన్యాన్ని అదే రోజు కొనుగోలు చేయాలని, ముఖ్యంగా 17 తేమతో వచ్చిన దాన్యం ఆపవద్దని, 6 గంటల్లో ధాన్యం కొని మిల్లులకు పంపించాలని చెప్పారు. ఒకవేళ తేమ శాతం కోసం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని ఉంచవలసి వస్తే వర్షం వచ్చినా తడవకుండా ముందు జాగ్రత్తగా టార్పాలిన్లు కప్పాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు పరిశీలించి ధ్రువీకరించిన తర్వాతే ధాన్యాన్ని లిఫ్ట్ చేయాలని అన్నారు. రైతులు సరైన తేమ శాతం ఉన్న ధాన్యాన్ని ముందుగా అమ్ముకోవాలని, చివరి వరకు ఆగవద్దని చెప్పారు. కొనుగోలు కేంద్రం నిర్వాహకులు ప్రతిరోజు తేమశాతాన్ని నమోదు చేయాలన్నారు. కేంద్రాల నిర్వాహకులు కొనుగోలు కేంద్రాలలోనే ఉండాలని, ఒకవేళ లేనట్లయితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఆర్డిఓ అశోక్ రెడ్డి, డిసిఓ పత్యా న డోర్ స్టాఫ్ వ్యాయామ ఉపాధ్యాయులు మరియు ట్రైనీ కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

# ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు..
# కార్తీక దీపాల వెలుగులో శోభయమానంగా దేవాలయాలు



## మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్అర్ ప్రత్యేక పూజలు

*మిర్యాలగూడ, నవంబర్ 15 ప్రభాతవార్త*

పవిత్ర కార్తీక పౌర్ణమి పర్వదినమైన శుక్రవారం మిర్యాలగూడ నియోజకవర్గంలోని దేవాలయులు కార్తీక దీపాల వెలుగులో శోభయమానంగామారాయి. పుణ్యక్షేత్రాలలో పవిత్ర నదీ స్నానాలతో భక్తులు పులకించిపోయారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులతో దేవాలయాలు కిక్కిరిపోయాయి. హరిహరుల నామస్మరణతో అలయాలు మారుమోగిపోయి అధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. మిర్యాలగూడ నియోజకవర్గంలోని పవిత్ర కృష్ణ-మూసీసంగమ క్షేత్రంగా విరాజిల్లుతున్న వాడపల్లి, అడవిదేవులపల్లి శివారులో దేవాలయాల వద్దకు తెల్లవారుజాము నుండి రెండు తెలుగు రాష్ట్రాల నుండిపెద్ద ఎత్తున భక్తులు చేరుకొని పుణ్య నదీ స్నానాలు అచరించారు. మీనాక్షి అగస్తేశ్వరస్వామి, బౌద్ధంపాడు వద్ద వెలసియున్న పంచాయతన దేవాలయాలు,మిర్యాలగూడ పట్టణంలోని ఉమహేశ్వర దేవాలయం, శివాలయం, వైష్ణవాలయాల వద్ద దర్శనం చేసుకున్నారు. సూర్యోదయానికి పూర్వమే అలయ ప్రాంగణంలోదీపారాధనలు చేశారు. అనంతరం బారులు తీరిన క్యూలైన్లో దేవాతస్మరణ చేస్తూ దర్శనం చేసుకున్నారు.

ఎమ్మెల్యే బిఎల్అర్ ప్రత్యేక పూజలు:
వాడపల్లి సంగమ క్షేత్రంలోని మీనాక్షి అగస్తేశ్వరస్వామి దేవాలయానికి



సాయంత్రం వేళ మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్),డిసిసి అధ్యక్షులుశంకర్‌నాయక్‌లు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారులు స్వామి వారి తీర్థ ప్రసాదాలను వారికి అందజేశారు. అలయ చైర్మన్ కొందూటిసిద్దయ్య శాలువాతో వారిని సత్కరించారు. అనంతరం అపమృత్యుదోషాలు తొలగేందుకు శివాలయంలో ఏర్పాటు చేసిన జ్వాలాతోరణంను ఎమ్మెల్యే బిఎల్అర్ వెలగించారు. అజ్వాలాతోరణం నుండి భక్తిభావంతో భక్తులు నడుచుకుంటూ వెళ్లారు.భక్తుల హరిహర నామస్మరణతో దేవాలయ ప్రాంగణాలు మారుమ్రోగాయి.

# గ్రూప్ 3 పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ భువనగిరి రూరల్

*నవంబర్ 15 ప్రభాతవార్త :*

భువనగిరి పట్టణపరిధిలోని దివ్య బాల పాఠశాలలో ఈనెల 17,18 తేదీలలో గ్రూప్ 3 పరీక్షలు నిర్వహిస్తున్నందున శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్ష రాసే అభ్యర్థులు పరీక్ష సమయానికి అరగంట ముందే చేరుకోవాలని తెలిపారు.పరీక్ష కేంద్రాల గేట్లు పరీక్ష సమయానికి మూసి వేయడం జరుగుతుందని,పరీక్ష రాసే అభ్యర్థులు తమ సెంటర్లను ఒక్కరోజు ముందుగానే చూసుకోవాలన్నారు. అభ్యర్థులు టీజీపీఎస్సీ వెబ్ సైట్ ద్వారా గ్రూప్3 హాల్ టికెట్ లు డౌన్లోడ్ చేసుకోవాలని, పరీక్ష కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లకు అనుమతి లేదన్నారు. హాల్ టికెట్ ను ఏ4 సైజ్ పేపర్ లో కలర్ ప్రింట్ తీసుకోవాలని సూచించారు. హాల్ టికెట్ పై అభ్యర్థులు తమ తాజా పాస్ పోర్టు ఫోటోను అతికించాలన్నారు. డౌన్లోడ్ చేసిన హాల్ టికెట్ పై ఫోటో సరిగా ముద్రించి లేకుంటే, అభ్యర్థి గెజిటెడ్ అధికారి లేదా చివరగా చదువుకున్న విద్యాసంస్థ ప్రిన్సిపల్ అటెస్ట్ తో మూడు పాస్ పోర్టు ఫోటోలతో పాటు వెబ్ సైట్ లో పొందుపరిచిన ధ్రువీకరణ పత్రాన్ని పూర్తిచేసి ఇన్విజిలేటర్ కు అందించాలని, అభ్యర్థులు చెప్పులు మాత్రమే ధరించాలని, అభరణాలు ధరించరాదని, మెహిందీ, తాత్కాలిక టాటూలను వేసుకోరాదని తెలియజేశారు. పరీక్ష రాసే అభ్యర్థులు హాల్ టికెట్ ను, బ్లూ, బ్లాక్ బాల్ పాయింట్ పెన్ తో పాటు గుర్తింపు పొందిన ప్రభుత్వ ఒరిజినల్ ఐడెంటిటీ కార్డును తప్పనిసరిగా తమ వెంట తీసుకెళ్లాలని సూచించారు. పరీక్ష సమయ పాలనకు సూచికగా ప్రతీ అర్ధగంటకోసారి బెల్ మోగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులుపాల్గొన్నారు.



## ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకిస్తూ సంఘటితంగా పోరాడాలి

*హుజూర్ నగర్ రూరల్, నవంబరు15,*



ప్రభాతవార్త: ఎస్సీ వర్గీకరణ కు వ్యతిరేకంగా మాలలందరూ సంఘటితంగా పోరాడాలని హుజూర్ నగర్ నియోజకవర్గ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కన్వీనర్ దగ్గుపాటి బాబురావు అన్నారు. శుక్రవారం మండలంలోని శ్రీనివాసపురం గ్రామంలో మాల కుల కమిటిల ఏర్పాటు సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాలలందరు పేద ధనిక తారతమ్యాలు పక్కన పెట్టి ఎస్సీ వర్గీకరణను ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు . గ్రామ ,మండల, నియోజక వర్గ స్థాయి కమిటీలు ఏర్పాటు చేసుకుని సంఘటితంగా పోరాడాలన్నారు . ఈ సంధర్భంగా గ్రామ కమిటీ సభ్యులు బాబురావును ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమంలో ఎస్సీ వ్యతిరేక పోరాట సమితి కమిటీ సభ్యులు జిల్లా కో కన్వీనర్ గొట్టిముక్కల రాములు, దాసరి పున్నయ్య, బొల్లెద్దు అరుణ్, కామళ్ళ రాజా, కోలపూడి ప్రవీణ్, ఇట్టిమళ్ళ వినోద్, శ్రీనివాసపురం మాజీ సర్పంచ్ మహిళలు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## రథయాత్రకు ఘన స్వాగతం.

*త్రిపురారం. ప్రభాతవార్త:*

ధర్మపరి రక్షణ కు ధర్మజా గారణ సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హిందూ చైతన్య రథయాత్ర శుక్రవారం మండల కేంద్రంలో చేరుకుంది. దేవి ఉపాసకులు ఎల్లయ్య స్వామి, స్థానిక తాజా మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి ల ఆధ్వర్యంలోని శివమాల ధారణ, ఆంజనేయ స్వామి మాల ధారణ స్వాములు మండల కేంద్రంలోని ప్రధాన వీధుల్లో సాగే ఈ రథయాత్రకు ఘన స్వాగతం పలికారు. జిల్లాలోని నార్కట్ ప ల్లి మండలం చెరువుగట్టు నుండి ప్రారంభించిన ఈ రథయాత్ర జిల్లాలోని అన్ని మండల కేంద్రాలను సందర్శించి హిందూ ధర్మ పరిరక్షణపై ఆధ్యాత్మిక భావనలు ప్రచారం చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కందిమళ్ల దామోదర్, సుధాకర్ రెడ్డి పి బి శ్రీనివాస్ తదితరులున్నారు

## శ్రీస్వయంభు శివలింగమును దర్శించుకున్న హుజూర్‌నగర్ కోర్టు జడ్జి శ్యామ్‌కుమార్ దంపతులు

### - అంగరంగ వైభవంగా కార్తీక దీపారాధనలు

*మేళ్లచెరువు నవంబర్ 15 ప్రభాతవార్త*



స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయ ్ంభుశంభులింగే ఆల యం లో వేంచేసియున్న య్ంభు శివలింగమును శుక్రవారం హుజూ ర్‌నగర్ కోర్టు సీనియర్ సివిల్ జడ్జి శ్యామ్‌కుమార్ దంపత ులు దర్శించుకొని అభిషేక దీపారాధన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయ మర్యాదలతో జడ్జి దంపతులను ఆశీర్వదించి సత్కరించారు. కార్తీక మాసోత్స వాల కార్యక్రమాల్లో భాగంగా కార్తీక పూర్ణిమ సందర్భంగా వేలాది మంది మహిళ భక్తులు దీపారాధనలు, దీప పూజలు నిర్వహించారు. రుద్రాభిషేకములు, బిళ్వ అర్చనలు, హారతులు శాస్రోక్త ంగా నిర్వహించారు. మహా అన్నప్రసాద వితరణ కార్య క్రమాన్ని తహసిల్దార్ జ్యోతి ప్రారంభించారు. దై వ నామ స్మరణ భజనలు, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. నల్లగొండ జిల్లా అగ్నిమాపక అధికారి సంతోష్‌కుమార్ స్వయం భు శివలింగమును దర్శించుకున్నారు. సంతోష్‌కుమార్ దంపతులను, మహా అన్నప్రసాద దాతలను సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ చాగంరెడ్డి శం భిరెడ్డి, కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, కాకునూరు భాస్కరరెడ్డి, ఒరుగంటి నర్సి ంహారావు, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సి ంహారెడ్డి, జనిగె సైదులు, బుర్రా లింగయ్య, శంభయ్య, నర్సి ంహారావు, శంకర్‌రావు, వెంకటేశ్వర్లు, రఘు, సంజీవ్, పుల్లయ్యతోపాటు ధర్మకర్తలు, ఆలయ అభివృద్ధి కమిటీల సభ్యులు, వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.

## జానీ కుటుంబానికి రాక్స్ యూత్ అసోసియేషన్ సాయం

*రాజాపేట, నవంబర్ 15 ప్రభాతవార్త*



రాజాపేట కు చెందిన మహమ్మద్ హుస్సే న్ జానీ ఇటీవల మృతి చెందగా శుక్రవారం రాక్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు ..5,000 ఆర్థిక సాయం అందించి కుటుంబాన్ని పరామర్శించారు. పలువురు రాక్స్ యూత్ అసోసియేషన్ కు కృతజ్ఞతలు చెప్పారు.

## హామీని స్వాగతిస్తున్నాము

*నవంబర్ 15 ( ప్రభాతవార్త )*



కాంగ్రెస్ పార్టీకి బీసీలపైన చిత్తశుద్ధి ఉంటే తెలంగాణ రాష్ట్రంలో 9 మంత్రి పదవులు బీసీలకు ఇవ్వాలని ప్రజా పార్టీ రాష్ట్ర కార్యదర్శి పెంట రమేష్ అన్నారు. శుక్రవారం రాజాపేట లో విలేకరుల సమావేశంలో మాట్లాడు తూ..దేశంలో అన్ని పార్టీలన్నీ ఆధిపత్య వర్గాల చేతుల్లోనే ఉన్నాయన్నారు. ఆధిపత్య వర్గాల చేతిలో ఉన్నన్ని రోజులు బీసీల బతుకులు మారుతాయనుకోవడం బీసీలు భ్రమలో బతకాల్సి ందేనని, ఆధిపత్య వర్గాలకు ప్రత్యామ్నాయంగా బీసీ కులాల నాయకులు ఏకం కావాలన్నారు.రాష్ట్ర మంత్రివర్గంలో కీలకమైన శాఖలన్నీ అగ్రవర్ణాల వారికి మంత్రి పదవులు కేటాయించారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కనీసం మండల్ కమిషన్ రిపోర్టును అమలు చేయలేదని ఇప్పుడు బీసీ కులాల మీద ప్రేమ వలకబోస్తుందని ఎద్దేవా చేశారు. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తెలంగాణను దేశంలో ఒక రోల్ మోడల్ గా సామాజిక న్యాయం జనాభా నిష్పత్తి ప్రకారం అన్ని సామాజిక కులాలకు న్యాయం చేస్తానని చెప్పడాన్ని స్వాగతిస్తున్నామన్నారు.తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్గంలో బీసీలకు 9 మంత్రి పదవులు కేటాయించేలా రాహుల్ గాంధీ ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. రాహుల్ గాంధీ సామాజిక న్యాయం తెలంగాణ నుంచే ప్రారంభించాలని కోరారు

## నిత్యవసర సరుకులు పంపిణి



*నేరేడుచర్ల నవంబర్ 15 (ప్రభాతవార్త)*

నేరేడుచర్ల మండలం జానల దీన్న గ్రామానికి చెందిన కేశవరపు శ్రీను ఇటీవల ప్రమాదంలో కాలు విరిగి ఆర్థిక ఇబ్బందుల్లో ఎదుర్కొంటున్న పరిస్థితిని లయన్స్ క్లబ్ సభ్యులు గమనించి శుక్రవారం స్థానిక యూనివర్సల్ బేకరీ యజమాని సరికొప్పుల నాగేశ్వరరావు సహకారంతో ఒక నెలకు సరిపడు బియ్యం నిత్యావసర సరుకులు పండ్లు అందజేశారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి, జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ బట్టుమదు కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి సభ్యులు మూలగుండ్ల వెంకటరెడ్డి నాగార్జున తదితరులు పాల్గొన్నారు

## వైభవంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

### - శివాలయాల్లో పోటెత్తిన భక్తులు

*హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 15 ప్రభాతవార్త*

కార్తీక పవిత్రమాసంలో వచ్చే కార్తీక పౌర్ణమి పండుగ సందర్భంగా పట్టణంలోని శ్రీపార్వతి భీమలింగేశ్వరస్వామి దేవాలయం శుక్రవారం తెల్లవారుజాము నుండే ఆ శేష భక్తులతో కిటకిటలాడింది. భక్తులు తెల్లవారుజామున శివాలయ ప్రాంగణంలో దీపాలు వెలిగించి పూజలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు రెంటా రవిశర్మ, దేవులపల్లి సుబ్రహ్మణ్యశర్మలు మూలవిరాట్‌కు ఆశేష భక్తుల నడుమ పంచామృతాలతో అభిషేకాలు, మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో సాయంత్రం కార్తీక పౌర్ణమి సందర్భంగా జ్వాలాతోరణం నిర్వహించారు. అన్నమయ్య భజన మండలివారిచే ప్రత్యేకంగా నిర్వహించిన భజన కీర్తనలు భక్తులను అలరించాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, ఆలయ అభివృద్ధి సమితి సభ్యులు రవీందర్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, రామిశెట్టి రాము, బెల్లంకొండ అమర్, భక్తులు పాల్గొన్నారు.



## మండలంలో ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు...

*. తుంగతుర్తి నవంబర్ 15. ప్రభాతవార్త*



కార్తీక పౌర్ణమి పర్వదిన సందర్భంగా మండల వ్యాప్తంగా కార్తీక పౌర్ణమి వేడుకలను భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దేవాలయాలను అందంగా ముస్తాబు చేసి విద్యుత్ దీపాలతో అలంకరించారు. కార్తీకదీపం అలంకరించారు. భక్తులు వేకువజాము నుండి దేవాలయాలకు చేరుకొని తమ ఇష్టదేవాన్ని ప్రార్థించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ స్వయంభు మహాదేవరాలింగ స్వామి దేవస్థానం తూర్పువాడ తుంగతుర్తి క్షేత్రంలో వేకువ జామున నాలుగు గంటల నుండి రాత్రి 10 గంటల వరకు విశేషమైన అభిషేకాలు అర్చనలు నిర్వహించబడ్డాయి ఆలయ ప్రధాన అర్చకులు జ్యోతిష సిద్ధాంతి డాక్టర్ ఎర్ర హరికిషన్ శివగురు స్వామి వారి ఆధ్వర్యంలో సుమారు 50 మంది శివ స్వాములు శివ భక్తులు ఈనాటి ఉత్స వాలలో పాలుపంచుకున్నారు డిసిసిబి మరియు డిసిఎంఎస్ డైరెక్టర్ శ్రీ గుడిపాటి సైదులు దంపతులు పదివేల విలువచేసే మైక్ సెట్ ని గుడికి అందజేశారు శ్రీ లక్ష్మీనరసింహా ట్రేడర్స్ ప్రొప్రైటర్ శ్రీ నారాయణదాసు నరసయ్య దంపతులు శివ స్వాములకు భిక్షను అందించారు శ్రీ గిరి టైలర్స్ వారు మరియు ఆకుల పుష్పమ్మ గారు పులిహోర ప్రసాదాన్ని భక్తులకు అందించారు తాజా మాజీ ఎంపీపీ శ్రీమతి గుండ గాని రాములు గౌడ్ దంపతులు స్వామివారిని ప్రత్యేకంగా అభిషేకించారు ఉదయం నుండి రాత్రి వరకు వివిధ గ్రామాల నుండి అనేకమంది భక్తులు ఆవు పాలు ఆవు పెరుగు ఆవు నెయ్యి తేనె పంచదార పసుపు కుంకుమ గంధం విభూతి ఇచ్చేది పరిమళ ద్రవ్యాలతో మారేడు దళాలతో స్వామివారిని ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు అదేవిధంగా కార్తీక దీపాలను వెలిగించారు

## విద్యార్థులకు బహుమతులు, మిఠాయిలు అందజేసిన శ్రీరామ్ బేకరీ అధినేత.

*రాజాపేట, నవంబర్ 15 ప్రభాతవార్త*

రాజాపేట మండలం పారుపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులకు బాలల దినోత్స వం సందర్భంగా కట్కూరి మల్లారెడ్డి జ్ఞాపకార్థం అతని కుమారుడు కుషాయిగూడ శ్రీరామ్ విజయ్ కుమార్ రెడ్డి బహుమతులు, మిఠాయి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. శశి కుమార్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు దాత విజయ్ కుమార్ రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు

## శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో సామూహిక దీపోత్సవ కార్యక్రమం

*రాజాపేట, నవంబర్ 15 ప్రభాతవార్త*

రాజపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా శుక్రవారం సామూహికంగా కార్తీక దీ పోత ్సవ కార్యక్రమాన్ని నిర్వపి ాంచారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. దేవతామూర్తుల అలంకరణలు జరిగాయి. వచ్చిన ప్రతి ఒక్క భక్తుడు, భక్తురాలు దీపాన్ని వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్తీక మాసం, కార్తీక పున్నమి విశిష్టతను అర్చక స్వామి వివరించారు. ఆలయంలోని ఉసిరి, తులసి, బిల్వ పత్ర వృక్షాలకు పూజలు చేసి దీపారాధన చేశారు. మహిళలు ఉసిరి, పిండి దీపాలను వెలిగించారు. ఆలయ ఆవరణలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నీటి కొలనులో కార్తీకదీపాలను వెలిగించి మంగళ హారతులతో పూజలు చేశారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సి. డి. ఎఫ్. డి. కేంద్రాన్ని చూపించిన సీనియర్ సైంటిస్ట్ ఎలగందుల రమేష్

*రాజాపేట, నవంబర్ 15 ప్రభాతవార్త*

రాజాపేట మండల కేంద్రానికి చెందిన సీనియర్ సైంటిస్ట్ ఎలగందుల రమేష్ రాజపేట ప్రభుత్వ పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు హైదరాబాదులోని సి.డి.ఎఫ్. డి. కేంద్రాన్ని చూపించారు. ఈ సందర్భంగా సీనియర్ సైంటిస్ట్ ఎలగందుల రమేష్ మాట్లాడుతూ తాను చదువుకున్న పాఠశాలలో చదివే విద్యార్థులకు తన వంతు బాధ్యతగా ప్రతి సంవత్స రం బాలల దినోత్స వం రోజు వైజ్ఞానిక కేంద్రాలకు తీసుకు వెళ్ళనున్నట్లు చెప్పారు. సి.డి.ఎఫ్. డి. సెంటర్లో ఫోరెన్సిక్ ల్యాబ్, జన్యు లోపం పై రీసెర్చ్, కరోనా సమయంలో సెంటర్ చేసిన ప్రయోగాలు, విజయాలను, రెగ్యులర్ రీసర్చ్ లను స్వయంగా విద్యార్థులకు వివరించినట్లు వారి అనుమానాలను నివృత్తి చేసినట్లు చెప్పారు. పిల్లలు ఇన్స్పైర్ అయ్యే విధంగా తాను ఈ కార్యక్రమాలను ప్రతి సంవత్స రం నిర్వహించనున్నట్లు రమేష్ చెప్పారు. ఈ సందర్భంగా సీనియర్ సైంటిస్ట్ ఎలగందుల రమేష్ ను మండల విద్యాధికారి చందా రమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సట్టు జయంత, పాల్గొన్న ఉపాధ్యాయులు జానయ్య, సంజీవులు, అనిత, ఆశాబేగం లో కృతజ్ఞతలు చెబుతూ అభినందించారు.